P-00.189

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

*First day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly.*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Monday, the 25th November, 1968.*

The House met at Half-Past Eight of the Clock.

( Mr. Speaker in the Chair )

## ORAL ANSWERS TO QUESTIONS.

### EXTENSION OF MULKI RULES

1—

* 32 (5784) Sarvasri A. Madhava Rao (Nellore) C. V. K. Rao (Kakinada) and R. Mahananda (Darsi) :—Will hon. the Chief Minister be pleased to state :

(a) when the Mulki Rules i. e., Public Employment (Requirements as to Residence) Rules, 1959 made under Central Act of 1957, ~~will expire;~~ and whether this Government propose to withhold further extension of these rules as they are against the spirit of integration;

(b) how many times these rules were extended previously and the reasons therefor; and

(c) whether the Government will take up the matter with the Government of India to extend the Public Employment (Requirement as to Residence Act) 1957 to Andhra Region also to prevent candidates from other States entering our State services ; if not, the reasons therefor ?

The Minister for Revenue deputised the Chief Minister and answerd the Questions (Sri V. B. Raju) :—

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— మొదటి ప్రశ్నకు జవాబు Cheif Minister గారే చెప్పడం బాగా వుంటుందని అభిప్రాయపడుతున్నామండి.

Sri V. B. Raju :— He is unwell; I am answering on his behalf.

(Opposition members wanted that this Question should be answered by the hon. Chief Minister)

Mr. Speaker :— Let us see if it is necessary. Let him read the answer.

రెండే vacancies లో mulki qualifications లేనివారిని appoint చేయడం జరిగింది. అలాగే Heads of the Departments లో మొత్తం 5286 vacancies ఏర్పడవి. వాటిలో 476 మంది Mulki Certificates లేనివారు appoint చేయబడ్డారు. తరువాత Regional offices లో మొత్తం మొన్న మొన్నటివరకూ 71,408 vacancies వుంటే అందుట్లో 2,324 మంది Mulki Certificates లేనివారు appoint చేయబడ్డారు. ఇదీ position అవి ఇంతవరకు జరిగింది. వీరందరినీ తీసివేయాలనేది rules ప్రకారం జరగవలెనంటే వాళ్లు వెళ్ళిపోవలసివుంటుంది. అది ఎట్లా జరగాలి? అవన్నీకూడా details ను గురించి ప్రభుత్వం ఆలోచిస్తావుంది.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :—ఈ teachers ను లోగడ ఇక్కడ తెలంగాణా region లో తీసుకొన్నప్పుడు ఇక్కడ qualified candidates లేని కారణంచేత ఆ residential qualifications ను limit చేయకుండా తీసుకున్నారు. ఈరోజున ఈ qualifications వున్నటువంటి తెలంగాణా mulki candidate లేని సందర్భంలోకూడా వాళ్లను remove చేయడం అన్యాయం. అటువంటి candidates దొరికేదాకా యిప్పుడున్నటువంటి incumbents ను continue చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, ఎక్కువగా ఈ teachers appointments mostly జిల్లాపరిషత్తులక్రిందే జరుగుతూంటాయి. Local Self Government authorities క్రింద జరుగుతాయికాని అవి direct గా ప్రభుత్వం క్రింద వున్నవికావు. ఇప్పుడు శ్రీ ప్రభాకరరావుగారు చెప్పినవిషయం ఏదైతేవున్నదో ఆ సందర్భంలో తెలంగాణా teachers యొక్క availability వుండి వాళ్లు వచ్చేవరకు వీళ్ళను తీసివేయకూడదనేటటువంటి విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

శ్రీ కె. నారాయణస్వామి (పొదిలి) :— అధ్యక్షా, ఈ టీచర్ల విషయంలో తెలంగాణాలో జిల్లా సెలెక్షన్ కమిటీవారు సెలెక్టుచేసి ఉద్యోగాలు ఇచ్చారు. ఇచ్చిన మూడు సంవత్సరాలు తరువాత ఆ అభ్యర్థులను తీసివేసినారు. అప్పుడు ఆ రూల్సు అమలులో వుండేటప్పుడు జిల్లా సెలెక్షన్ కమిటీవారు ముల్కి, నాన్ ముల్కి అనే విచక్షణలేకుండా సెలెక్టుచేయడం జరిగింది, ఇప్పుడేమో వారిని తీసివేయడం జరిగింది. ఆ విధంగా వాళ్ళకు చాలా అన్యాయం జరిగింది. కనుక వాళ్ళను తిరిగి అపాయింటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. బి. రాజు :—ఏది జరిగినప్పటికి, గవర్నమెంటు ఆఫ్ ఇండియా రూల్సుకు విరుద్ధంగా జరిగిందంతా కూడా ఇల్లీగల్ అవుతుంది. అయితే మరి ఎవరైతే వుద్యోగం సంపాదించుకొన్నారో వారికి నష్టం కలగకుండా ఏదైనా చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది.

డాక్టర్ టి. ఎస్. మూర్తి (వరంగల్లు) :—మొదట 5 సంవత్సరములు ఇచ్చిన తరువాత మళ్లీ ఈ సేఫ్ గార్డ్సు కొరకు 5 సంవత్సరములు ఎక్స్టెన్షన్ ఇచ్చారు. అయినప్పటికి ఇంకొక 30 కోట్లు తెలంగాణమీద ఖర్చుపెట్టవలసిన అవసరమున్నది

ప్రభుత్వము గవర్నరుగారి అడ్రసులో ఒప్పుకొన్నారు. అందుచేత ఏ కారణముచేతనైతే ముందరఏర్పడిపోయిందో ఆ బ్యాక్‌వర్డునెస్ దానికొరకు ఖర్చుపెట్టవలసిన డబ్బు మిగిలిపోయింది గనుక తిరిగి అయిదు సంవత్సరములు ఎక్‌టెన్‌షన్ ఇవ్వడం న్యాయంఅనే ఉద్దేశంతో వాళ్ళు చేశారా? రెండవది, ఈ ఉద్యోగాల విషయంలో ముఖ్యంగా పి. డబ్ల్యు. డి. డిపార్టుమెంటులో చాలా అన్యాయాలు జరిగినాయి. క్వాలిఫైడ్ క్యాండిడేట్స్ ఉండగా, వాళ్లు డెలిబరేట్‌గా రూల్సుకు వ్యతిరేకంగా ఉద్యోగాలు చేస్తూపోయారు. గవర్నమెంటు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చినప్పటికి, ఆ రోజునుంచి ఈ రోజు వరకు కూడా వాటిని కేర్ చేయకుండా చేస్తున్నటువంటి ఆ అధికారులమీద గవర్నమెంటు ఏమిచర్య తీసుకొంటున్నారు?

శ్రీ వి. బి. రాజు :—ఈ ప్రశ్న ఎంప్లాయిమెంటు రూల్సుకు సంబంధించింది. అగ్రిమెంటులో వున్న ఫండ్సు విషయం రీజినల్ కమిటికి సంబంధించింది. ఆ డబ్బు గవర్నరుగారి అడ్రసులోకూడా చెప్పబడింది. ఆ 31 కోట్లు చిల్లర ఏదైతే వున్నదో అది Fourth Plan లో ప్రత్యేకంగా ముందు తెలంగాణకు కేటాయించి తక్కినదంతా కూడా తరువాత........

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—అందుకోసమే ఇంకా బ్యాక్‌వర్డునెస్ మిగిలిపోయింది గనుక ఎక్స్‌టెన్‌షన్ ఇచ్చారు అని మనవిచేస్తున్నాను.

Sri V· B. Raju :—I am thankful he is supporting the Government's stand.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట) :—మంత్రిగారు చెప్పుతూ ఒప్పందం 5 సంవత్సరములకు పరిమితము చేసినట్లు సెలవు ఇచ్చారు. పెద్దమనుష్యుల ఒప్పందంలో In clause 7 :—'On the basis of population both the regions, some kind of domicile rules,residence for 12 years, should be provided in order to assure the prescribed proportion of recruitment of services for Telangana area. కాబట్టి డామిసైల్ సర్టిఫికేట్సు ఏవిధంగానైనా శాశ్వతంగా ఉండవలసిన అవసరం ఉన్నదనేది మీరు గుర్తిస్తున్నారా?

శ్రీ వి. బి. రాజు :—ప్రభుత్వము ఇది శాశ్వతముగా ఉండాలని గుర్తించలేదు.

శ్రీ టి. పురుషోత్తమరావు :—ఈ రెండు క్లాజులు చూచి చెప్పండి.... ...

(5) Further recruitment to services will be on the basis of population from both the regions. ఈ జనాభా నిష్పత్తి ఏవిధంగానైనా మనము గుర్తించాలి అని. అదే 7వ క్లాజులో (7) Some sort of domicile rules, residence for 12 years, should be provided in order to assure the prescribed proportion of recruitment to services for Telangana area. ఈ రూల్సును ఏ విధంగా మీరు ముందు పాటించబోతున్నారు, ఇప్పుడు ఉన్నటువంటిదానిని తీసివేసినప్పుడు?

శ్రీ వి. బి. రాజు :—అది 5 సంవత్సరములు అయిన తరువాతకదా. ఈ 5 సంవత్సరములు అయ్యేటప్పటికి 15 సంవత్సరములు కానే అవుతుంది. ఇప్పుడు 5 సంవత్సములు అయిన తరువాత ఏమి చేయవలెను అనేది ప్రభుత్వము ఇప్పుడు ఆలోచించడం లేదు.

శ్రీ టి. పురుషోత్తమరావు :—అట్లు కాదండి. దాంట్లో రెండు విషయాలు ఉన్నాయి. 1. ఇప్పుడు ఉన్నటువంటి మన తెలంగాణా ఉద్యోగాలలో తెలంగాణా

అభ్యర్థులను పెట్టాలని అన్నప్పుడు ఒక విధంగా ఇది నడుస్తుంది. దీనిని మీరు తీసివేసినప్పుడు ఇక్కడ వున్నటువంటి జనాభా నిష్పత్తి మీద మీరు గ్యారంటీ ఇవ్వవలసిన అవసరము ఉన్నది. పెద్ద మనుష్యుల ఒడంబడిక ప్రకారం జనాభా నిష్పత్తి అనేదాని మీరు తీసివేసినప్పుడు మీరు ఏ విధంగా పాటిస్తారు ?

Sri V. B Raju :— I will read the relevant portion in the Gentlemen's Agreement. A temporary provision will be made to ensure that for a period of 5 years Telangana is regarded as a unit as far as recruitment to subordinate services in the area is concerned. Posts borne on the cadre of those services may be reserved for being filled by persons who satisfy the domicile conditions as prescribed under the existing Hyderabad Rules.

[Sri T. PURUSHOTHAMA RAO ROSE IN HIS SEAT]

Mr. Speaker :—Please resume your seat.

Sri T. Purushothama Rao :— No, No దీనిని వారు క్లారిఫై చేయవలసిన అవసరం ఉన్నది. దీని క్లారిఫై చేయకుండా ఈ విధంగా చేస్తే దీనిని మిసండర్ స్టేండింగ్ తెచ్చుకోవలసిన పరిస్థితి వస్తుంది. కాబట్టి దీనిని అడగ డానికి అనుమతి ఇవ్వండని కోరుతున్నాను.

Mr. Speaker :—The Minister has tried to explain but if still he is not satisfied now, I cannot spare more time.

Sri B. Ratnasabhapathi (Rajampeta) : This question was not clearly answered. The Minister's answer is most evasive.

Sri V. B. Raju : -The question is being made complicated.

Sri B. Ratnasabhapathi : The hon. Minister is making it complicated.

Sri V. B. Raju : --I am not giving any opinion.

శ్రీ టి. పురుషోత్తమరావు :—దీంట్లో కొంత పోర్షన్ చదివారు. 6 వ క్లాజు చదవండి, 7 వ క్లాజు కూడా చదవండి.

Mr. Speaker :—Let the hon. Minister try to give answer and satisfy the members so that I can go to the next question.

Sri V. B. Raju :—I cannot say much more than what is contained in the Gentlmen's agreement. I will read it again :

If they dispute it, they can raise it in some other form. "A temporary provision will be made to ensure that for a period of 5 years Telangana is regarded as a unit as far as recruitment to subordinate services is concerned Posts borne on the cadre of these services may be reserved for being filled by persons who satisfy the domicile condition as prescribed under the existing Hyderabad Rules.

శ్రీ టి. పురుషోత్తమరావు :—అంతకు సరే, నాకు అభ్యంతరంలేదు, ఇప్పుడు పెద్దమనుష్యుల ఒప్పందంలో........

Mr. Speaker :- -Let the hon, Member meet the Minister so that he can get it clarified. There are so many members who want to put supplementaries.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—అధ్యక్షా, వారు ఇదివరకు చదివిందే మళ్ళీ చదివి వినిపించారు. అదికాదు వారు అడిగేది. వారు 5వ క్లాజు, 7వ క్లాజు గురించి

అడుగుతున్నారు. ఏ ప్రశ్న వచ్చిందో అది చాలా ముఖ్యమైనది. దీనిని వారు క్లారిఫై చేయాలి. That is the most important thing.

Mr. Speaker : --If you have understood what the Member has asked, atleast try to help the Minister.

శ్రీ టి. పురుషోత్తమరావు :—'5వ క్లాజులో భవిష్యత్తు ఉద్యోగాలమీద నియామకాల విషయంలో జనాభా నిష్పత్తి బట్టి, ఆంధ్ర, తెలంగాణా నియామకాలు చేయవలెను. వీటిని పాటించడానికొరకు క్లాజు 7 లో ఏవిధమైన డామిసైల్ రూల్సు పాటించవలెను అని ఆ పెద్ద మనుష్యుల ఒప్పందంలో ఇక్కడనుండి ముగ్గురు మంత్రులు అక్కడనుంచి 3 మంత్రులు సంతకాలు చేసినటువంటి ఒప్పందంలో ఉన్నటువంటి ఆ వర్డింగు నేను చదువుతున్నాను. కాబట్టి దయచేసి దీనిని ఏ విధంగా అలో చిస్తున్నారు అని నేను అడుగుతున్నాను, డామిసైలు రూల్సు తీసివేయదలచినప్పుడు ?

Sri V B. Raju : Any arrangement is only for a period of 5 years. ఏదైనా కానివ్వండి. పెద్ద మనుష్యుల ఒప్పందంలో ఉన్నది మొదటి 5 ఏళ్ళకు, దాని తరువాత ఇంకా వెనుకబడినతనము ఉన్నదని ఒప్పుకున్నారు. ఒప్పుకొని ఇంకొక 5 యేళ్లు పొడిగించారు. మళ్ళీ 5 యేళ్లు పొడిగించాలని అన్నాము. Government o: India agreed and actually extended the Act. ఇది తప్పితే ఇంతకన్న ఎక్కువ చెప్పేదేమిలేదు. This is how the things have been moving.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) :—ఇప్పుడు తొలగించిన టీచర్సు సంఖ్య ఎంత ? మళ్ళీ వారినిగురించి పునరాలోచన ఉన్నదా ? చాలామంది రిప్రజెంటేషన్సు ఇచ్చినారు. వారిని ఏమైనా ఉద్యోగాలలో తీసుకొనే అవకాశం ఉన్నదా ?

శ్రీ వి. బి. రాజు :—రీజినల్ కమిటీలో, టీచర్స్ సంగతి వచ్చినప్పుడు ఒక కాటగరీ తీసుకొన్నారు. ఇప్పుడు ప్రభాకరరావుగారు అడిగింది టీచర్సు అవెయిలబుల్ అయ్యేవరకు వారిని ఉంచండని.

శ్రీ వై. వెంకటరావు :—అది కాదండి తొలగించిన టీచర్సు ఎంత మంది? తిరిగి వారిని తీసుకొనేదానికి పునరాలోచన చేస్తున్నారా.

శ్రీ వి. బి రాజు :—టీచర్సుకు ప్రత్యేకంగా క్యాటగరి లేదనుకోండి. దానికి ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్):—అధ్యక్షా, ఈ జంటిల్‌మెన్స్ ఎగ్రిమెంట్ కాపీ ఇంతవరకు మాకు ఇవ్వలేదు. ఆ ఎగ్రిమెంట్‌ను గురించిన వివరాలు ఏమిటో వారు చెబుతుంటే మాకు అర్థంకాక మమ్మల్ని చీకటిలో పెట్టినట్లు ఉంది. ఆ కాపీ ఇప్పిస్తారా? తెలంగాణానే కాకుండా యీ విధంగా వెనుకబడిన ప్రాంతాలు చాలా ఉన్నవి. అయితే ఇక్కడ టెంపరరీ కేండిడేట్స్‌గా సెలక్టు చేసినవారిని ఇపుడు తొలగించటం అన్యాయం. ఇక్కడ కేండిడేట్స్ దొరకని పరిస్థితిలో ఇన్ఎఫిషియంట్ ఉద్యోగస్థులకు కూడ ప్రమోషన్ ఇస్తున్నారు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ వి. బి. రాజు :—ఆ జంటిల్‌మెన్ ఎగ్రిమెంట్ కాపీ యీ టేబుల్ మీద ఇదివరకు పెట్టి ఉంటారు. The file shows that it was laid on the Table of the House. పెట్టకపోతే—a copy will be made available on the

Secretary's Table. టీచర్స్ విషయం చెబుతున్నారు. అది ప్రభుత్వ ఆలోచనలో, ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని నేను ఇదివరకే మనవిచేశాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు) :—బాక్‌వర్డ్ ఏరియా కాబట్టి తెలంగాణా వారికి ప్రొటక్షన్ ఇవ్వటంలో తప్పు లేదు. అయితే దీనివల్ల ఇంటిగ్రేషన్ దెబ్బ తింటుందనే అనుమానం ఉంది. తెలంగాణా కంటె ఇంకా బాక్‌వర్డ్ ఏరియాస్ మన రాష్ట్రంలో రాయలసీమలో, శ్రీకాకుళం జిల్లాలో ఉన్నవి. ఇవాళ వారికి కూడ ప్రొటక్షన్ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదంటారా? మొదట మెర్జర్ జరిగినపుడు—ఐదు సంవత్సరాలు ప్రొటక్షన్ ఇచ్చారు. మళ్ళీ ఇంకో ఐదు సంవత్సరాలు—యీ విధంగా ఎక్‌స్టెన్షన్ చేసుకొంటూపోతే-ఇక దానికి లిమిట్ లేదా అని అడుగుతున్నాను. దీనివల్ల మన ఇంటిగ్రేషన్ దెబ్బతింటుందనే భావం ప్రజలలో ఉంది. దానిని గురించి ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తుందా?

శ్రీ వి. బి. రాజు :—తెలంగాణాకన్నా ఇంకా బాక్‌వర్డ్‌గా ఉన్న ప్రాంతాలు రాష్ట్రంలో ఉండవచ్చును. అయితే ఇక్కడ దీనికి ఒక హిస్టారికల్ బాక్‌గ్రౌండ్ ఉంది. ఇప్పుడు ఆ విషయంలోకి పోవలసిన అవసరం లేదు. మనం ఒకటి ఒప్పుకొన్నాము. ఆంధ్ర తెలంగాణా అనే భేదం లేకుండా సమగ్రదృష్టితో విచారించి ఇంకో ఐదు సంవత్సరాలు దీనిని ఎక్‌స్టెండ్ చేసినట్లయితే ఇక్కడ ఒక శాటిస్‌ఫేక్షన్ ఉంటుంది. దాని తర్వాత అందరం బాగా కలిసిమెలిసి ఉంటాము.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—ఇంకో ఐదు సంవత్సరాలు పెంచిన తర్వాతనైనా-అట్టి పరిస్థితి ఏర్పడుతుందని మీరు గ్యారంటీ ఇవ్వగలరా?

(జవాబు లేదు.)

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు) :—ఒక ప్రాంతం పూర్తిగా బాక్‌వర్డ్‌గా ఉంది, ఆ ప్రాంతంలో విద్య, నాగరికత పూర్తిగా లోపించినపుడు, అక్కడ అవేలబుల్ కేండిడేట్స్ లభ్యం కానప్పుడు ఆంధ్ర ఏరియా నుండి కేండిడేట్స్‌ను తెప్పించారు. ఇపుడు ఇక్కడ కేండిడేట్స్ లభ్యమైన తర్వాత వారిని తీసివేయటంలో ఏమి అర్థం లేదో-నాకు తెలియటంలేదు. తెలంగాణాప్రాంతం వారు ఆంధ్రలో ఎంతమంది-కనీసం ప్యూన్స్ అయినా-ఎపాయింట్ కాబడ్డారో మంత్రిగారు చెప్పగలరా?

శ్రీ వి. బి. రాజు :—ఆ లెక్క ఉన్నట్లు లేదు. తెలంగాణా నుండి ఆంధ్రకు ఉద్యోగాల కోసం వెళ్ళటానికి ఏమీ ఆక్షేపణ లేదు. ఏమీ ఆటంకము లేదు. ఆ లెక్కలు వేరే ఉంచలేదు.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :—అధ్యక్షా, ప్రభుత్వ విధానం ఏ రూపం ధరించబోతున్నా—ప్రస్తుతం మాత్రం తెలంగాణా ప్రాంతంలో పనిచేస్తున్న ఆంధ్ర ఉద్యోగస్థులకు ప్రాణానికే భయం వచ్చింది. కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ ప్రాంతంలోకాని, ఇతర ప్రాంతంలోకాని అనుదినం జరుగుతున్న అరాచక, కిరాతక చర్యలు చూస్తుంటే—ఇదివరకు నియమించబడినవారిలో ప్రభుత్వం ఉత్తరోత్తరా ఎలాంటి ఉత్తర్వులు చేసినా—ప్రస్తుతం ఆంధ్ర ఎంప్లాయీస్ బ్రతకటానికి వీల్లేని పరిస్థితులు కల్పించబడ్డాయి. వాటిని అరికట్టటానికి ప్రభుత్వం ఏమైనా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటుందా?

శ్రీ వి. బి. రాజు :—ప్రభుత్వమేకాదు, రాజకీయపార్టీలు, పబ్లిక్ వర్కర్స్ అందరు కలిసిమెలసి ఉండేటట్లుగా అటువంటి మంచి వాతావరణం ఏర్పాటుచేయాలి. ఈ రూల్సు ఉన్నంతకాలం వాటికి లోబడి మనం ఎపాయింట్‌మెంట్సు చేయాలి. లేకపోతే ప్రభుత్వం మీద విమర్శ వస్తుంది. కొత్తగూడెం విషయంలో ఏదోఅని—ఒక ఐసొలేటెడ్ కేస్ తీసుకొని మనం జనరలైజ్ చేయవద్దు. ఏనుగు అంతాపోయి తోక మిగిలింది అన్నట్లుగా, కొద్దిగా మిగిలింది. అది సామరస్యంతో మనం పూర్తి చేసుకొందాము.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—అధ్యక్షా, 70 వేలమంది ఎన్. జి. ఓ. లలో తెలంగాణా ప్రాంతానికి రిజర్వు చేయబడిన ఎన్.జి.ఓ.లలో 2 వేలమంది మాత్రమే నాన్‌ముల్కీలు ఉన్నారని వారు పది, పదిహేను సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని మంత్రిగారు చెప్పారు. అపుడు యిక్కడ అర్హతగలిగిన అభ్యర్థులులేరని అందుచేత వారిని ఇక్కడ నియమించారు. ఇప్పుడు ఈ నిబంధనలననుసరించి వారిని తీసివేయటానికి ప్రయత్నం చేస్తున్నారు. పది సంవత్సరాల నుండి పనిచేస్తున్నటువంటి వారిని తీసివేస్తే వారి కుటుంబం గతి, వారి భవిష్యత్తు ఏమి కావాలి. ఈ రెండు వేలమంది విషయంలో యీ నిబంధనలను సడలించి, వారిని ఆ ఉద్యోగంలో ఉంచటానికి, కంటిన్యూ చేయటానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—వీరిని తొలగించేటపుడు వారికి ఇబ్బంది జరగకుండా, ఏజ్ విషయంలో హేండీకేప్ జరగకుండా ఉండటానికి ప్రభుత్వం తప్పకుండా ఆలోచిస్తుంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ఇక్కడ తగిన క్వాలిఫైడ్ కేండిడేట్స్ లేనందువల్ల ఆంధ్రప్రాంతం వారికి ఎన్ని వేలమందికి ఏఏ డిపార్టుమెంట్సులో ఉద్యోగాలు ఇచ్చారో మంత్రిగారు చెప్పారు. ఇక్కడ ఆంధ్ర తెలంగాణా ఫీలింగ్స్ ఏమీలేవు. ముఖ్యమైన విషయం ఏమిటంటే—తెలంగాణా చాలా బాక్‌వర్డు ఏరియా. ఎడ్యుకేషన్ విషయంలోగాని, ఇతర విషయాలలోగాని తెలంగాణా అంతా బాక్‌వర్డు ఏరియా ఎక్కడాలేదు. తెలంగాణాలో ఉన్న సర్‌ప్లస్ డబ్బుకూడ తెలంగాణా మీద ఖర్చు పెట్టకుండా ఆ డబ్బు అంతా ఎక్కడో ఖర్చు పెడుతున్నారు. దానికి మాకు ప్రెజుడిస్ లేదు. జెంటిల్‌మెన్స్ ఎగ్రిమెంటు ప్రకారం పది సంవత్సరాలు ఎక్‌సెండ్ చేసినా, ముల్కీలకే ఉద్యోగాలు ఇస్తున్నారా అని మంత్రిగారిని అడుగుతున్నాను. నాన్‌ముల్కీలు ముల్కీసర్టిఫికెట్సు, దొంగ సర్టిఫికెట్సు తీసుకువచ్చి ఉద్యోగాలలో ఉన్నవారు ఎంతో మంది ఉన్నారు. టాప్ టు బాటమ్ ఆంధ్ర ఆఫీసర్స్ ఉన్నారు. అయినా మాకు ఏమీ ఆక్షేపణ లేదు. మనమంతా ఆంధ్రులమనే మేము భావిస్తున్నాము. అయితే యీనాడు మాది బాక్‌వర్డు ఏరియా కాబట్టి మీరు.... ...

Sri V. B. Raju :—The hon. Member has analysed what I said. What exactly is the supplementary? నన్ను ఏమి చెప్పమంటారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఇది వెనుకబడిన ఏరియా కాబట్టి మేము ఇంకో ఐదు సంవత్సరాలు కావాలని అడుగుతున్నాము.

శ్రీ వి. బి. రాజు ;—అవి మీరు గవర్నమెంటును ఎడ్రస్ చేసేదానికన్నా—the hon. Member should address the House and the hon. Speaker.

శ్రీ వై. వెంకటరావు :— తెలంగాణాలోని జిల్లా పరిషత్తుల వారు ఇంటర్వ్యూలకు పిలిచినపుడు డొమిసైల్ క్వాలిఫికేషన్ ఉండాలని చెప్పి—ఎక్కడా పిలవలేదు. అయితే ఇపుడు 15 సంవత్సరాల నుండి ఇక్కడ టీచర్స్‌గా ఉన్నవారు యీ నాడు ఇంటికి వెళ్ళాలని, ఆంధ్ర ఏరియాకు పోవాలని చెబుతున్నారు. అది ప్రజలలో భయాందోళన కలుగుతున్నది. అట్లాలేకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసు కొంటారా ? వారందరిని ఇక్కడ ఉండేటట్లు చేస్తారా ? తెలంగాణా ఏరియాలో క్వాలిఫైడ్ హేండ్స్ లేకపోవటంవల్ల ఫిలప్ చేయటానికి వీల్లేని పోస్టులు ఎన్ని ఉన్నవి.

శ్రీ వి బి. రాజు :— గౌ. సభ్యులు మొదట అడిగిన ప్రశ్నకు సమాధానం— వారికి ఉన్న ఇబ్బంది తొలగించి వారి విషయంలో ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది. వేకెన్సీస్ పొజిషన్-సెక్రటేరియట్ డిపార్టుమెంట్సులో తెలంగాణాకు ఇచ్చిన కోటాలో ఇంకా ఫిలప్ చేయవలసిన వేకెన్సీస్ 18 ఉన్నవి. హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంట్సులో తెలంగాణాకు ఇచ్చిన కోటాలో 183 ఫిలప్ కావలసినవి — వేకెన్సీస్ ఉన్నవి. రీజినల్ ఆఫీసెస్‌లో 1,147 వేకెన్సీస్ ఉన్నవి. ఈ వేకెన్సీస్ తెలంగాణాలో ఫిలప్ కావలసిఉన్నది. తెలంగాణాలో క్వాలిఫైడ్ పీపుల్ రాకపోయిన కారణం వల్లనో, లేక ఎకానమీ మెజర్స్‌వల్లనో ఫిలప్‌కాలేదు. వాటిని ఫిలప్ చేయాలి. వాటిలో తెలంగాణా ఎంప్లాయీస్ ఫిల్లింగ్‌అప్‌కు అవకాశం ఉంది. ఆ విషయం తెలంగాణా పర్సనల్‌కు చెప్పటం జరిగింది. మీరు ఏమీ బాధపడవలసిన అవసరంలేదు. There is a scope for filling up. There are vacancies, అని చెప్పటం జరిగింది. ఇక, టీచర్స్ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలో చిస్తుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మొన్న ఇంటిగ్రేషన్ కౌన్సిల్‌లో తీర్మానం చేసినపుడు ముల్కీసర్టిఫికేట్సు ఉండనక్కరలేదని చెప్పారు. ఇపుడు లా అండ్ ఆర్డర్ విషయం వచ్చినపుడు వెంటనే ఈ బిల్లు తీసుకువస్తున్నారు. దానిని ఎక్స్టెండ్ చేస్తున్నారు. ఇది దానికి వ్యతిరేకము కాదా ? ఆంధ్ర ఏరియాలో ఉన్నటువంటి ఉద్యోగస్థుల సర్వీసు ఎందరినో హైదరాబాదుకు మార్చి అక్కడ ఇంటిగ్రేటెడ్ లిస్టు తయారుచేస్తామని చెప్పి— ఆ ఇంటిగ్రేటెడ్ లిస్టు తయారు చేసేటపుడు — మీరు తెలంగాణావారు కాదు కాబట్టి వెళ్ళిపొమ్మని చెప్పి — సర్వే డిపార్టుమెంటులో ఎంతో మందిని తీసివేశారు. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో, ఇతర ప్రాంతాలలో వేసిన ఉద్యోగులకు ఇక్కడకు పంపించి — అది ఆంధ్రప్రదేశ్ మొత్తానికి సంబంధించినది అని చెప్పి — వారిని కొత్తగూడెం తీసుకువచ్చి. ఇవాళ అక్కడ నుండి ఎంతోమందిని పంపించేస్తున్నారు. భద్రాచలం, నూగూరు, మునగాల areas. ఆంధ్ర ఏరియాలో ఉండే వాటిని ఖమ్మంజిల్లాలో, నల్లగొండ జిల్లాలలో చేర్చి వాళ్ళకు అవతల ఉద్యోగాలు లేకుండా, యివతల ఉద్యోగాలులేకుండా చేస్తున్నారు. వాళ్ళు చదువుకొనేందుకు seats లేకుండా చేస్తున్నారు. వారు ఆంధ్రలో ఉంటారా ? తెలంగాణాలో ఉంటారా? తెలంగాణా protections వారికి వస్తాయా ? మేము ఉత్తరము వ్రాస్తే 8 నెలలు అయినా రెవెన్యూ డిపార్టుమెంటు నుంచి జవాబురాదు.

శ్రీ వి. బి. రాజు :—భద్రాచలం తాలూకా తూర్పు గోదావరి జిల్లానుంచి తీసి ఖమ్మంమెట్ జిల్లాలో కలిపినారు. ఈ concessions తప్పించి తక్కినవన్నీ ఖమ్మం జిల్లాగానే వ్యవహరిస్తున్నది. States Reorganization Act pass అయినప్పుడు తెలంగాణ territory ఏదో ఆ areas define చేయబడిఉన్నాయి. Therefore there is a constitutional obstacle to treat those two Taluqs as part of Telangana. వాళ్ళకు కావలసిన seats గాని, ఉద్యోగాలు గాని అవతల ప్రాంతం నుంచి తీసుకోవలసిన అవసరం ఉన్నది. Integration Council లో చేసిన నిర్ణయాలుగాని ఏమిగాని మొట్టమొదటి నుంచి వస్తున్నవి. ఇవ్వాళ క్రొత్తగా వచ్చినది కాదు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుంచి వస్తున్నది. ఇంకా దగ్గరకు వస్తూనే ఉన్నాముగాని దీనివల్ల పెద్ద దూరముగా పోయేది ఏమిలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Electricity Board లో all Andhra అని employ చేసినా తెలంగాణ area కనుక తక్కిన వాళ్ళను పొమ్మన్నారు. Survey Department లో విజయనగరం, నెల్లూరులో ఉన్నటువంటి survey parties అన్నీ Hyderabad కు తీసుకువచ్చి integration of services అని తీసుకు వచ్చాము. వారిని వెళ్ళగొట్టాము. భద్రాచలం విషయంలో concession ఇవ్వలేదు. నిజమే. ఉద్యోగాలు యిచ్చేటప్పుడు ఖమ్మంలో యిస్తారు. ఖమ్మంజిల్లా employment exchange లో register అవుతారు. కాని ముల్కీస్ కాదు అని వాళ్ళను త్రోసి పారేస్తున్నది.

శ్రీ వి. బి రాజు :—ఖమ్మం జిల్లా వాస్తవ్యులు గాని ముల్కీలు కాదు. Revenue, Electricity Departments యివన్నీ ప్రత్యేకించి చూస్తాను. ఆ రెండు విషయాలు detailed గా వ్రాస్తే చెప్తాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—భద్రాచలం వాళ్ళు ఉద్యోగాలకు ఖమ్మం జిల్లా employment exchange లో register కావాలి. ఖమ్మంజిల్లాలో register చేసినట్లయితే వాళ్ళు తెలంగాణ ముల్కీస్ కాదు. తూర్పు గోదావరి జిల్లాలకు పంపించడంలేదు. కనీసం teacher post కైనా వేయండి. Education seats విషయం తీసుకుంటే అదికూడ అటుయిటు కాకుండా చేశారు. అది report వచ్చినది. చీఫ్ మినిష్టర్‌గారు చెప్పారు.

శ్రీ వి. బి. రాజు :—ఇది ప్రభుత్వదృష్టిలోకి వచ్చినది వాళ్ళు ఖమ్మంజిల్లా employment exchange లో register చేసుకుంటే యిబ్బంది అయితే తూర్పు గోదావరి జిల్లా employment exchange లో register చేసుకుంటారు. దానికి ఏర్పాటుచేయడం అవుతుంది. Seats విషయంలో అవతల institutions లో చేసుకొనేదానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది, ప్రభుత్వం ఈ విషయం ఆలోచిస్తున్నది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—ఆంధ్ర తెలంగాణా విలీనీకరణ అనేది, నిజంగా జాతీయ integration Council వారు కోరినట్లుగా ఈ రెండు ప్రాంతాలు emotional గా కలిసి పోవడం అనేది చాల అవసరం. ఆ కార్యక్రమాన్ని మనం త్వరితగతిని చేయడానికి అనేక కార్యక్రమాలు తీసుకున్నాము. ప్రభుత్వం యొక్క బాధ్యత దానిలో చాల ఉంటుంది. అట్లాంటి సందర్భంలో rules ను

implement చేసేటప్పుడు సహజంగా కొంతమందికి, కొన్ని sections of the employees కు ఆంధ్ర ప్రాంతంలోగాని, యిటు తెలంగాణ ప్రాంతంలో గాని ఈ integration కార్యక్రమంయొక్క క్రమంలో కొన్ని అన్యాయాలు జరిగివుంటాయి. ఆ సందర్భంలో ప్రభుత్వం సమర్థవంతంగా, Gentlemans agreement కాకుండా, States Reorganization Act లో వచ్చిన rules ప్రకారం అమలుపెట్టినట్లయితే వెంటవెంటనే detect చేసి సమస్యలు పరిష్కారం అయివుండేవి. అటువంటిది implement చేయనప్పుడు అనేక వేలమంది తెలంగాణ (ప్రాంతపు) ఉద్యోగులు వచ్చి Integrated rules కు భిన్నంగా జరిగిందని చెప్పినప్పటికి ప్రభుత్వం చాలకాలం వినిపించుకోకుండా, అటు ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన భద్రాచలం వంటి ఉదహరణలు ఉన్నాయి, వాటి సందర్భంలో చర్య తీసుకోకుండా తుదకు Regional Sub-committee, Services committee చర్చించి వారు తీర్మానించేసి ఈ పద్ధతిలో దీనిని సరుబాటు చేయాలని చెప్పిన తరువాత, అప్పుడు గవర్నమెంటు G.O. తీసి నిర్ణయాలు చేస్తున్నది. ఆంధ్ర ప్రాంతం నుంచి తెలంగాణా ప్రాంతానికి అనివార్యంగానో, తెలియకుండానో వచ్చిన వారిని ఉద్యోగం నుంచి తీసివేయకూడదు సరిగదా, వాళ్ళందరిని future employments లో జాగ్రత్తగా సరుబాటుచేయాలని Services Committee వారు సూచించిన మాట నిజమేనా? దానిని ప్రభుత్వం అంగీకరించిందా?

శ్రీ వి. బి. రాజు :—తీసివేయకూడదని రీజినల్ కమిటీ వారు సూచన పంపించినారా?

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— తీసివేయడం కాదు. Future employment లో వాళ్ళందరిని సర్దుబాటు చేయాలి. Regularise చేయాలి.

Sri V. B Raju :—It needs actual verification. I do not have the paper. వారందరిని తొలగించి ఉద్యోగాలలో పెట్టవలెననే recommendation ప్రభుత్వానికి వచ్చినదని—if I remember correctly ..

శ్రీ టి. ఎస్. మూర్తి :—తరువాత వారిని ఆంధ్రప్రాంతానికి బదిలీ చేయాలని అన్నారు.

Sri V. B. Raju :—That is exactly what I said. We shall not quarrel about words. తెలంగాణ రీజినల్ కమిటీవారు recommend చేసినా చేయకపోయినా ప్రభుత్వం కొనసాగాలి. The institution of state must actually function under certain rules ఆ rules ప్రకారంగా వారిని తొలగించక తప్పదు. తొలగించిన తరువాత వారికి యిబ్బంది కలుగకుండా మళ్ళీ వారిని ఉద్యోగంలో ప్రవేశపెట్టి వారి service conditions మొదలైనవాటికి యిబ్బంది కాకుండా ఉండడానికి ఏర్పాటు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ఆలోచిస్తున్నది.

శ్రీ ఎం. వీరరాఘవరావు (సత్తెనపల్లి) :— విశాలాంధ్ర ఏర్పడిన తరువాత యింకా ఆంధ్ర తెలంగాణ అనే విభేదాలతో మనం వ్యవహరిస్తున్నప్పుడు, ముల్కీ certificate కోరకుండా ఉద్యోగాలు యిచ్చినవారిని ఈనాడు ఉద్యోగంలో నుంచి తీసివేస్తున్న పరిస్థితులు గవర్నమెంటుకు తప్పని పరిస్థితులే వచ్చినట్లయితే ఏ జిల్లాలో

పండినపంట ఆ జిల్లాలోనే ఉండి పోవాలి, తరుగు జిల్లాలకు వెళ్ళడానికి వీలులేదని కూడ ప్రభుత్వం శాసనం చేయడానికి సిద్ధంగా ఉన్నదా ?

మిష్టర్ స్పీకర్ :—జిల్లా వారీగా ఎందుకు పరిమితం చేస్తున్నారు ? తాలూకా వారీగా పరిమితం చేయకూడదా ? గ్రామానికి పరిమితం చేయవచ్చుగదా !

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్రేకల్) :—12 సంవత్సరాల తరవాత తిరిగి ఈ చర్చ ఈ రూపంలో రావడం అంటే కష్టం కలుగుతున్నప్పుడు తప్పనిసరిగా పాల్గొనాల్సి వస్తున్నది. కొంతమందిని 10 ఏళ్ళు 8 ఏళ్ళు service ఉన్నవాళ్ళను తొలగించినమాట వాస్తవమే. అట్లాంటిది జరుగుతున్నది. వీటన్నిటికి ప్రధాన కారణం గవర్నమెంటు అని యిప్పుడే చెప్పారు. గవర్నరు ప్రసంగంలో కూడ పేర్కొన్నారు. 30 కోట్ల రూపాయిలు ఖర్చు పెట్టకుండా ఉంచడం వీళ్ళకు అనుమానం కలగడానికి కారణం అయింది. ఆ ఉద్యోగాలకు తీసుకొన్నచోట ఆంధ్ర తెలంగాణ అనే విభేదాలను కొంతమంది అక్కడక్కడ సృష్టించడం, వాళ్ళకు కొన్ని అక్రమాలు చేసినట్లుగా feel కావడం యిటువంటివి కొన్ని glaring examples ఉన్నాయి. అటువంటి వాటినన్నిటినీ అరికట్టి 7, 8 సంవత్సరాల service ఉన్న ఉద్యోగులనందరినీ తొలగించకుండా వాళ్ళను ఆంధ్ర ప్రాంతంలో adjust చేసి, యిక్కడ కొత్తవాళ్ళను వేయడానికి యికముందు అయినా నిబంధనలను పాటించి గవర్నమెంటు ఖచ్చితమైన steps తీసుకుంటే యిట్లాంటివి రావని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. అట్లాంటిది ఏమైనా తీసుకుంటారా ?

శ్రీ వి. బి. రాజు :—రాఘవరెడ్డిగారు చెప్పిన సూచనను ప్రభుత్వం చాల serious గా పరిశీలిస్తుంది.

శ్రీ కె. ప్రభాకరరావు :—Retrench అయిన employees కు తిరిగి ఉద్యోగం దొరికేలోపల ప్రభుత్వం ఏమైన భరణంగా యివ్వడానికి ఆలోచిస్తున్నదా ?

శ్రీ వి. బి. రాజు :— భరణం కాదు. ఇప్పుడే ఈ House లో అనేక సూచనలు వచ్చినాయి. ఏదైనా ఆంధ్రప్రాంతంలో ఉద్యోగం ఖాళీ చూచి, అది ఖాళీ ఉన్నప్పుడే వీళ్ళను యిక్కడనుంచి తీసివేయమని, రెండవది అక్కడ దొరికేంతవరకు వాళ్ళను ఉంచమని సూచనలు వచ్చినాయి. ఈ సూచనలన్నీ ప్రభుత్వం cabinet లో ఆలోచిస్తూనే ఉన్నది.

శ్రీ కె. మునుస్వామి (సత్యవీడు) :—అసలు మొట్టమొదటనే ఆంధ్రులము రెంటికి చెడ్డ రేవడులం అయిపోయినాము. మద్రాసు State లో ఉండేటప్పుడు వాళ్ళ గొడవ పడలేక వాళ్ళతో ఆంధ్రులు సతమతమైపోయారు. ఇక్కడకు వచ్చినా ఈ సమస్యలు వచ్చిపడ్డాయి. ఇలాంటి పరిస్థితిలో retrench అయినవా ్ళ re-appointment కు పోతే age restriction వస్తున్నది. అధమపక్షం retrench అయిన వారికి re-appointment యిచ్చేటప్పుడు rules relax చేసి age limitation లేకుండా అవకాశాలు యిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—ఈ సూచననుకూడ ప్రభుత్వం తప్పకుండా దృష్టిలో ఉంచుకుంటుంది.

### ALLOCATION OF POSTS FOR ANDHRA AND TELANGANA CANDIDATES

2—

*5 (611) Q.—Sarvasri A. Vasudeva Rao, (Huzurnagar) Ch. Rajeshwara Rao, T. Lakshma Reddy, (Ghanpur) P. Narasinga Rao, (Huzurabad) J. Vengala Rao, (Vemsoor) C. Janga Reddy, (Parkal) C. V. K. Rao and R. Mahananda :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that as per Government of India Notification No. 40/1/58 Ests. (A)/II, dated 21st March 1959, re-issued in G. O. Ms. No. 93, General Administration (S.R. A) Department, dated 20-4-1959 in a unit of three vacancies for direct recruitment to the posts in the Secretariat Departments one vacancy must go to Telangana candidates ;

(b) if so, whether the other two vacancies are meant exclusively for Andhra candidates or for others also ; and

(c) if they are meant for Andhra candidates only under what provision it was done like that and if they are not meant for Andhras only whether others can also be recruited to these posts if they come in merit ?

Sri V. B. Raju :—(a) Yes, Sir.

(b) & (c) There is no reservation for candidates from the Andhra area as such. The other two vacancies could be filled by candidates coming from any State in the Union.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఈ ప్రశ్నను ముఖ్యమంత్రి గారు ఆన్సర్ చేస్తే బాగుంటుంది. చాలా ఇంపార్టెంటు ప్రశ్నల విషయంలో ముఖ్య మంత్రిగారు కాక ఇతర మంత్రులు చెప్పాలంటే వారికికూడ తెలిసి వుంటుంది.

Mr. Speaker :— There will be discussion on the Governor's address for four days. Number of Members can refer this issue and I expect the Chief Minister will give an exhaustive reply so far as this issue is concerned. Still if you are not satisfied, then you can say ..

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అసలు వారి థింకింగ్ కూడా మనకు తెలిస్తే నయం కదా అని.

మిస్టర్ స్పీకర్ :— చర్చలో మీరు అంతా చెప్పినదానిమీద వారు సమాధానం చెబుతారు.

శ్రీ టి. పురుషోత్తమరావు :— దీనిమీద అరగంట చర్చ అలా చేస్తే బాగుం టుంది అనుకుంటాను.

Mr. Speaker :— Ultimately, if Members are not satisfied with the Chief Minister's reply, I am prepared to consider half an hour, one hour or two hour discussion if necessary. But as it is it is not necessary. I am sure, number of members will refer to it during the course of the discussion and I expect the Chief Minister will give a satisfactory reply.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— తమరు చెప్పింది కరెక్టే. కాని ఇంత వరకు చేసినప్పుడు చెప్పిన జవాబుకూ, వారి దగ్గరనుంచి వచ్చినదానికీ ... ....

Sri V. B. Raju : – If it will not be discussed further, it will be solved Sir.

శ్రీ సి. వి. కె. రావు : — ఈ వ్యత్యాసం ఏమిటి ? ఒకచోట ఒక ఏరియాకు సంబంధించినవారినే నియమించడం, ఇంకొకచోట ఎక్కడవున్నవారైనా రావచ్చు అనడం — అసలు ఇందులోవున్న సిద్ధాంతం ఏమిటి ?

శ్రీ వి. బి. రాజు : — ఇందులో సిద్ధాంతం ఏమీలేదు. 1956 లో కొత్త స్టేటు ఏర్పడినప్పుడు యీ అండర్‌స్టాండింగ్‌తోనే ఏర్పాటయింది. ఇప్పుడు కొత్త సిద్ధాంతం ఏమీలేదు.

SECRET TRANSMITTERS IN HYDERABAD FOR CONVEYING NEWS TO PAKISTAN

3

*148 (7189) Q.—Smt. J. Eshwari Bai :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government are aware of the existence of secret transmitters operating in the city of Hyderabad to convey news to Pakistan, if not, how the news of certain occurrences was flashed by Pakistan Radio ; and

(b) the action taken by the Government in the matter ?

Sri V.B. Raju :—(a) & (b) No confirmation has yet been secured of the existence of secret transmitters operating in the City of Hyderabad. Efforts are however being intensified to trace and seize them, if any.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి : — ఈ న్యూస్ పాకిస్తాన్‌కు ఎట్లా పోయింది ? మన దగ్గర అనౌన్స్ కానిదే వారి రేడియోలో వచ్చింది. ఇందులో కల్‌ప్రిట్స్ ఎవరు ? వారిపై ఏమి యాక్షను తీసుకొన్నారు ?

శ్రీ వి. బి. రాజు : — ఇందులో గౌరవ సభ్యులకు సరైన సమాచారం లేనట్లు కనుపిస్తోంది. ఈ ఘటన జరిగినది 31–5–68 వ తేదీన, పాకిస్తాను బ్రాడ్‌కాస్ట్‌లో 3–6–68 న వచ్చింది. అంటే రెండు మూడు రోజులైన తరువాత అక్కడనుంచి వచ్చింది. మన ఆల్ ఇండియా రేడియోలో యీ వార్త వచ్చిన తరువాతనే అక్కడ నుంచి వచ్చినట్లుగా వుంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి : — ఆల్ ఇండియా రేడియోలో రాకముందే అక్కడనుంచి వచ్చింది.

Sri V. B. Raju : – The news was like this on Radio Pakistan on 3rd June, 1968 at 7 hours and 40 minutes :— "The subscribers's news story reported the arrest of 13 prominent politicians including two State Legislators in Andhra Pradesh under the Preventive Detention Act following a communal clash in Hyderabad last Saturday". అందుచేత, అదేరోజున యిక్కడ ఘటన కాగానే పాకిస్తానులో వచ్చిందనేది ఇందులో ఎక్కడా లేదు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) : — చార్మినార్ దగ్గర యీ ఘటన జరిగినప్పుడు విథిన్ మినిట్స్ పాకిస్తానులో యీ వార్త వచ్చిందని పేపర్లో కూడ వచ్చింది.

శ్రీ వి. బి. రాజు :— ఆల్ ఇండియా రేడియోవారు మానిటర్ చేస్తాయి వారి దగ్గరనుంచి తీసుకున్న వార్తనుబట్టి ఇది నేను మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :— ఇటువంటి విషయాలు జరుగుతున్నాయన్నప్పుడు దర్యాప్తు చేయడానికి ప్రభుత్వం ఒక స్పెషల్ బ్యూరోను వేస్తున్నారా ?

శ్రీ వి. బి. రాజు :— చాల శ్రద్ధతో, సీరియస్‌గా ఇటువంటివాటి గురించి చేయడం జరుగుతుంది.

శ్రీ ఎ. మాధవరావు :— ఇప్పటికి ఇటువంటివి కొన్ని అయినా పట్టుకో గలిగారా ?

శ్రీ వి. బి రాజు :— ఇది అంత సులభంకాదు. It is a technical matter. రహస్యంగా యిక్కడనుంచి సమాచారం కరాచీకి, పాకిస్తానుకు పంపడం అంత సులభం కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఆ రోజు యిక్కడ జరగంగానే అప్పుడే పాకిస్తానులో చెబుతున్నారేమిటి అని అంతా అనుకొన్నారు. అక్కడ మొదటి రోజున చెప్పారు. కాని మూడవరోజున పాకిస్తానులో రిపీట్ చేసినది మంత్రిగారు చెబుతున్నారనుకుంటాను. ఇదివరకు యుద్ధం వచ్చినప్పుడు చదివాము. ఏవో యాపరేటస్ వున్నాయట. మోటరులో బయలు దేరేటప్పటికి ఆ చుట్టు ప్రక్కల ట్రాన్స్‌మిటర్స్ వుంటే వెంటనే కాచ్ చేస్తాయని, ఇప్పుడు అవి లేవంటారా ?

శ్రీ వి. బి. రాజు :— ప్రభుత్వ సమాచారమునుబట్టి పాకిస్తాను రేడియోలో అదే రోజున వచ్చినట్లుగా లేదు. అట్లా రాలేదని ప్రభుత్వం విశ్వసిస్తున్నది. తరువాతనే అట్లా వచ్చింది. పోలీసు యొక్క ఆలోచన కూడా ఏమంటే Hyderabad is about 1400 miles from either wing of Pakistan and a Transmitter to provide reliable communication to such a long distance should be sophisticated and powerful and it should have good aerial system with high aerial mass. It is therefore not possible for the enemy agents to hide the Transmitter very easily.'' This is the Police view.

శ్రీ ఎ. మాధవరావు :— ఇటువంటివి గడియారాలలో కూడ పెట్టి పని చేస్తున్నారు.

శ్రీ వి బి. రాజు :— జపానులోనో ఎక్కడో వుండవచ్చు. హైదరాబాదులో వున్న పరిస్థితులనుబట్టి అట్లా కాదు. పోలీసు కూడ జాగ్రతగానే పరిశీలిస్తున్నది.

శ్రీ ఎం. వెంకటనారాయణ (ఏలూరు) :— ట్రాన్స్‌మిటర్సు సంగతి దేవుడికెరుక గాని ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రతి కార్యాలయంలోను కూడ పాకిస్తాను ఏజెంట్సు వున్నారని బాధ్యతగలవారు ఒకరు చెప్పారు. ఈ మధ్య దానిని గురించి కూడా అసెంబ్లీలో ప్రభుత్వం ప్రస్తావించడం జరిగింది. తరువాతనైనా, ప్రభుత్వం దీనిని గురించి ఏమైనా పరిశీలన చేయించారా ? అటువంటివారు ఎవరైనా దొరికారా ? అటువంటివారు ముఖ్యంగా జనసంబంధ శాఖలో ఎక్కువగా వున్నట్లు తెలుస్తోంది. పరిశీలన చేయించారా ?

శ్రీ వి. బి. రాజు :— ప్రభుత్వ దృష్టికి ఏమీ రాలేదు.

శ్రీ వి. సి. కేశవరావు:—పాకిస్తానీ నేషనల్స్ కొంత మంది మనదేశం వచ్చి ఇక్కడ ఓవర్ స్టే చేస్తున్నారు. వారే పాకిస్తానుకు ఏజెంట్సుగా పనిచేస్తున్నారేమో ప్రభుత్వానికి తెలుసా ?

శ్రీ వి. బి. రాజు :—అటువంటివారిమీద ప్రభుత్వ నిగరానా ఎక్కువగా వుంటుంది.

### SUBSIDY TO FILMS

4—

*3 (2969) Q.—Sri G. Venkata Reddy (Parchur):—Will the hon. Janasambandha Mantri be pleased to state:

(a) the names of the films that were given the subsidy of Rs. 50,000 so far, for producing pictures in Hyderabad.

(b) the conditions laid down to give the subsidy; and

(c) the No. of applications pending now for subsidy?

The Janasambandha Mantri (Sri Konda Lakshman Bapuji):—

(a) A statement is placed on the Table of the House.

(b) A copy of the Rules issued for the grant of subsidy to Feature Films produced in the State of the Andhra Pradesh is placed on the Table of the House.

(c) One application is pending for sanction of subsidy.

# PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

(Vide Answer to Legislative Assembly Question No. 2969 (Starred) [*4] )

The following films produced in the State were given subsidy of Rs. 50,000 each so far :

| | Name of the Company | Name of the film. | Language | Financial year in which subsidy is given. |
|---|---|---|---|---|
| 1. | M/s. Padmasree Pictures | Murali Krishna | Telugu | 1965–1966. |
| 2. | ,, Ashok Movies | Sumangali | ,, | ,, |
| 3. | ,, Annapurna Pictures | Dr. Chakravarthi | ,, | ,, |
| 4. | ,, Babu Movies | Mooga Manasulu | ,, | ,, |
| 5. | ,, Jagapathi Pictures | Antasthulu | ,, | ,, |
| 6. | ,, Ravindra Art Pictures | Zamindar | ,, | 1966–1967. |
| 7. | ,, Prasad Art Pictures | Kalithozhan | Malayalam | ,, |
| 8. | ,, Prasad Art Pictures | Manushulu Mamatalu | Telugu | ,, |
| 9. | ,, Vijaya Chamundeswari Pictures. | Navarathri | ,, | ,, |
| 10. | ,, Padmasree Pictures | Preminchi Choodu | ,, | 1967–1968. |
| 11. | ,, Babu Movies | Tenemanasulu | ,, | ,, |
| 12. | ,, Prasad Art Pictures | Mavanamagalu | Kannada | ,, |
| 13. | ,, Jagapathi Pictures | Aasthiparulu | Telugu | ,, |
| 14. | ,, Atma Arts | Chilka Gorinka | ,, | ,, |
| 15. | ,, Annapurna Pictures | Atmagowravam | ,, | ,, |
| 16. | ,, Jagapathi Pictures | Atmabalam | ,, | 1968–1969. |
| 17. | ,, Nandana Films | Saakshi | ,, | ,, |
| 18. | ,, Sreekrishna Sai Pictures | Manase Mandiram | ,, | ,, |
| 19. | ,, Padmasree Pictures | Pranamithrulu | ,, | ,, |
| 20. | ,, Balarama Pictures | Badakuva Daari | Kannada | ,, |

2. *Answer to (b) of the question:*

RULES FOR THE GRANT OF SUBSIDY FOR THE FILMS PRODUCED IN THE STATE OF ANDHRA PRADESH

1. (i) These rules may be called the Andhra Pradesh Subsidy to Feature Films Rules, 1968.

(ii) They shall be deemed to have come into force on the 1st April 1968 and shall remain in force upto and inclusive of the 31st March, 1970.

(iii) They shall apply to all Feature Film produced in the State of Andhra Pradesh and certified for public exhibition by the Central Board of Film Censors.

2. The Government of Andhra Pradesh may grant a subsidy of Rupees Fifty Thousand to the Producer of every Feature Film which has been certified for public exhibition on or after the 1st April 1968 and upto and inculsive of the 31st March 1970 by the Central Board of Film Censors.

*Explanation*: For the purposes of these rules—

(a) 'Feature Film' means a full length film of not less than 3657-60 metres (12,000 feet) in 35 M. M. only, but does not include a documentary film, children's film or an educational film;

(b) Producer means any individual and includes any company or association or body of individuals, whether incorporated or not; in whose name the Censor Certificate is issued.

3. The Government shall appoint a Special Committee consisting of persons not in any way connected with the Film Industry to decide whether any particular film is fit to be given the subsidy or not, judged by the minimum standards. However, such Telugu films produced in the State which received the Andhra Pradesh State Awards for best films need not be referred to the Special Committee to consider the fitness or otherwise for the grant of subsidy and subsidy may be granted if all the other conditions under these Rules are fulfilled.

4. Every application for the grant of subsidy in respect of a Feature Film shall be accompanied by certified copies of the following documents, namely:

(i) Certificate issued by the Central Board of Film Censors;

(ii) Certificate by the Producer or any other duly authorised person to the effect that not more than twenty-five percent of the total length of the film has been shot outside the State of Andhra Pradesh:

Provided that in computing the total length of the film, the length of the film uitlised outside this State for recording music shall be excluded upto and inclusive of the 31st December, 1967, or till six channel recording equipment is available in the State, whichever is earlier;

(iii) Certificate from a film studio or studios in the State of Andhra Pradesh to the effect that the film has been shot, processed and printed therein :

Provided that this requirement shall not apply to colour processing till such time as such processing becomes available in this State ;

(iv) Permits in original issued by the authorities concerned permitting shooting of the outdoor sequences ; and

(v) Tax Clearance Certificate respect in of Income Tax and Central Excise Duty.

5. Every applicant for the grant of subsidy shall satisfy the following conditions, namely :

(i) that the entire Feature Film has been produced in the studios and in the locales of the State of Andhra Pradesh :

Provided that the length of film required for such outdoor sequences as are necessary to be shot outside the State and such indoor sequences as need extraordinary technical facilities not available in the State, shall not be more than twenty-five percent of the total length of the film ;

(ii) that the raw film required for the Feature Film has been purchased to the extent available at any place within this State ; and

(iii) that the registered office of the Producer is within this State :

Provided that in the case of a Producer whose film is either under production on the first day of April 1966 or has been started on or after the said date, he may be allowed to shift his registered office before the subsidy is actually sanctioned by the Government. In all cases where subsidy is sanctioned, after the twenty second day of November 1966, an undertaking in writing shall be obtained from the Producer that he will not shift his registered office from Andhra Pradesh for a period of 3 years from the date of the receipt of the subsidy.

6. (i) A film which is dubbed version shall not be eligible for any subsidy.

(ii) A Producer of a Feature Film made in more than one language version simultaneously, may apply for subsidy in respect of all versions of the film, but he shall be paid Rs. 50,000 fo only one of the versions of the film, and for the other language versions, he shall be paid Rs. 25,000 each.

(iii) If a Feature Film is remade in different languages at different periods, it shall be eligible for the full subsidy of Rs. 50,000.

7. The decision of the Government of Andhra Pradesh whether a film is eligible for the grant of subsidy under these rules, or whether any film is a Feature Film for the purposes of these Rules, shall be final.

APPOINTMENT OF AGENTS BY A P. K. & V. INDUSTRIES BOARD FOR SUPPLY OF COTTON

5—

* 340 (6120) Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Industries be pleased to state :

(a) whether the Andhra Pradesh Khadi & Village Industries Board has appointed any agency on 25-5-63 to purchase, process and supply of cotton to the Board on commission basis, if so, to whom it was given; and

(b) how much was advanced to the said agency up to 27-12-1965 and how much commission was paid in that agreement period; and

(c) whether the agency has repaid the advances taken from the Board ?

The Minister for Industries (Sri B. V. Gurumurthy) :—(a) Yes Sir. The Andhra Pradesh Khadi & Village Industries Borad appointed one Sri H. C. Veera Reddy, Cotten Merchant of Adoni, as an agent on 25-5-63 for purchase, process and supply of cotton to the Board on Commission basis.

(b) The Board advanced to Sri H. C Veera Reddy a total sum of Rs. 4,85,000 upto 27-12 65. No commission has been paid as the agent has not renderd complete accounts.

(c) Sri H. C. Veera Reddy supplied cotton valued approximately Rs. 3,11,000. After deducting the value of cotton seeds estimated at Rs. 90,000 the value of total supplies made amounts to Rs. 2,21,000. He has to account for the balance advance of Rs. 2,64,000. The Board also issued a suit notice for an amount of Rs. 75,000 towards damages as some consignment of cotton was found to be inferior and quantity of cotton short-delivered.

శ్రీ బి. రత్నసభాపతి :— కమిషను యివ్వలేదన్నారు. కాని ఈయన 4 లక్షల రూపాయలు తీసుకుంటే మొత్తం పైన ఎంత వడ్డీ అయింది? అందులో ఎంత సప్లయి చేశారు? ఎంత బాలెన్సు వుంది? ఆ బాలెన్సు ఎప్పటినుంచి వుంది? ఇంత వరకు ఆ బాలెన్సు కలెక్టు చేయకపోవడానికి కారణం ఏమిటి?

శ్రీ బి. వి. గురుమూర్తి :— నేను లెక్కలు చూపించాను. 2 లక్షల 20 వేల మేరకు సప్లయి చేయబడింది. 2 లక్షల 64 వేల రూపాయల బాలెన్సు అమౌంటుకు వారు అక్కౌంటు యిచ్చేదిగా వున్నది. 75 వేల రూపాయలు షార్టు సప్లయి. ఇన్‌ఫీరియర్ క్వాలిటీ—యీ రెండింటివలన బాకీలు వున్నాయి. పోలీసు కంప్లయింటు కూడా యిస్తే వారు నాన్ కాగ్నయిజబుల్ అని రిపోర్టు చేస్తే, కాగ్నయిజబుల్ అవుతుందని లీగల్ ఓపినియను వచ్చిన తరువాత అది కూడ విచారించమని చెప్పడం జరిగింది.

శ్రీ బి. రత్నసభాపతి :—నా ప్రశ్నకు సమాధానం రాలేదు. ఆ బాకీలెన్ను ఎప్పటినుంచి ఉన్నది ? From how long ? From which year and from which date and why they have not made any attempts to trace out the man and get the money till now.

Sri B. V. Gurumurthy : –I have said that the deleveries were made upto 27-8-1964. The supplies were made between 22-6-61 and 22-8-64.

శ్రీ బి. రత్న సభాపతి :—'Supplies made' అన్నారు. But from which date there is outstanding balance ?

Sri B. V. Gurumurthy :—After 27-8-1964.

Sri B. Ratnasabhapathi :—According to his statement, the balance is Rs. 2 1/2 lakhs. What is the interest he is collecting as interest ? What efforts have been made to prosecute that man and get the money. Who is this man and from where does he hail ?

Sri B. V. Gurumurthy :—I have already said Sir. He is Mr. H. C. Veera Reddy, Cotton Merchant of Adoni. He is a Cotton agent and he has been appointed to buy cotton, process it and supply to the Khadi Board in the form of lint.

Sri B Ratnasabhapathy :—Have the Government proceeded against him legally ? It is really astgounding that Rs. 2 1/2 lakhs is still due from him. Is it not a cognizable offence ?

శ్రీ బి. వి. గురుమూర్తి :—ఇది కాగ్నిజబుల్ కాదన్నారు.

Mr. Speaker :— The contention of the Khadi Board is that it is a cognizable offence. The police said it is not a cognizable offence. They obtained the legal opinion. The legal expert said that it is a cognizable offence. The matter is in that stage.

Sri B. Ratnasabhapathi :—This man and Khadi Board must have been entered into some sort of agreement. That agreement must have been legally valid. How can the police people give such an opinion ? ఒక మనవి. నాకు అర్థమైనది ఏమిటంటే- ఎగ్రిమెంటు తీసుకున్నప్పుడు there must be something wrong with the agreement.

Sri B. V. Gurumurthy :—There was an agreement entered into; and he has signed the agreement. He has also produced solvency certificates. It was also said that he was experienced in this trade. Then only he was appointed as an agent.

Sri B Ratnasahbapathi :—How much time will they take to get this man booked and release that money ?

Sri B. V. Gurumurthy :—He has not heard my statement Sir. Already a civil suit was there against Sri H. C. Veera Reddy in the Civil Court at Hyderabad which was filed on 14-6-6. The suit was originally decreed ex-parte on 31-3-1967 for not filing the written statements by the defendents. He filed an application for setting aside the ex-party decree on the ground that he was laid up in bed and was under the treatment of doctors. The Court after making an enquiry set aside the ex-party decree and received the statement. The suit was posted for trial and on the other side Sri Veera Reddy filed another application saying that he might be permitted to file an

additional written statement with particulars to counter against the plaintiff i e. the Khadi Board. The Legal adviser of the Board has taken up the affair.

Mr. Speaker :—The matter is now pending before the Court· A Civil Suit has been filed for the recovery of the amount.

Sri B. V. Gurumurthy :—There is also a revision petition against him in the Court criminally.

Mr. Speaker :—So, you are also trying to proceed against him criminally ?

Sri B. V. Gurumurthy :—Yes Sir.

శ్రీ బి. రత్నసభాపతి :—క్రిమినల్ ప్రాసిక్యూషన్ ఏ స్టేజ్‌లో ఉందో చెబుతారా ?

Mr. Speaker :—They have informed the police that it is a cognizable offence as per the Legal expert. They are pursuing the matter.

శ్రీ బి. రత్నసభాపతి :—ఆ స్టేట్‌మెంట్ టేబుల్ పై పెడితే అర్థం అవుతుంది.

Mr. Speaker ;—Whatever information, he wants hon. Minister can furnish·

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆయన పేరు ఎవరు ?

Mr· Speaker :—If he did not hear the Minister, I cannot help. He told that he is Mr. H.C. Veera Reddy who belongs to Adoni and was appointed as an agent to purchase and process Cotton and some thing.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వీరారెడ్డిగారికి ఎస్టిమేట్ కమిటీవారు ఆలోచించి పదివేల కంటె ఎక్కువ డబ్బు ఇవ్వకూడదని అంటే రెండు లక్షలు ఎట్లా ఇచ్చారు ?

మిస్టర్ స్పీకర్ :—రెండు లక్షలు కాదు. నాలుగు లక్షలు ఇచ్చారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఎస్టిమేట్ కమిటీలోకి వచ్చినపుడు రెండు లక్షలు, ఇప్పుడు నాలుగు లక్షలు ఐనదేమో. 10 వేలకంటె ఇవ్వకూడదని ఎగ్రిమెంటులో ఉంటే ఎక్కువ ఎట్లా ఇచ్చారు ? మరొక ఆశ్చర్యకరమైన విషయం. ఆయన నేను అసలు బాకీలేనని హైకోర్టులో వ్యాజ్యం వేసారు.

శ్రీ బి. వి. గురుమూర్తి :—ఎగ్రిమెంటులో అట్లా లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మరల మార్చారా ?

శ్రీ బి. వి. గురుమూర్తి :—ఒకే ఎగ్రిమెంటు.

## DONATIONS TO POLITICAL PARTIES BY JOINT-STOCK COMPANIES.

6—

*322 (5838) Q.- Sarvasri Badrivishal Pitti (Maharajgunj) and B. Ratnasabhapathy :— Will the hon. Minister for Industries be pleased to state ;

(a) the names of the Joint Stock Companies in which the Andhra Pradesh Government have investments that gave donations to the political parties during the General Elections of 1967, and

(b) the party-wise amount of donations given by each of them ?

Sri B. V. Gurumurthy :— (a) & (b) A statement is laid on the Table of the House.

STATEMENT PLACED ON THE TABLE

( Vide Answer to L. A. Q. No. 5838 (Starred)* (6)

*Statement detailing the names of the joint stock companies having Government investments which have given donations to political parties during the General Elections of 1967.*

| Sl. No. | Name of the Company in which State Government have investments | Donations given by Joint Stock Companies during the General Elections in 1967. | Party-wise Congress Party | Party-wise Swatantra Party. |
|---|---|---|---|---|
| | | (Rs.) | (Rs.) | (Rs.) |
| 1. | Tata Hydro-Electric Power Supply Co. Ltd., Bombay. | 60,000 | 34,000 | 26,000 |
| 2. | Tata Iron and Steel Co. Ltd., Bombay. | 7,80,000 | 5,00,000 | 2,80,000 |
| 3. | Tata Engineering and Locomotive Co. Ltd., Bombay. | 4,50,000 | 2,50,000 | 2,00,000 |
| 4. | Tata Chemicals Ltd., Bombay. | 1,80,000 | 1,10,000 | 70,000 |
| 5. | Sirpur Paper Mills Ltd., Hyderabad. | 1,00,000 | 1,00,000 | — |
| 6. | Hindustan Development Corporation Ltd., Calcutta. | 10,000 | 10,000 | ... |
| 7. | Investment Corporation of India Ltd., Bombay. | 60,000 | 60,000 | — |
| 8. | National Ecko Radio & Engineering Co. Ltd., Bombay. | 7,500 | 5,000 | 2,500 |
| 9. | Associated Cement Companies Ltd., Bombay. | 9,00,000 | 5,00,000 | 4,00,000 |
| 10. | Biochemicals & Synthetic Products Ltd., Hyderabad. | 5,000 | 5,000 | .. |
| | Total | 25,52,500 | 15,74 000 | 9,78,500 |

श्री बदरि विशाल पित्ती :—यह कांग्रेस पारटी की जो १५,७४००० रुपये चन्दा चनाव में मिला है, मनापली इनक्वाईरि कमीशन की रिपोरट मे जो कहा गया है और लोक सभा में जो बिल इस तरह् से कंपनीयो को चन्दा न पेनें के बारे मे हैं उसको

भी सामनें रखते हुए क्या सरकारनें ऐसा हुकुम दिया है कि जिन कंपनियों में सरकार का पैसा है वे इस तरह से चन्दा न दे।

శ్రీ సి. వి. కె. రావు :— జవాబైనా తెలుగులో చెప్పించండి.

మిస్టర్ స్పీకర్ :— ఐతే ప్రశ్న మీకు అర్థమైనదన్నమాట.

श्री बदरी विशाल पित्ती :—तेलगू में उत्तर दे सक्ते हैं।

శ్రీ బి. వి. గురుమూర్తి :—నేను మనవిచేశాను. కాంగ్రెసుపార్టీకి 15.74 వేలు కంపెనీలవారు యిచ్చారు. స్వతంత్రపార్టీవారికి రు 9,74,500లు యిచ్చారు. వీటిలో షేర్సు పర్సంటేజ్ ఆంధ్రులకు తక్కువకావడంవల్ల ఆదేశం యివ్వడానికిలేదు. డైరెక్టర్లలో తక్కువమంది ఉంటే వోటింగ్ రైట్స్ కూడా తక్కువ ఉంటాయి. మెజార్టీ డెసిషన్ ప్రివేల్ అవుతుంది.

श्री बद्री विशाल पित्ती :—मनापल्ली इनक्वईरि कमीशन की रिपोर्ट मे कहा गया है कि इस तरह से राजनीतिक पारटियों को चन्दा न दे। अैसी सूरत में कंपनियों मे जब की सरकारि डाइरेक्टर भी होते हैं इस तरह चन्दा क्यों दिया जाता है।

श्री वि. बी. गुरुमूर्ती :—डाइरेक्टरि को हिदायत दी गइ है कि न दिया जाये। लेकिन उन की वोटिंग वाइस कम होनें की वजह से उतकी वाइस प्रिवेल नहीं होती।

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—ఇలాంటి సంస్థలనుండి రాజకీయపార్టీలు చందాలు తీసుకోడం అనేది రాజకీయ నీతికి సంబంధించిన విషయం. బాధ్యతవహించిన అన్ని పార్టీలు ఈ పద్ధతిలో చందాలు తీసుకోమని బహిరంగంగా ప్రకటిస్తారా?

శ్రీ బి. వి. గురుమూర్తి :—అన్ని పార్టీలతరపున నేను చెప్పడానికి లేదు. ఇన్‌ఫర్మేషన్ అడిగితే యిచ్చాను. It is for the parties to decide the appropriate time.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—గవర్నమెంటు పెట్టుబడి ఉన్న పరిశ్రమలలో విరాళాలు ఇవ్వడంవల్ల ప్రభుత్వం ఇన్‌ఫ్లుయెన్సు చేసి తీసుకోడానికి అవకాశం ఉంటుంది కనుక కనీసం దీనినైనా ప్రివెంట్ చేస్తారా అని బద్రీవిశాల్‌గారు అడిగారు. దానికి మంత్రిగారు జవాబు చెప్పలేదు.

శ్రీ బి. వి. గురుమూర్తి :—నా సమాధానం దానికి పరిమితి చెందినదే. వీటిలో మనకు షేర్లు చాలా తక్కువగా ఉన్నాయి. మాడైరెక్టరు వద్దని నివారించినా మెజారిటీ డెసిషన్ అమలు అవుతుంది.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట):-మంత్రిగారి స్టేటుమెంటుప్రకారం గవర్నమెంటు షేర్లు ఉన్న పది కంపెనీలు కాంగ్రెసుపార్టీవారికి 16 లక్షల చిల్లర, స్వతంత్రపార్టీకి 9 లక్షలు ఇచ్చినట్లు ఉంది. ఈ తేడా ఏ బేసిస్‌మీద వచ్చిందో చెప్పగలరా?

శ్రీ బి. వి. గురుమూర్తి: — ప్రపోర్షన్ బట్టిఐతే కాంగ్రెసుపార్టీకి ఇంకా ఎక్కువ వచ్చి ఉండేది. వారు యిచ్చింది లెక్కలు చెప్పాను.

श्री बदरि विशाल पित्ती :—इस के अलावा क्या किसी व्यक्ती को भी दिये हैं।

శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా, సభానాయకుల పక్షాన రెవిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని ప్రతిపక్షం తరఫున హృదయపూర్వకంగా బల పరుస్తున్నాను. రామారావుగారి పరిచయం నాకు 1955-56 సంవత్సరంలో కలిగింది. అప్పుడు వారు హైదరాబాదు శాసన సభ్యులుగా వుంటూ ఆంధ్ర రాష్ట్రంలో హరిజన సంక్షేమ కార్యక్రమాలు ఏవిధంగా జరుగుతున్నాయో తెలుసుకొనడానికి కర్నూలు

రావడం, అప్పుడు సాంఘిక సంక్షేమ శాఖను నిర్వహిస్తున్న సందర్భంలో వారు నాకు అతిథిగా వుండటం తటస్థించింది. వారు చాలా ఉత్సాహవంతులు. వెనుకబడిన వర్గాలకు సంబంధించి, హరిజనుల, గిరిజనుల ఇంకా వెనుకబడిన తరగతులయొక్క సంక్షేమ కార్యక్రమాలు ఎక్కడ ఏవిధంగా జరుగుతున్నాయో తెలుసుకుందామనే ఆపేక్ష, అత్యంత కలిగిన కొద్దిమంది వ్యక్తులలో వారు ఒక్కరు అని చెప్పడంలో అతిశయోక్తి లేదని మనవిచేస్తున్నాను. వి. బి. రాజుగారు చెప్పినట్లు గత నాలుగు ఎన్నికలలో కూడ ప్రజాభిమానం చూరగొని ఇక్కడ ఎంతో నిరాడంబరంగావున్న వ్యక్తిని కోల్పోవడం తీరని వెలితి. వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలుగచేయాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా పక్షన, ప్రతి పక్షన హృదయ పూర్వక సానుభూతిని తెలియచేస్తున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా. రామారావుగారు షెడ్యూల్డ్ కులం నుండి వచ్చినవారు. హైదరాబాదు శాసనసభ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు సభ్యులుగా వుంటూ ఎంతో అనుభవం గడించి హరిజన వర్గానికే కాకుండా, మొత్తం అందరికూ అమూల్యమైన సలహాలనిస్తూ పని చేసిన ఆదర్శనీయులైన వ్యక్తి. వారితో నాకు చాలాకాలం నుండి పరిచయం వుంది. ఇద్దరం శాసనసభలో, అనేక కమిటీలలో కలసి పని చేసే అవకాశం కల్గింది. ఎన్నో సమస్యలను పట్టుదలతో, పూనికతో పని చేసి పరిష్కరించేవారు. దేనినైనా సాధించేవరకు నిద్రపోకుండా అకుంఠిత దీక్షతో పని చేసే దిట్టమైన కార్యకర్త. అటువంటి వ్యక్తి మన మధ్య లేకపోవటం తీరని లోటు. వారి అకాల మరణానికి సానుభూతి ప్రకటిస్తూ వారి కుటుంబానికి మా పార్టీ తరఫున సానుభూతి తెలియచేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా ! శ్రీ రామారావుగారి విషయంలో ఎంత చెప్పినా కూడా తక్కువే అనుకుంటాను. ఆయన నిజంగా 1952 వ సంవత్సరం నుంచి హరిజన, కాంగ్రెస్ సభ్యుడుగా ప్రతి election లోనూ కూడా గెల్చుకుని వచ్చేవారు. ఆయన, రాజుగారు చెప్పినట్లుగా కామారెడ్డిలో మొదట నిలబడి గెలిచినాడు ఆ తరువాత first elections లో దానిని general seat గా మార్చేశారు. మళ్ళీసారి ఆయన ఆ తరువాత మేడ్చల్ నుంచి elect అయినారు. తరువాత దానిని కూడా general గా మార్చేశారు. తరువాత మళ్ళీ మూడవసారి ఆయన చేవెళ్ళలో third election లో నిలబడి వారు elect అయ్యారు. క్రొత్త areas యిచ్చినా కూడా ఆయన అక్కడికి వెళ్ళి కష్టపడి అక్కడి ప్రజలను తన వారినిగా చేసుకొని, వారిని convince చేసి కాంగ్రెస్ ticket పైననే ఎన్నుకోబడ్డారు. తరువాత దానిని కూడా ప్రభుత్వం general seat చేసి వారికి మొన్నటి ఎన్నికలలో contonement seat యిస్తే కూడా అక్కడ కూడా ఆయన ప్రజలకు నచ్చచెప్పి అక్కడి నుంచి కూడా ఆయన elect అయాడు. దానితోపాటు యిప్పుడు మనకు అంతా బాగా తెలుస్తూ వున్నది. ఆయనలో ఎంత ఓర్పు వుంది ? ఆయనలో ఎంత కృషి చేసే భావం వుంది, ఎంత శాంత స్వభావం వున్నది కూడా తెలుస్తోంది. ప్రతి ఎలెక్షనులోనూ ప్రతిసారి ఆయనకు కొత్త areas నిచ్చినప్పటికీ ఆ ప్రాంతాలలోని ప్రజలకు నచ్చచెప్పి, వారి కష్టాలనే ఆయన కష్టాలుగా భావించుకుంటూ వచ్చి వారికి సేవచేసి గెల్చుకుంటూ వచ్చినటువంటి వ్యక్తి. నిజంగా కూడా ఆయన శాంత పురుషుడు. చాలా మెత్తని

వాడు. Opposition లో, కాంగ్రెస్ అనే భేదం [illegible] వున్నా కూడా పని వుంది [illegible] opposition వాళ్ళు [illegible] చెప్పేవాడు. అటువంటి మంచి గుణాలు కలిగినటువంటి [illegible] చేసేవాడు. ఎందరు కొలదీ పెద్యూలున్నా [illegible] ఉన్నవాడు. ఇప్పుడు వాళ్ళందరూ కూడా [illegible] తెలుస్తున్నది. ఎంతో మంచికి అని ఉన్నవాడు. [illegible] దినమూ రాత్రి అని లేకుండా [illegible] స్వంత [illegible] గలిగినటువంటి [illegible] చాలా దుఃఖించతగినటువంటి విషయం. [illegible] schedule castes వాళ్ళు ఎక్కువమంది ఉంటే elect అవుతున్నారో [illegible] general seats గా మార్చేస్తున్నారు. [illegible] ground prepare చేయగానే వాళ్ళు వెళ్ళి దానిని occupy చేయాలి. [illegible] గాను ప్రత్యేకంగా నేను ఈ విషయాలు వారి దృష్టికి తీసుకురావాలనే తీసుకు వస్తున్నాను. నేను మా పార్టీ తరఫున [illegible] కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సాపూర్): అధ్యక్షా, చాలాకాలం శాసన సభ్యులుగా వున్నటువంటి వి. రామారావుగారి అకాల మరణం ముఖ్యంగా ఈ ప్రాంతంలో వున్నటువంటి వెనుకబడిన ప్రజానీకానికి అందులోనూ ముఖ్యంగా హరిజనులకు తీరని లోటుగానే గుర్తించవలసిన అవసరం వుంది. ఆయన అనేక సంవత్సరాలుగా చేసినటువంటి సేవ అపారం. కనుక ఆ అమరజీవికి నా తరఫున, మా పార్టీ తరఫున జోహారులర్పిస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నాను.

श्री बदरी विशाल पित्ती: संयुक्त सोशलिस्ट पार्टी और अपनी ओर से श्री वी. राम राव को श्रद्धांजलि अर्पित करता हूं।

శ్రీ ఎ. మాధవరావు: శ్రీ వి. రామారావుగారు మరణించడంలో శాసన సభకు తీరనిలోటు ఏర్పడినది. వారు యిన్ని సంవత్సరాలనుంచి శాసనసభకు ఎన్నుకోబడడంలో వారి యొక్క ప్రత్యేకత దానిని బట్టి తెలుస్తోంది. మామూలుగా జాతస్య మరణం ధ్రువం అని బ్రతికిన వారు చనిపోవడం తప్పదు అని. అయితే ఇది అర్థం చేసుకోరు అందరూ. అది జరిగేటటువంటి విషయం. అది తథ్యం కూడాను. అటువంటి సందర్భంలో ఈ రోజు మంత్రివర్యులు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానమును మా పార్టీ తరఫున నేను బలపరుస్తున్నాను.

డాక్టర్ టి. ఎస్. మూర్తి: అధ్యక్షా, శ్రీ రామారావుగారు మరణించిన సందర్భంలో మంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానముతో పూర్తిగా ఏకీభవిస్తూ వారియొక్క కుటుంబానికి నా తరఫున, మా గ్రూప్ తరఫున మా సంతాపాన్ని ప్రకటిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری احمد حسین (          ) - جناب صدر - آج هاوز میں جو قرارداد تعزیت پیش کی گئی ھے اسمیں میں اور میری جماعت برابر کے شریک ھیں - میں راما راؤ صاحب سے نه صرف بحیثیت ایم - ایل - اے واقف تھا بلکه لیدر بورڈ کے صدر کی حیثیت سے بھی میں انھیں جانتا تھا - میری بھی ایک انڈسٹری تھی اور اس تعلق سے میں ان سے ملا کرتا تھا - پھر مری جان پہچان یوں بھی تھی که حیدرآباد ضلع پریشد کے وہ بھی رکن تھے اور میں بھی - اسکے علاوہ اسٹانڈنگ کمیٹی کے بھی هم ممبرس تھے - وہ ایک اچھے ورکر تھے - ان تمام حیثیتوں میں میں نے انکے کام کو قریب سے دیکھا ھے - میں اپنی اور اپنی پارٹی کی جانب سے تعزیت پیش کرتا ھوں اور انکے اقربا کے غم میں اپنے آپ کو برابر کا شریک محسوس کرتا ھوں -

శ్రీ ఎం. భూతరాజారావు (మడకసిర) :—అధ్యక్షా, రామారావుగారు నాకు పన్నెండేళ్ల నుంచీ తెలుసును. నేను ఉద్యోగంలో వున్నప్పుడు కూడా, డైరెక్టర్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్‌గాను డైరెక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్‌గాను వున్నప్పుడు, పాపం చాలామంది పేదవాళ్లను, హరిజనులను తీసుకొని నా దగ్గరికి వచ్చేవారు. ఇంతకు ముందు మాట్లాడిన వారు చెప్పినట్లుగా పేద వాళ్లంటే ఆయనకు చాలా జాలి. ఎప్పుడూ ఏ పని చేయాలన్నా వెంటనే తయారై వచ్చేసేవారు. సర్టిఫికేట్ల విషయంలో, వారు చెప్పినట్లుగా, చాలా ఫ్రీగా ఏ మాత్రం జంకూ, అనుమానం లేకుండా యిచ్చేసే వారు. అది అట్లా వుండగా ఆయన చేసినటువంటి గొప్ప పని ఏమిటంటే లక్ష్మీనగర్ కాలనీ అనేటటువంటి హరిజన కాలనీని ఏర్పాటు చేసి అభివృద్ధి చేశారు. అందులోనే ఆయన వుండేవారు. లక్ష్మీనగర్ హరిజన కాలనీ అనేది ఎంత బాగా వుంటుందంటే బహుశా ఇండియాలో అటువంటి కాలనీ యింకొకటి లేదేమో ననిపిస్తుంది. అదీ వారు చేసిన గొప్ప కృషి. తరువాత వారు లెదర్ బోర్డు అధ్యక్షులుగా వుండినారు. అందులో వుండి చాలావరకు పనులు చేశారు. ప్రస్తుతం వారు వెళ్లిపోయారు. వారి కుటుంబం చాలా దైన్యావస్థలో వుంది. పాపం అంతా ఆయనకు ఆడపిల్లలే. వాళ్లు ఎట్లా జీవిస్తారో తెలియదు. అటువంటి వారికి గవర్నమెంటు కాని, ప్రజలు కాని ఏదైనా చేస్తే బాగుంటుందేమో ననిపిస్తూ వున్నది. నిజం చెప్పాలంటే ముఖ్యంగా ఈ విధంగా యింత కృషి చేసిన వారు హరిజనులలో, ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో ఇటువంటివారు యింక లేరేమో ననిపిస్తుంది. ఇటువంటివారు పోయినందుకు మా హరిజనులకందరికీ చాలా దుఃఖముగా నున్నది. మా హరిజనులందరి తరఫునా నా సానుభూతిని వెల్లడిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరుగాకయని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

శ్రీ కె. మునుస్వామి :—అధ్యక్షా, రామారావుగారి మరణంవల్ల తీరనిలోటు కలిగినది. ఈ శాసనసభ ప్రారంభించిన రోజులలో హైదరాబాదులో హరిజన శాసన సభ్యులకందరికీ కూడా ఇక్కడ వున్నటువంటి హరిజన ఎంప్లాయీస్ ఎసోసియేషన్ వారు అంతా కూడా కలిసి స్వాగతం యిచ్చారు. ఆ రోజునుంచీ నాకు వారితో సన్నిహితత్వం ఏర్పడింది. వారు అజానుబాహువు, నిరాడంబరుడు, ఆయన

[illegible] గలగచేయాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి యింతి [illegible] తెలుపుకుంటున్నాను.

న్యాయశాఖ మంత్రి (శ్రీ [illegible]): శ్రీ ముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానముతో నేనేకీభవిస్తూ శ్రీ రామారావుగారి గురించి ఒకటి రెండు మాటలు చెప్పదలచుకున్నాను. శ్రీ రామారావుగారు [illegible] వారియొక్క జీవిత విశేషాలనుబట్టి గ్రహిస్తే వారు చాలా ఉత్తమోత్తములైనవారని, వారి జీవితమంతాకూడా ప్రజాహిత కార్యకలాపాలలోగడిపి జీవితాన్ని ధన్యం చేసుకున్నారు. అని చెప్పడంలో ఏ విధమైనటువంటి అతిశయోక్తి లేదని మనవిచేస్తున్నాను. వారు కేవలం ఒక దీనజనోద్ధరణ కార్యక్రమం చేపట్టడం కాకుండా [illegible]లో వుండే ఇతరత్రా సంస్కరణల గురించి కూడా వారికి ఆసక్తి మెండు. వారు ఈ ప్రాంతంలోనే అనేకమైనటువంటి అంతర్వర్ణ వివాహాలను జరిపించడంలో వారు మా రాజమహేంద్రవరంలో పుట్టినటువంటి శ్రీ వీరేశలింగం పంతులుగారు ఏ విధంగానయితే బాలవితంతువుల పునర్వివాహములు చేయాలనే సంస్కరణను ప్రవేశపెట్టినటువంటి మహామహులలో అదే విధంగా, వారు అగ్రగాములనిపించుకున్నారు. వారు అనేక అంతర్వర్ణ వివాహాలను చేశారు. [illegible] ఇప్పుడు ఈ స్టేట్‌లో మంత్రిగానున్నటువంటి గౌరవనీయులయిన శ్రీ రామస్వామిగారి శిష్యులుగా వారు వుండేవారు. ఆధ్యాత్మిక చింతనలోకూడా వారికి ఎంతో ఆసక్తి వుంది. సంఘ సంస్కర్తగా, ప్రజాసేవకుడుగా, ప్రజాప్రతినిధిగా, ఎంతో అనుభవం సంపాదించినటువంటి శాసనసభ్యుడిగా వారు మన దేశానికి అపారమైనటువంటి సేవ చేశారు. ఈ సందర్భంలో వారిని పోగొట్టుకోవడం అనేది దేశానికి కొరత అని చెప్పడం, మన సభకు తీరనటువంటి లోటు కాగలదని చెప్పడంలో అతిశయోక్తిమిలేదు. చర్మకారుల [illegible] గురించి వారు [illegible] కృషి చేశారు. చర్మకారులకు సంబంధించిన లెదర్ [illegible] అధ్యక్ష పదవిని కూడా

వహిస్తూ మొట్టమొదటి రోజులలోనే ఆ సంస్థకు సంబంధించినటువంటి కార్యకలాపాలను కూడా చక్కగా తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేశారనే చెప్పాలి. అదే విధంగా హరిజనులందరిని సమీకరించడంలో, depressed classes league ను సమీకరించడంలో, కొందరు నాయకులు జగజీవన్‌రాం మొదలగువారి మన్ననలను పొందడంలో వారు చాలా కృషి చేసినారు అని చెప్పాలి. అటువంటి మహామహులు పోయారు. వారు పోయేటప్పటికి, ఉన్నటువంటి కుటుంబ పరిస్థితులు, ఒకరిద్దరు గౌరవసభ్యులు చెప్పినట్లుగా తమరుకూడా చూశారు. ఆధునిక దేశాలలో రాజకీయంలో కేవలం ప్రజాసేవలోనే జీవితము గడిపినవారు పోయినట్లయితే. వారి కుటుంబానికి political pensions యిచ్చే system ఉన్నది. కాని మనదేశం దారిద్ర్య దేశం, చాలా పేద దేశం. దానికితోడు, ఎంతో ఆవశ్యకత ఉన్నప్పటికీ. యివ్వగలమా లేదా అనే విషయము అటు ఉంచి, శ్రీ రామారావుగారికి అటువంటి గౌరవము యివ్వగలిగితే, అది వారి కుటుంబానికి చాలా మంచిదేమోనని నేను అనుకుంటున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తున్నాను.

సాంఘిక సంక్షేమ మంత్రి (శ్రీ ఎ. రామస్వామి) :—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను.

రామారావుగారిని నేను బలత్కారంగా రాజకీయాలలో దించాను. ఇప్పుడు లక్ష్మీనగర్ అనేటటువంటి దానికి పూర్వము చక్లిపుర అనేటటువంటివారు. Tamil లో పరయా అంటే ఎట్లనో చక్లి అంటేకూడా మాదిగవాడు అని. ఆ చక్లి అనేటటువంటి పేరు ఆ గ్రామానికి ఉండేది. అప్పుడు రామారావుగారిని ఉద్యోగములో నుంచి మాన్పించి నాయనా నీవు ఈ గ్రామానికి సేవచేయవలసియున్నదని వారిని ప్రోత్సహించినప్పుడు. ఈ చక్లిపుర అనే పేరు బాగుండదని చక్రిపుర అని దానికి పేరు పెట్టారు. అటు తరువాత దేశకాల పరిస్థితులననుసరించి లక్ష్మీపుర అని వచ్చింది అంటె నేను చెప్పడం ఏమిటంటె, ఆనాటినుంచికూడా, ఆయన దగ్గరకు వచ్చినవారికి, సర్టిఫికెట్టు విషయంలో, ఎవరికి లేదనకుండా, చాలా ఉదార భావముతో certificates అన్నీ సంతకం చేసేవారు. నేను వారిని objection చేసినాను. ఇందులో హరిజనులకే మోసము జరుగుతుందని, ఆ విధంగా చేయకు అని. ఆ విధంగా అన్నాకూడా వారు చేసేవారు. ఇప్పుడు మా అమ్మాయి ఈశ్వరీబాయిగారు చెప్పినట్లు ఈ విషయంలో సాధారణంగా విసుగు చెందుతారు. కాని ఆతను విసుగు లేకుండా signature చేసేవారు, బొలారం, హైదరాబాద్, సికింద్రాబాద్ అన్ని చోట్ల నుండి కూడా వారికొరకు వచ్చేవారు, అంటే నేను ఇప్పుడు ముఖ్యంగా చెప్పడం ఏమిటంటే, ఈనాడు హరిజనుడు ఏమిచేసినా తన్నుతాను గుర్తు ఎరుగకుండా చేస్తూ ఉంటాడు. అతను ఒక పాత మోటర్‌బైక్ కొన్నాడు. అది యిప్పుడు under repair పడి పోయింది. అది ఏమిటికి పనికిరాని పరిస్థితిలో ఉన్నది. మనము ఈ విధంగా సానుభూతి తెలపడం ఒక వాడుకగా ఉన్నది. కాని నా ప్రార్థన ఏమిటంటే M. L. As కు కాని, మంత్రివర్గానికిగాని, ప్రజలకుగాని ఈ విధంగా సానుభూతి చూపినంతమాత్రాన మానవ కళ్యాణం జరగదు, ముఖ్యంగా హరిజనుల విషయంలో. నేను ఆనాడు ఉండి చూచినాను, మరికొందరుకూడా చూచినారు. నేను వెంబడే ఉన్నాను ఆయన

మరణించిన దినం. ఆ సమయం నేను hospital కు వెళ్ళాను. వ్యక్తి చాలా దీనస్థితిలో వున్నాడు. భార్యాబిడ్డలు దగ్గరనే వుండినారు. ఆ ప్రాణముపోయే సమయంలో అతడు నన్ను చూచి దగ్గరకు పిలిచి నమస్కారం చేసినాడు. ప్రాణము పోయేవరకు నేను అక్కడనే వుండినాను హాస్పిటలులో. కాని అతని యొక్క పరిస్థితి చూస్తే, అతనికి అయిదుగురు బిడ్డలు. వాళ్ళు schools లో చదువుతున్నారు. ఉన్నదంతా అమ్మినాకూడా వారికి వృద్ధి, చదువు జరిగేది కష్టంగా వున్నది. అటువంటి పరిస్థితిలో వున్నాడు. మరి ఈ హరిజనులు, వారితోపాటు నేను అనేక తడవలు. ఉత్సాహంలో ముందుకు పోతాము. మా స్థితి మేము ఎరుగము ఆ విధంగా ఆయన జీవితము గడిచిపోయింది. ఇప్పుడు ఆ ఆడబిడ్డలను చూస్తే, వాళ్ళు కంటికి నీరు పెట్టుకుంటున్నారు. ఇప్పుడు వారికి ఉన్న పరిస్థితులలో నేను అందరికి చేతులుజోడించి ప్రార్థించునది ఏమంటే ఆ ఆడబిడ్డలను పోషించుమని. అదే నా ప్రార్థన. మంత్రివర్యులు గాని, ప్రజలుగాని, శాసనసభ్యులుగాని, అందరూ ఆ స్త్రీలను పోషించవలసినదని ప్రభుత్వమును అందరిని ప్రార్థిస్తూ, వారికి నేను ఏమి సానుభూతి చెప్పాలో...... నేను చెప్పలేను ... వారిని పరమాత్ముడు రక్షించుగాకయని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కె. సోమేశ్వరరావు (నిడుమోలు): అధ్యక్షా, సభానాయకులు తరఫున రెవిన్యూమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంతో ఏకీభవిస్తున్నాను. శ్రీ స్వర్గీయులైన శ్రీ రామారావు చాలా వెనుకబడిన కుటుంబంలో, హరిజన కుటుంబంలో జన్మించారు, మొదట వారు మిలటరీ ఆఫీసరుగా పనిచేసి, తరువాత వెనుకబడిన ప్రాంత జనంలో తాను కార్యకర్తగా ఉండి వెనుకబడిన వర్గాలవారికి ఎంతో సేవ చేశారన్నది వారు చేసిన కార్యక్రమములను చూస్తే తెలుస్తుంది. ఆంధ్ర ప్రాంతంనుండిగాని ఏ ప్రాంతంనుండిగాని వచ్చిన హరిజనుల యొక్క వెనుకబడినవారియొక్క సమస్యలను తెలుసుకొని వారి అవసరాలనుబట్టి తగినటువంటి సహాయం చేసి ఆయొక్క కార్యక్రమం కొనసాగించటానికి ఆంధ్రదేశం నలుమూలలా రామారావుగారు తిరిగి అనేకచోట్ల చర్మకార సంఘాలు ఏర్పాటుచేసి అనేక అసోసియేషన్స్ సంఘాలు స్థాపించారు. 62 నుండి వారు నాకు తెలుసు. అప్పుడు వారు ఆంధ్ర ప్రాంతానికి రావటం, అక్కడ మేముండటమూ కూర్చుని సమావేశము కావటము జరుగుతూ ఉండేది. అపుడు వారు లెజిస్లేచర్ ఉపాధ్యక్షులుగాను, 67 సెప్టెంబరు నుండి వారు అధ్యక్షులుగాను, నేను ఉపాధ్యక్షులుగాను ఉండే అవకాశం కలిగింది. అన్ని ప్రాంతాల ప్రజలువచ్చి-నాకు అది కావాలి ఇదికావాలి అని కోరినప్పుడు-వారు ఎంతో ఓర్పుతో వారిని సమన్వయపరుస్తూ, ప్రజాసేవ చేస్తువుండేవారు. మీరు యెక్కడ ఉంటారని అడిగితే-ఎప్పుడూ తాజ్‌మహల్ హోటల్‌లో ఉండేవారు. వారు ఎంతో ప్రజలకు సేవ చేశారు. ఆయన చనిపోయేనాటికి ఆయన ఆర్థిక స్థితి ఎట్లు ఉన్నదంటే— ఆయన చనిపోయినతర్వాత ఆయన అంతిమ కార్యక్రమాలు జరపటానికి ప్రక్కన ఉన్న మాలాంటి మిత్రులు సహాయపడవలసిన పరిస్థితిలో వారు కాలాన్ని విడిచిపోవటం జరిగింది. ఆయన క్రిందటి అసెంబ్లీ సమావేశాలకు నాలుగురోజులు అటెండ్ అయినారు. వారు అపుడు అనారోగ్యంగా ఉండగా, హాస్పటల్‌లో చేరితే బాగుంటుందని మిత్రులు చెప్పటం, వారు హాస్పిటల్‌లో చేరటం జరిగింది. తర్వాత మేము హాస్పటల్‌కు వెళ్ళి చూచినప్పుడు వారు నాలుగు రోజులలో బయటకు వస్తామని చెప్పటం జరిగింది. వారి అకాల మరణము వెనుకబడిన వర్గాలవారికి తీరని లోటని

మనవిచేస్తున్నాను. వారివిధంగా నిస్వార్థ ప్రజాసేవచేసే కార్యకర్తలు యెక్కువమంది ఉండలని మనం భావించవలసి ఉంటుంది. వారి ఆత్మకు శాంతి కలుగుగాకయని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి నా సానుభూతి తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ టి. నాగేశ్వరరావు (మంగళగిరి):— అధ్యక్షా, కీర్తిశేషులు శ్రీ రామారావు గారిని నేను స్వయంగా దాదాపు 15 సంవత్సరాలనుండి ఎరుగుదును. నేను హరిజన గిరిజన ప్రాంతీయ కమీషన్‌లో ఉన్నప్పుడు మొట్టమొదటిసారి ఆయన కట్టించిన కాలనీస్ చూడటం తటస్థించింది. నేను చాలా కాలనీస్ చూశానుగాని—ఆయన కట్టించిన ఆదర్శప్రాయమైన కాలనీ చూసినపుడు చాలా సంతోషంవేసింది. హరిజనులకు గృహ నిర్మాణ వసతి కలిగించిన మహోపకారి ఆయన. ఆయనది మంచి పర్సనాలిటి. మిలటరీ పర్సనాలిటి.

ఆయన తాజమహల్ హోటల్‌దగ్గర ఎపుడూ కలుస్తు ఉండేవారని మిత్రులు సెలవిచ్చారు. ఆ హోటల్‌కు వచ్చినవారిలో సగంమంది వారిని కలవటానికి వచ్చినవారే. పీడితప్రజాపీఠానికి, వెనుకబడిన వర్గాలకు ఆయన చేసిన సేవ ఇంతింతకాదు. వారికి మనం నిజమైన ఆత్మశాంతి కలిగించాలంటె, వారు చేసిన కృషిని మనం సాగించవలసి ఉంటుంది. ఇళ్లు వాకిళ్లు లేనివారికి గృహవసతి కల్పించారు. ఆయన మహోపకారి అట్టివారిని మనం ఎన్నడూ మరువలేము. నా తరపున వెనుకబడిన వర్గాలవారి తరపున వారి అకాల మరణానికి చింతిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ—మనం కేవలం వాగ్రూపమైనటువంటి సానుభూతియేకాకుండా, వారి కుటుంబానికి యేదైనా తోడ్పడవలసిన ఆగత్యం ఉన్నదని తెలియజేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సానుభూతి తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ ఇ. వాడపల్లి (తాళ్లరేవు):—అధ్యక్షా, కాలచక్రం — జన్మ, మరణము— ఇది సహజంగా జరుగుతూ ఉంటుంది. దీనిని అరికట్టటం అన్నది ఎవరికి సాధ్యం కాని విషయము. రామారావుగారితో నాకు పరిచయము ఢిల్లీలో శ్రీ ముత్యాలరావు గారి ఇంటివద్ద జరిగింది. అప్పటినుండి ఎప్పుడూ—అసెంబ్లీకి వచ్చినా, అసెంబ్లీ బయట కలిసినపుడు—చాలా సంతోషముగా, ఆప్యాయతగా పలకరిస్తూ ఉండేవారు. వారు చేసిన సేవ గురించి అరిగె రామస్వామిగారు చాలా విషయాలు చెప్పారు రామారావుగారి కుటుంబ పరిస్థితి—చెబుతూ, వారికి జీవనోపాధి జరగటం చాలా కష్టంగా ఉంటుందని, మనమంతా సహాయం చేయాలని శ్రీ అరిగె రామస్వామిగారు చెప్పారు. వారి మాట పురస్కరించుకొని రామారావుగారి కుటుంబానికి అసెంబ్లీలో, నాకు వచ్చే జీతం 350 లో ప్రతి నెలా ఒక నూరు రూపాయలు—నేను అసెంబ్లీలో ఉండినన్ని రోజులు పంపిస్తానని మనవిచేస్తున్నాను. నేను అరిగె రామస్వామిగారి వెంబడిపోయి రామారావుగారి కుటుంబంవారితో యీ విషయం తెలియజేస్తాను. ప్రజాసేవ చేసినటువంటి రామారావుగారు మన అసెంబ్లీ నుండి తొలగిపోయారంటే— చాలా విచారకరమైన విషయము. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని నేను భగవంతుని ప్రార్థిస్తున్నాను. మనమందరం కలిసి సానుభూతితో మన శక్తి ఉన్నంతవరకు వారి కుటుంబానికి సహాయం చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ కె. యస్. నారాయణ:—అధ్యక్షా, కీర్తిశేషులైన శ్రీ రామారావుగారు ఒక పాపులర్ హరిజన లీడర్ ఆయన చాలా రంగాల్లో సేవ చేసినారు. హైదరాబాద్,

సికింద్రాబాద్ జంటనగరాల ప్రజా జీవితంలో ఆయన మరణంవల్ల తీరని లోటు ఏర్పడింది. ఆయన చనిపోయిన రోజు ఆ హాస్పిటల్ నుంచి ప్రొసెషన్‌కు వచ్చిన వేలాది జనాన్ని చూస్తే-ఎంతమంది ప్రజల హృదయాల్లో అతడిపట్ల అభిమానం కలిగి ఉన్నారో విదితం అవుతుంది. ఆయన హరిజనులకు [illegible]. ఇంటర్‌కేస్ట్ మేరేజస్ చేయించటం, లెదర్‌బోర్డు వైస్‌చైర్మన్‌గా ఉండి ప్రజలకు సేవచేయటం జరిగింది. హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీలో కార్యదర్శిగా చాలాకాలం పని చేశారు. హరిజన వ్యక్తిగా ఉండి, పేదవాడుగా ఉండి, నాలుగు ఎన్నికలలో గెలిచి రావటం అంటే-ఆ మనిషియొక్క సిన్సియారిటీ, కార్యదక్షత, ప్రజలలో ఆయనపట్ల ఉన్న భక్తి, గౌరవము మనకు తెలుస్తాయి. ఆయన చాలా నిస్వార్థుడు, నిరాడంబర జీవి, చాలా పేదవాడు, ఇంతకాలం ఎం. ఎల్. ఏ గా ఉండికూడా ఆయన తన కుటుంబం విషయం ఆలోచించలేదు. చాలా పేదగా ఆయన కుటుంబం ఉన్నమాట నిజము. అటువంటి కార్యకర్త, కాంగ్రెస్ నాయకుడు మరణించటం చాలా తీరని లోటుగా మేము భావిస్తున్నాము. ఆయన పేద ప్రజలకోసం అన్ని వేళలా అందుబాటులో ఉన్న వ్యక్తి. అటువంటి వారు ఉండటం చాలా అరుదు. ఒక సమయమని, ఒక వేళ అని కాకుండా-దినమంతా, 24 గంటలూ ఆయన దగ్గరకు పోయిన మనిషికి లేదనకుండా సహాయం చేసేవారు; అటువంటి వారు ఉండటం చాలా అరుదు. ఆయనపట్ల ప్రేమ, అభిమానం చూపించే వారు ఒక్క హరిజనులే కాదు; సమాజంలో ఉన్న అన్ని వర్గాల వారు ఆయనపట్ల అభిమానంతో ఉండేవారు. అది ఆ వ్యక్తియొక్క విశేషమని మనవిచేస్తున్నాను. ఈ సంతాప తీర్మానంతో నేను ఏకీభవిస్తున్నాను.

శ్రీ జి. సంజీవరెడ్డి (సిర్‌పూరు) : అధ్యక్షా, సభానాయకుని తరపున శ్రీ వల్లూరి బసవరాజుగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. నాకు ఒక విషయం జ్ఞాపకం వస్తున్నది. రామారావుగారు ప్రథమసారి ఎన్నికైనప్పుడు-ఖమ్మం జిల్లా వచ్చినపుడు-మీరు వల్లూరి రామారావుగారుకదా, మీకు వల్లూరి బసవరాజుగారు ఏమవుతారని అడగగా - వారు బ్రాహ్మణులు, మేము హరిజనులము; ఎప్పుడో ఒకప్పుడు మాకూ వారికి ఏమైనా అనుబంధాలు, సంబంధాలు ఉన్నాయేమో-అని నవ్వుతూ అన్నారు. ఈనాడు యీ సభలో వల్లూరి రామారావుగారి మరణానికి సంతాప తీర్మానాన్ని వల్లూరి బసవరాజుగారు ప్రవేశపెట్టారంటే-నిజంగా ఏదైనా ఋణానుబంధం ఉన్నదేమోనని జ్ఞాపకం వస్తున్నది. వారు నాలుగు దఫాలు శాసన సభకు ఎన్నికై వచ్చారు. వారెప్పుడూ శాసనసభలో హరిజనుల సమస్యలమీద చర్చిస్తూ ఉండేవారు. వారికి ఒకటే కోరిక ఉండేది. చర్మకారులకు ఏ విధంగా వృత్తి సహాయం చేయాలి ? వారికి ఏ విధంగా జీవనోపాధి కల్పించాలి ? వారికి భూమి వృత్తి దొరకదు; వారిని బాగుచేయాలంటే, వారి వృత్తిని అభివృద్ధి చేయాలి-అని ఆలోచించి అందుకు వారు ఎప్పుడూ తహతహలాడేవారు. చర్మకార సంఘానికి ఆయన అధ్యక్షులు అయినందుకు చర్మకారులందరు సంతోషించారు. కాని పట్టుమని పది మాసాలు ఆయన ఆ పదవిలో ఉండకముందే ఆయన మరణించటంవల్ల ఆంధ్రదేశం లోని చర్మకారులంతా చాలా దుఃఖంలో మునిగిపోయారు. ఆయన మరణించిన రోజున అంత్యక్రియలకు స్మశానానికి వచ్చిన జనాన్ని చూస్తే, వారు ప్రజలకు చేసిన సేవే దానికి తార్కాణము. వారు నాలుగు దఫాలు శాసనసభ్యుడుగా ఎన్నికైనా-వారు

స్థిర నివాసము ఏర్పాటు చేసుకోలేకపోయారు. ఆయన ఉన్న వాడలో వారు అందరికి ఇళ్లు కట్టించి పెట్టారుగాని, ఆయనకు స్వంతంగా ఇల్లు లేకపోయింది. ఆ ఇంటికి కట్టవలసిన ఇన్‌స్టాల్‌మెంట్ కూడ కట్టలేని పరిస్థితి ఉంది. ఆయన తన బిడ్డలకు తగిన విద్యాబుద్ధులు నేర్పించకముందే, వారి బిడ్డల వివాహము చూడకముందే, వారి అవసరాలు పూర్తి చేయలేకముందే వారు మరణించటం చాలా విచారకరము. వారి కుటుంబం చాలా దుఃఖసాగరంలో మునిగిపోయింది. కాబట్టి వారి కుటుంబానికి శ్రీ అరిగె రామస్వామిగారు చెప్పినట్లుగా, సభానాయకులైన పెద్దలు, శాసన సభ్యులు కూడ తోచినరీతిగా సహాయంచేసి ఆ కుటుంబానికి తమ సానుభూతిని అందజేస్తారని మనవిచేస్తూ, అలా చేసినట్లయితే పరలోకంలోకూడ రామారావుగారు ప్రశాంతంగా ఉండగలరని ఆశిస్తూ నేను శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం) :— అధ్యక్షా, శ్రీ రామారావుగారి అకాల మరణానికి ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నటువంటి హరిజనులు యావన్మంది చాల విచారముతో దుఃఖముతో నిండుకొని ఉన్నారు. వారియొక్క సమృతికి సంతాప తీర్మానం పూజ్యులు రెవెన్యూ మంత్రిగారు ప్రతిపాదించారు. అనుభవనీయులైన శాసన సభ్యులంతా మంచి సూచనలు యిచ్చారు. వారు నాలుగు దఫాలు శాసన సభ్యులుగా elect అవడమే కాకుండా ఆంధ్ర దేశానికి హరిజనులకే కాకుండా తదితర కులాలకుకూడ ఎంతో సేవ చేసిన వ్యక్తి. అలాంటివారు ఈ దినం మన శాసన సభలో లేరు. వారియొక్క మరణానికి సంతాప తీర్మానం జరుగుతున్నది. వారి కుటుంబానికి సానుభూతి తెలిపే ప్రభుత్వ తీర్మానాన్ని బలపరుస్తున్నాను. వారియొక్క ఆశయాలు నెరవేర్చడానికి ప్రభుత్వమే వారిని చర్మకార బోర్డు ప్రెసిడెంటుగా చేశారు. చర్మకార బోర్డు అభివృద్ధికి ఈ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నది. అది చాలదు. ఆయనయొక్క ఆశయాలు నెరవేరడానికి కనీసం కోటి రూపాయలైనా ఆ బోర్డుకు యిచ్చి, ఆ బోర్డును దిగ్విజయంగా నడిపించి ఆ చర్మకార వృత్తిని అభివృద్ధి చేస్తే వారి ఆత్మకు శాంతి కలిగినట్లుగా ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం దీని విషయంలో మంచి శ్రద్ధ తీసుకొని వారియొక్క ఆశయాలను నెరవేర్చడానికి పూనుకోవాలని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబానికి నా శక్తి కొలది సహాయం చేయడానికి, 116 రూపాయలు యిచ్చుకోడానికి తమ ఎదుట మనస్ఫూర్తిగా వాగ్దానం చేయుచున్నాను. వారి ఆత్మ శాంతికి హరిజనుల అందరి తరఫున హృదయపూర్వకంగా ప్రార్థిస్తూ, వారి ఆత్మకు శాంతి కలగవలెనని వారి కుటుంబానికి శాంతికలగవలెనని ప్రార్థిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

Mrs Godfrey (Nominated Anglo-Indian) :—Mr. Speaker, Sir, on behalf of all the Christians of Andhra Pradesh, I offer my heartfelt condolences to the bereaved family of Mr. Rama Rao, and pray that God may give eternal rest to his soul and comfort and relief to the bereaved family. I would also suggest that we think of certain plans and methods of helping the family, as proposed by our Minister Mr. Arige Ramaswamy.

శ్రీ ఎమ్. వెంకటనారాయణ :— అధ్యక్షా, ఇప్పుడు రెవెన్యూశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. శ్రీ రామారావుగారు శాసన సభ్యులు కాకముందే కొంత పరిచయం ఉండేదిగాని శాసనసభ్యులు అయిన తరువాత ఎక్కువ అయింది.

అందువల్లనే కాకుండా, ఏలూరు పట్టణంలో చర్మకార సంఘాలు ఎక్కువ ఉండడంవల్ల Leather Board అధ్యక్షుడుగా ఆయన చాలా కాలం రావడంవల్ల అక్కడ ఉండేటటువంటి కార్యకర్తలతోపాటు చేసుకుని వారితోపాటు వ్యవహరించడం జరగడంవల్ల, వారియొక్క మంచిచెడలు [illegible], సంపదలు అన్నీకూడ చాల ప్రశంసనీయమని చెప్పడానికి ఏమీ సందేహం లేదు. ఇప్పుడు చెప్పినటువంటి వ్యక్తులు చాలమంది ఏకగ్రీవంగా ఒకటే చెప్పారు. వారు చనిపోయిన సమయంలో చందాలు ఎత్తవలసిన దుస్థితి వచ్చింది. దాదాపు 10 సంవత్సరాలు శాసనసభ్యుడిగా ఉండి, అనేకమైన సంస్థలకు అధ్యక్షుడుగా ఉండి, [illegible] ఉండి, కాంగ్రెసు కార్యకర్తగా ఉండి ఏమీ సంపాదించుకోకుండా, [illegible] చందాలు వసూలు చేసి దహన సంస్కారం చేయవలసిన పరిస్థితులు వచ్చినాయి అంటే ప్రతి శాసనసభ్యుడు దుఃఖించవలసిన విషయం. అందుకనే యిదివరకే ఈ శాసనసభలో ఉన్న రామస్వామిగారు సూచనప్రాయంగా చెప్పారు [illegible] చెప్పారు. ఆ విధంగా చనిపోయినటువంటి శాసనసభ్యుడు. అటువంటి కాంగ్రెసు [illegible] వచ్చిపోయినప్పటికీ, అటువంటి ఏ విధంగాను ఆస్తిపాస్తులు సంపాదించుకోకుండా చచ్చిపోయినప్పుడు అతను చాల చిత్తశుద్ధిగా తనయొక్క ఉద్యోగ ధర్మాన్ని నిర్వహించాడు అనేదానికి ప్రత్యక్ష నిదర్శనం. అట్లాంటి శాసనసభ్యులకు గౌరవ వృత్తి అనండి, political pension అనండి, పిల్లలకు ఉచితంగా విద్యా సౌకర్యాలు ఆ కుటుంబానికి చేయవలసిన యావత్తు సహాయం ప్రభుత్వం చేయాలనే ఒక నిబంధన పెట్టాలి. తెలుగు మనలో ఒక సామెత ఉన్నది. అమ్మ బ్రతికి ఉండగా గంజిపోయనివారు అమ్మ చనిపోయిన తరువాత కాశీకి వెళ్ళి గోదానం భూదానం చేశారు. [illegible] ఆ సూక్తి జ్ఞాపకం రావడం సహజం. ఇక్కడ ఎంత, ఎన్ని రకాలుగ చెప్పినప్పటికీ, చచ్చిపోయినవారికి సంతాప తీర్మానాలు చేసినంత మాత్రంచేత చాలదు. నిర్మాణాత్మకమైన విధానాలు చేసినట్లయితే. యివ్వాళ రామారావు కావచ్చు రేపు యింకొకడు కావచ్చు, చిత్తశుద్ధిగా బ్రతకడానికి కూడ శాసనసభ్యుడికి గుండె ధైర్యం ఉంటుంది. అందుచేత ప్రభుత్వంవారు ఈ విషయంలో serious గా ఆలోచించి దీనికి తగిన పరిష్కార మార్గం చేయవలసి యున్నది. అట్లాంటి అనాథులైనవారు చిత్తశుద్ధిగల శాసనసభ్యులు చనిపోయినప్పుడు ఆ కుటుంబానికి ఆ పిల్లలకు ఏదైనా శాశ్వతమైన సహాయం చేయడానికి ఏదైనా నిర్మాణాత్మకమైన సాంప్రదాయం ఏర్పాటు చేస్తే బాగా ఉంటుందని ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను. చర్మకార సంఘం అనేక రకాలుగా పాటుపడిన రామారావుగారి యొక్క పవిత్ర ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా. మిత్రులు రామారావుగారు చనిపోవడం చాల విషాదకరమైన విషయం. ఆ సంఘటనలు అన్నీ చెప్పినప్పుడు హృదయం కదిలిపోతుంది. ముఖ్యంగా హరిజనుల విషయంలో జీలస్‌గా వారికి పూర్తి సేవ జరిగితీరాలి అనే పట్టుదల నిజంగా ఆయనదగ్గర నేర్చుకోవలసిన అవసరం. ఇతర మిత్రులు అనేక విషయాలు చెప్పారు. ఆయనకు చాల ప్రేమపాత్రమైనది మనదేశంలో పరిశ్రమగా వెనకబడింది సామాన్య హరిజనులకు ఉపయోగపడేటటువంటిదిగా ఉన్న చర్మకార పరిశ్రమ ఉన్నది. దానిమీద నాయుడమ్మగారిచేత

report వ్రాయించడం. ఆ కమిటీకి వీరు Vice-President కావడం అప్పటినుంచి. నిరంతర కృషి చేయడం జరిగింది. ఆ కృషిలో ప్రధాన భాగంగాఉన్నా Leather Polytechnic ను revive చేసి దానికి ఒక పరిశ్రమగా, యువకులను తయారుచేసి ఉపయోగపడదాలని, రాష్ట్రీ వ్యాపితంగా ఉన్న చర్మకార వృత్తిని సుస్థిరంచేసి యితర దేశాలలో foreign exchange అనుకున్నటువంటి time లో దానిని ఉపయోగ పడదాలని. ఆ విధంగా ఎవరి యింటిదగ్గర వారు ఉపయోగించుకొని బైట పడతారనేది ప్రధానమైనదిగా ఆయన ఆలోచించాడు అని నాకు తెలుసు. అందువల్ల ఆ Polytechnic revive చేయడం, దానికి వారి పేరుపెట్టడం, రెండవది గ్రామసీమలలో ఉన్న చర్మకార వృత్తిని high level లో technic develop చేసి. దానికి కోటి రూపాయలైనా fund యివ్వమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అన్ని గ్రామ పరిశ్రమలలోకి ఎప్పుడూ దెబ్బతినిపోయేది ఆ పరిశ్రమ. అందువల్లనే రామారావుగారు 'దీనిలో యీ యిబ్బందులున్నాయి. వాటినిముందు బాగుచేస్తేతప్ప వారు బయటపడరు' అని చెప్పారు. ఆ విధంగా చేసినప్పుడే. వారికి శాశ్వత స్మారకాన్ని విస్తృతమైన పద్ధతిలో రచించినవారం అవుతామని తెలుపుతూ, యితర మిత్రులతోబాటుగా వారి మరణానికి సంతాపాన్ని వెలిబుచ్చుతూ, వారి కుటుంబానికి నా సానుభూతిని తెలుపుతున్నాను.

Mr. Deputy Speaker : I rise to associate myself fully with the condolence motion and the feelings expressed by various members of the various parties. There can be enough to say about Mr. Rama Rao his social and political work but time only will tell us whether the vaccum caused by his demise could be filled in. Now, there is a vaccum, because he lived for the people; and therefore he was loved by the people. I don't know how that vaccum will be filled in. Any way, we have to console ourselves there is no other alternative and I pray Almighty that peace be restored to his soul and strength restored to his family members.

I request members to stand in their seats for two minutes in memory of the departed soul and

The motion : The question is :

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri V. Rama Rao Member Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members o the bereaved family."

The motion was adopted nem con all members standing.

re : DEMISE OF SRI SANTHAPPA, FORMER MEMBER OF THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Sri V. B. Raju : Sir, on behalf of the Chief Minister I beg to move :

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Santhappa, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Deputy Speaker : Motion moved.

శ్రీ వి. బి. రాజు :— అధ్యక్షా, కీర్తిశేషులైన శాంతప్పగారు 193 వ సంవత్సరంలో తాలూకాబోర్డు సభ్యులు అయినారు. 1931 నుండి 49 వరకు, పదహేను సంవత్సరాలు కాలం వారు జిల్లాబోర్డు సభ్యులుగా కూడా వున్నారు. 1952 నుండి 53 వరకు ఉమ్మడియున్న మద్రాసురాష్ట్రంలో ఎన్నికై మద్రాసు శాసన సభలో సభ్యులుగా వున్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత, వారు 53 నుండి 56 వరకు ఆంధ్ర రాష్ట్ర శాసన సభలో సభ్యులుగా వున్నారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత, 1956 నుండి 62 వరకు వారు శాసన సభ్యులుగా వున్నారు. వారు 8-11-63 న మరణించారు. ప్రభుత్వ పక్షాన, శాసన సభ పక్షాన వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతున్నాను.

శ్రీ టి. లచ్చన్న :— అధ్యక్షా, శాంతప్పగారిని 52వ సంవత్సరపు శాసనసభ ఎన్నికల అనంతరం, వారు శాసనసభ్యులుగా ఎన్నుకోబడిన పిమ్మటనే వారితో నాకు పరిచయభాగ్యం కలిగినది. వారు అందరితోనూ స్నేహితంగా, సద్భావంతో, ఆప్యాయంగా మెలిగిన శాసన సభ్యులలో ఒకరని మనవిచేస్తున్నాను. వారితో నాకు వ్యక్తిగతంగా అంత సన్నిహితమైన పరిచయం లేకపోయినప్పటికీ, శాసన సభ్యులుగా వున్న పరిచయం మాత్రం మరువరాదని చెప్పవలసివుంటుంది. వారు హరిజన సేవా రంగములోకూడా ఎంతో ఉత్సాహంగా వేముల కూర్మయ్యగారితోనైతేనేమి, ఇతర నాయకులతోనైతేనేమి ప్రధాన సహచరులుగా, కార్యకర్తలుగా వుండి పని చేసిన హరిజన నాయకులు, వారి మరణమువలన నిజంగా హరిజనోద్యమానికి, వెనుకబడిన తరగతి ఉద్యమానికి ఎంతో కొరత ఏర్పడినదని తెలుపుతూ నా పక్షాన ప్రతిపక్షము పక్షాన సానుభూతిని అందజేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, శాంతప్పగారి అకాలమరణం పట్ల సభానాయకులు వ్యక్తపరచిన అభిప్రాయాలతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ప్రముఖ ప్రజాసేవకులు, హరిజన సేవకులు అయిన వీరి మరణమువలన సంఘసేవా రంగములోను, రాజకీయ రంగములోను ఎంతో లోటు ఏర్పడినదని విచారముతో తెలుపుతున్నాను. నా పక్షాన, మా పార్టీ పక్షాన సంపూర్ణమైన సానుభూతిని వారి కుటుంబానికి తెలుపుతున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— అధ్యక్షా, దాదాపు పది సంవత్సరాలు శాసన సభ్యులుగావున్న శాంతప్పగారి అకాలమరణమునకు మా పార్టీ తరపున, నా తరపున వారికి జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :— అధ్యక్షా, శ్రీ శాంతప్పగారి మరణంతో ఎంతో లోటు ఏర్పడింది. సంఘసేవా రంగంలో ఒకరొక్కరు యీ మాదిరిగా రాలిపోవడంతో సమాజానికి ఎంతో దెబ్బతలుగుతుందని అనిపిస్తున్నది. వారి మరణంపట్ల సంతాపాన్ని తెలుపు యీ తీర్మానమును మా పార్టీ తరఫున బలపరుస్తున్నాను.

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ఒకప్పుడు శాసన సభ్యులుగావుండిన శ్రీ శాంతప్పగారి మరణమునకు విచారిస్తూ, వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని కోరుతూ, వారి కుటుంబానికి సానుభూతిని మా వైపునుండికూడా వ్యక్తము చేస్తున్నాను

డాక్టర్ టి. యస్. మూర్తి :— అధ్యక్షా; శ్రీ శాంతప్పగారి మరణంపట్ల సంతాపాన్ని తెలుపుటకు ప్రవేశ పెట్టిన యీ తీర్మానాన్ని మా గ్రూపు తరఫున బలపరుస్తున్నాను. వారి మరణానికి సంతాపాన్ని తెలుపుతూ, వారి కుటుంబానికి మా సానుభూతిని తెలియజేస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, శాంతప్పగారు యీనాడు మనకు అంతగా గుర్తు వుండకపోవచ్చుగాని, ఆంధ్ర రాజకీయ జీవితములో హరిజనోద్యమం గాంధీగారు కూడా ప్రారంభించక పూర్వమే, చాలా వెనుకబడివున్న రాయలసీమలో ఊరూరా భజనలతో జనాన్ని పోగుచేసుకొని పాటలు పాడుకుంటూ— మన అసెంబ్లీలో వున్నప్పుడు కూడా పాటలు పాడుతూ. మాట్లాడుతుండేవారు— ఎన్నో కష్టాలుపడి, అవతల అగ్రవర్ణాల వత్తిడి. యివతల వెనుకబడి వున్నవారు ముందుకురావడానికి వెనుకబడివున్న పరిస్థితులలో, సానుభూతి కూడా లేని సమయంలో హరిజనోద్యమాన్ని, అస్పృశ్యతా నివారణోద్యమాన్ని మారుమూల గ్రామాలకు తీసుకుపోయి మహత్తరమైన సేవచేసిన మహావీరులలో ఆయనొకరు అని చెప్పక తప్పదు. ఆ తరువాత గాంధీ గారి ఉద్యమం వచ్చింది. దానిలో పాల్గొని, అనంతపురం జిల్లాలోనే గాక, ఆంధ్ర రాష్ట్రం మొత్తంమీద హరిజనోద్యమానికి సంబంధించి, అంటరానితనాన్ని రూపుమాపడానికి ఎన్నో కష్టాలుపడి సేవ చేశారాయన. వారు పోయినారంటే నిజంగా, చాల బాధ కలిగింది. ఆ రోజున ఆయన ఎన్నో యిబ్బందులను, ఎన్నో కష్టాలను ఎదుర్కొని నిలబడ్డారు. భారతదేశంలో యీ అస్పృశ్యతా నివారణోద్యమానికి పునాదులుగా, మూల స్థంభాలుగా వుండి నడిపినవారు వారు పోవడం చాలా విచారకరమైన విషయం. అయితే వారు జీవితమంతా దేనికొరకు కృషిచేశారో దానిని మనం ముందుకు తీసుకుపోయినప్పుడే, యీ అస్పృశ్యతానివారణ పూర్తిగా మటుమాయం అయ్యేందుకు ప్రయత్నం చేసినప్పుడే, దీనజనోద్ధరణ జరిగినప్పుడే వారికి నిజంగా మనశ్శాంతి కలుగుతుంది. ఆ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవడానికి కృతనిశ్చయులమై పూనుకోవాలని చెబుతూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య :— అధ్యక్షా, శాంతప్పగారు నేను 22 నుండి 62 వరకూ సహచరులుగా వున్నాం శాసనసభలో. ఆయన నిరాడంబరమైన ఉత్తమ ప్రజా సేవకుడు. ప్రధానంగా హరిజనోద్ధరణ కొరకు, హరిజనులతోబాటుగా అన్ని విధాలా వెనుకబడిన పేద ప్రజల ఉద్ధరణ కొరకు ఆయన కంకణం కట్టుకొని కృషి చేసినవారు, అయితే, ఆయన అభివృద్ధి చెందిన డెల్టా ప్రాంతాలనుంచి కాకుండా,

అనంతపురం జిల్లా, ఆ [illegible] ప్రాంతంను చివారు [illegible] [illegible]. తనతర [illegible] [illegible] కార్యకర్తగా [illegible] ఎంతో సేవ చేశారు. [illegible] రుణపడివున్నారు. అయితే, చాలా [illegible] నా తరఫున [illegible] గారి [illegible] మన [illegible] మంత్రిగారు [illegible] [illegible]

శ్రీ కె. సి. త్రి రంగయ్య (సింగనమల) : అధ్యక్షా, [illegible] గారు మా అనంతపురం జిల్లావాసులు, చాలా పెద్దలు, [illegible]. వారు [illegible] మాకు పరిచయంగా వుండేవారు. [illegible] కొన్ని [illegible] రాజకీయంగాను, [illegible] [illegible] [illegible] [illegible] జిల్లాకు [illegible] [illegible] వారి ఆత్మకు శాంతి [illegible], వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ బి. సూర్యనారాయణ (పాయకరావుపేట) : —అధ్యక్షా, శాంతప్పగారు 52 లో మద్రాసు శాసనసభలో వుండే లగాయతు నాకు పరిచయస్తులు అయినారు. హరిజనాభ్యుదయం కొరకై తనేకు, చేనేత సహకార సంఘాలేగాక అనేక రంగాలలో ముసలివారైనప్పటికి, ఆయన ఎంతో ముందుకుపోయి పని చేశారు. ఎప్పుడు చూసినా బీద ప్రజల వెనుక వుండేవారు. ఇరువైనాలుగు గంటలూ హరిజనాభ్యుదయం కొరకు కృషి చేస్తూనే వుండేవారు. అటువంటివారు మరణించడం చాలా విచారకరం. వారు మరి కొన్నాళ్లువుండి మాబోటి వారికి సలహాలు యిస్తూవుంటే బాగుండేదని ఆశించాను. ఎప్పటికైనా మానవుడు చనిపోవలసిందే. భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలుగజేయవలసినదిగా మన విధానసభ తరఫున ప్రార్థిస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. గున్నయ్య : — అధ్యక్షా, శాంతప్పగారు మద్రాసు శాసనసభలోను, యిక్కడ కూడా కొన్నాళ్లు సభ్యులుగా వున్నారు. వారితో మాకు ఎక్కువ పరిచయం వున్నది. వారు అన్ని రంగాలలోను, అన్ని కులాలవారికీ ఎంతో సేవ చేశారు. వారు కూడా శాసనసభకు 52 నుండి 58 వరకు ఎలెక్ట్ అయ్యారు. వారియొక్క కుటుంబ పరిస్థితులు కూడా చాలా అధ్వాన్నంగా వున్నవి. ఇలాంటి సందర్భంలో — యిప్పుడే మన గౌరవసభ్యులు మాలే వెంకటనారాయణగారు ఒక సూచన చేశారు — శాసనసభ్యులు మరణించినప్పుడు సానుభూతి తీర్మానముతోబాటుగా వారి కుటుంబ పరిస్థితులను గమనించి, వారి పిల్లలకు విద్యా సౌకర్యం కల్పించడం, వారి కుటుంబ గౌరవాన్ని కాపాడడానికిగాను ప్రభుత్వం బాధ్యత తీసుకోవలసి వుందని వారు తమ ద్వారా ప్రభుత్వానికి మనవిజేశారు. అదేవిధంగా ఒక శాసనసభ్యుడు చాలా ఆర్థిక యిబ్బందులలో వుండి, అకాలమరణమునకు గురిఅయినప్పుడు ప్రభుత్వం వారి కుటుంబానికి ఏదైనా సహాయం చేయవలయునని నేనుకూడా మనవిజేస్తున్నాను. హరిజన సంఘాల తరఫున, ఆంధ్ర రాష్ట్రంలోని హరిజనుల తరఫున వారి ఆత్మకు

శాంతి చేకూర్చవలసినదిగా పరమేశ్వరుని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబానికి సాను భూతిని తెలియజేస్తూ యీ తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) :—అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. మిత్రుడు శాంతప్పగారు 52 కు క్రితం జస్టిస్ పార్టీకి చెందినవాడుగా వుండేవారు. 52 వ సంవత్సరంలో ఇండిపెండెంట్‌గా ఆయన నామినేషన్ వేశాడు. అప్పుడు కాంగ్రెసు సభ్యత్వానికి వేసిన నామినేషన్ స్క్రూటినీలో ఎగిరిపోయినందువల్ల యీయనగారిని కాంగ్రెసు అభ్యర్థిగా తీసుకోవడం జరిగింది. ఆయన ప్రమాణపత్రంపై సంతకం పెట్టడం జరిగింది. అప్పటినుంచి ఆయన కాంగ్రెసు ప్రక్కనే వుండి, చాలా అభిమానంగా పని చేస్తూవుండేవారు. ఈయన అనంతపురం జిల్లా కల్యాణదుర్గం తాలూకాలోని అన్నిటికంటే వెనుకబడిన ప్రాంతంలో— ఒక గ్రామంలో జన్మించాడు. ఇతడు చాలా బీదవాడు. అయినప్పటికి, యీయనకు ఎక్కువగా కవిత్వం అంటే రుచి. తెనుగు బాగా చదువుకున్నవారు. హరిజన హాస్టల్సు విషయంలో—కల్యాణదుర్గం హాస్టల్ గాని, ఉరవకొండ హాస్టల్‌గాని, గుంతకల్లు హాస్టల్‌గాని, యీ హాస్టల్సు అన్ని తనఖీ చేస్తూ ఎక్కడ ఏ యిబ్బంది వచ్చినా దానిని పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేసేవారు. రైతు కూలీల విషయంలో ఎక్కువగా పాటుపడేవాడు. ఇంక, హరిజనుల గృహ వసతి విషయంలో ప్రతి కుటుంబానికి ఇండివిడ్యువల్‌గా ప్రయత్నం చేసి, వాటిని సాధించి పెట్టేవారు. తాను శాసనసభ్యుడుగా వున్నప్పుడు హరిజనులకు, ప్రత్యేకంగా వారి ఆర్థిక యిబ్బందులు తొలగించడానికి, లాండ్‌లెస్‌పూర్‌కు పట్టాలు యిప్పించడానికి కృషి చేసినవాడు. ఆయన అకాల మరణంపట్ల సానుభూతి తెలియజేయుటకుగాను మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ తీర్మానాన్ని నేను బలపరుస్తూ, ఆయన కుటుంబానికి అంతో యింతో ప్రభుత్వం సహాయం చేస్తుందని ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కె. వి. వేమారెడ్డి (కదిరి) :— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన సానుభూతి తీర్మానాన్ని బలపరుస్తూ శాంతప్ప గూర్చి కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. వారితో నాకు 30 ఏళ్లగా పరిచయం. చిరకాల మిత్రుడు. ఆ దినాలలో 1930, 31 లలో తాలూకా బోర్డు మెంబరుగా వుండి.—ఆ దినాలలో దివాన్‌బహదూర్ కేశవపిళ్ళే అనంతపురం జిల్లాలో నాయకుడిగా, రాష్ట్రంలో కూడా గొప్ప పలుకుబడి గలిగినవాడు, జస్టిస్ పార్టీ టైములో అతడి నాయకత్వం క్రింద యితను ఎంతో కృషి చేశాడు. 32 నుండి 49 వరకు జిల్లాబోర్డు మెంబరుగా వున్నాడు. 52 నుండి 62 వరకు శాసనసభ్యుడిగా వుండి హరిజనులకు ఎంతో సేవ చేశాడు. హరిజనులకే గాక, యితర వర్గాలకు కూడా ఎంతో సేవ చేశారు. విశాల హృదయం కలిగినవాడు బీద కుటుంబంలో జన్మించి బీదరికంలోనే చనిపోయాడు. ముఖ్యంగా రాజకీయాలలో యిది ఎంతో విశేషం. ఎంతోమంచివాడు. నీతి నిజాయితీ కలిగినవాడు ఏదయినా మాట చెబితే దానిని గట్టిగా ఆచరణలో పెట్టేవాడు. జిల్లా నాయకులకైతేనేమి, యితర నాయకులకైతేనేమి అతనంటే ఎంతో విశ్వాసం. మద్రాసు శాసనసభలో వున్నప్పుడు ముఖ్యమంత్రిగా నున్న రాజగోపాలచారిగారు ఆ దినాలలో అప్పుడప్పుడు అతన్ని పలకరించేవారు. హరిజన సమస్యల గూర్చి అతనితో చర్చించేవారు. అతనంటే ఎంతో గౌరవం. అటువంటివాడు మరణించాడు. అందరూ చనిపోవలసిందే,

చనిపోయిన తరువాతనే [illegible] తెలుస్తాయి. అతని కుటుంబానికి నా సానుభూతిని [illegible] వారి ఆత్మకు శాంతి చేకూర్చవలసినదిగా భగవంతుని ప్రార్థిస్తూ [illegible].

శ్రీ యం. వి. రామారావు :—అధ్యక్షా, శాంతప్పగారు నాకు చిన్నప్పటినుంచి తెలుసు. మా ప్రక్క తాలూకా వారు. మా కుటుంబ స్నేహితులు కూడా. తరచుగా మా యింటికి వచ్చేవారు. నేను చదువుకునేటప్పుడు, [illegible] ప్రోత్సహించేవారు పైగా మా నాయనగారు, ఆయన [illegible] ఉండేవారు. ఆయన, గోవిందదాస్‌గారు మా [illegible] స్నేహితులు కూడా. వారంతా కురువృద్ధులని చెప్పవచ్చు. [illegible] గొప్పవారిని చెప్పవచ్చు. గొప్ప బుద్ధి [illegible] గొప్పవారే. గొప్ప మనస్సు. వారికి గర్వం లేదు. తోచినంత సేవ చేస్తూ వుండేవారు. ఎవరిని నమ్మినారో, వారినే నమ్ముకొని [illegible] సేవ చేస్తూ వుండేవారు. వారికి బీదవారంటే చాల యిష్టం. శాంతప్ప నిజంగా శాంతమూర్తి. ఎల్లప్పుడూ శాంతంగా వుండటం, ప్రజాసేవ చేయటం వారి ముఖ్యమైన గుణాలు. ఇప్పుడు అటువంటివారు అరుదు అవుతున్నారనిపిస్తుంది. [illegible] మనస్సు, మంచిగుణాలు కలవారు. రామారావుగారి వలెనే, వీరు కూడ ఏమి సంపాదించుకోలేదు. అసలు బీద ప్రదేశం. బీదకుటుంబం. [illegible] వెంకట నారాయణగారు చెప్పినట్లు శాసన సభ్యులకు [illegible] చనిపోయిన తరువాత వారి కుటుంబాలను పోషించే పథకం ఒకటి వుంటే బాగుంటుంది. గవర్నమెంటు ఎంప్లాయీసు 30 ఏండ్లు సర్వీసు చేసిన తరువాత పెన్షను వుంటుంది. శాసన సభ్యులు కూడా 30-40 ఏండ్లు సేవ చేసి, ఏమీ సంపాదించుకోకుండా, పోయినట్లయితే వారి కుటుంబాలను, పిల్లలను పోషించే పథకం వేస్తే అందులో ఏమీ తప్పులేదు. వారి కుటుంబాలకు సేవ చేసినట్లవుతుంది. శాసన సభ్యులు కూడా బాగు ఆనెస్ట్‌గా వుంటే వారి కుటుంబాలకు ఏమీ ఫరవాలేదు అనే ధైర్యం కలుగజేసినట్లయితే చాల మంది ఆనెస్ట్‌గా వుండడానికి ప్రయత్నం చేస్తారనిపిస్తోంది. వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ, ప్రభుత్వం యీ పథకం కూడా ఆలోచించాలని కోరుతూ [illegible].

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ప్రభుత్వ పక్షాన ప్రవేశ పెట్టబడిన తీర్మానముతో నేను ఏకీభవిస్తూ శాంతప్పగారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి మన సానుభూతి తెలపాలని మనమంతా రెండు నిముషాలు లేచి నిలబడి యీ తీర్మానాన్ని ఆమోదించాలని కోరుతున్నాను. The question is :

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Santhappa, a former member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted *nem com* all members standing in silence.

## PAPERS LAID ON THE TABLE

*Notifications issued under Section 9 (2) of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1965.*

Sri V B. Raju On behalf of Chief Minister :—I beg to lay no the Table under sub-Section (2) of section 9 of the Andhra Pradesh

Motor Vehicles Taxation Act, 1963 (Act 5 of 1963) a copy in each of the following notifications issued in the following G. Os. under sub-section (1) of section 9 of the said Act.

| Sl. No. | G. O. Ms. No. and date | | | Date of publication in the Gazette |
|---|---|---|---|---|
| 1. | 1136, Home (Tr II), | | 6-7-68 .. .. | 25-7 68 |
| 2. | 1147 | -do- | 6-7-68 .. .. | 1-8-68 |
| 3. | 1166 | -do- | 11-7-68 .. .. | 1-8-68 |
| 4. | 1167 | -do- | 11-7-68 .. .. | 1-8-68 |
| 5. | 1168 | -do- | 11-6-68 .. .. | 1-8-68 |
| 6. | 1200 | -do- | 16-7 68 .. .. | 1-8-68 |
| 7. | 1234 | -do- | 22-7-78 .. .. | 1-8-68 |

Mr. Deputy Speaker :—Papers laid on the Table.

*Annual Report of the praga Tools Ltd., for the year ended 31-3-1968.*

Sri B. V. Gurumurthy :—I beg to lay on the Table under section 619-A (3) of the Companies Act, 1966 a copy of the 24th Annual Report of the Praga Tools Ltd, Secunderabad for the year ended 31 3-1968.

Mr. Deputy Speaker : —Papers laid on the Table.

## PRESENTATION OF THE REPORTS OF THE REGIONAL COMMITTEE

*re* : THE ANDHRA PRADESH (TELANGANA AREA) LAND REVENUE (AMENDMENT) BILL, 1968.

Sri J. Chokka Rao (Chairman, Andhra Pradesh Regional Committee).

1. "I beg to present under Rule 164-K of the Andhra Pradesh Legislative Assembly Rules, the Report of the Andhra Pradesh Regional Committee on the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1968."

*re* : THE ANDHRA PRADESH (TELANGANA AREA) TENANCY AND AGRICULTURAL LANDS (AMENDMENT) BILL, 1968.

2. "I beg to present under Rule 164-K of the Andhre Pradesh Legislative Assembly Rules, the Report of the Andhra Pradesh Regional Committee on the Andhra Pradesh (Telangana Area) Tenancy and agricultural Lands (Amendment) Bill, 1968."

*re* : THE ANDHRA PRADESH MUNICIPALITIES (AMENDMENT) BILL, 1968.

3. "I beg to present under Rule 164-K of the Andhra Pradesh Legislative Assembly Rules, the Report of the Andhra Pradesh Regional Committee on the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1968."

*re* : THE ANDHRA PRADESH CO-OPERATIVE SOCIETIES (AMENDMENT) BILL, 1968.

4. "I beg to present under Rule 164-K of the Andhra Pradesh Legislative Assembly Rules, the Report of the Andhra Pradesh Regional Committee on the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1968."

Mr. Deputy Speaker: Reports presented.

GOVERNMENT BILLS

THE POLICE (INCITEMENT TO DISAFFECTION) ANDHRA PRADESH AMENDMENT BILL, 1968.

Sri V. B. Raju :- Sir, on behalf of the Chief Minister, I beg to move :

"That leave be granted to introduce the Police (Incitement to Disaffection) Andhra Pradesh Amendment Bill, 1968.

Mr. Deputy Speaker : Motion moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"That leave be granted to introduce the Police (Incitement to Disaffection) Andhra Pradesh Amendment Bill, 1968."

The motion was adopted.

THE ANDHRA PRADESH HOME GUARDS BILL, 1968.

Sri V. B. Raju :--Sir, on behalf of the Chief Minister, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Home Guards Bill, 1968.

Mr. Deputy Speaker : Motion moved.

(Pause)

Mr. Deputy Speaker : The question is ;

"That leave be granted to introduce the Andhra Pradesh Home Guards Bill, 1968."

The motion was adopted.

THE ANNHRA PRADESH ELECTRICITY SUPPLY UNDERTAKINGS (ACQUISITION) EXTENSION AND AMENDMENT BILL, 1968.

Sri V. B. Raju :—Sir, on behalf of the Chief Minister, I beg to move ;

"That leave be granted to introduce the Andhra Pradesh Electricity Supply Undertakings (Acquisition) Extension and Amendment Bill, 1968.

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Electricity Supply Undertakings (Acquisition) Extension and Amendment Bill, 1968.

The motion was adopted.

MOTION ON ADDRESS BY GOVERNOR

Sri A. Vasudeva Rao (Huzurnagar) :—Sir, I beg to move :-

"That the Address be presented to the Governor as follows :

"That the Members of the Andhra Pradesh Legislative Assembly assembled in this Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to both the Houses of the Legislature assembled together on the 23rd November, 1968."

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ ఎ. వాసుదేవరావు :—అధ్యక్షా. ఉభయ శాసన సభలను ఉద్దేశించి గవర్నరు గారు చేసిన ప్రసంగం కాలపరిస్థితులను అతి వాస్తవికంగా చిత్రీకరించి, భవిష్యత్తులో కర్తవ్య ప్రభోదితంగా వుండినందులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియ జేస్తున్నాను. మీకు. యీ సభలో అందరి సభ్యులకు తెలిసిన విషయమే. దురదృష్టవశాత్తు మన రాష్ట్రంలో గడచిన కొన్ని సంవత్సరాలనుంచి క్షామ పరిస్థితులు మనలను వదిలిపెట్టకుండా వేధిస్తున్నాయి. 1964–65 వ సంవత్సరం ఒకమాదిరి వర్షాలు పడి మంచిగా పంటలు పండిన సంవత్సరంగా మనం గుర్తించాము. 65-66 సంవత్సరంలో కూడ సకాలంలో వర్షాలు లేక, వర్షాలు ఎప్పుడైనా పడితే అతివర్షాలుగా పడి, అనేక విధాలుగా ఆంధ్ర రాష్టంలో వుండే 20 జిల్లాలలో 16 జిల్లాలలో ఇటువంటి విపరీతమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. అట్లాగే 66–67 వ సం.లో కూడా 65-66 సం.లో ఏ జిల్లాలయితే క్షామదేవతకు గురైనాయో అందులో 6 జిల్లాలలో మళ్ళీ అవే పరిస్థితులు సంక్రమించాయి. 67-68 లో తిరిగి 11 జిల్లాలలో మళ్ళీ యీ విధమైన దరిద్ర పరిస్థితి ఆంధ్ర రాష్ట్రం ఎదుర్కోవలసి వచ్చింది. ఎప్పుడైనాసరే కష్టాలనెదుర్కొనేటప్పుడు భవిష్యత్తులో మంచి రోజులు వస్తాయనే ఆశ సహజంగా ప్రతి మానవుడికీ వుంటుంది. ఆ ఆశతోనే కార్యక్రమాలకు పూనుకోవడం జరుగుతుంది. దురదృష్టవశాత్తు, మూలిగే నక్కపైనే తాటికాయ పడే విధంగా యీ సంవత్సరం కూడా కాలమాన పరిస్థితులు ఏమంతగా బాగుండకపోవడమే కాదు. వర్షాలు బొత్తిగా లేకపోడడం వల్ల మొత్తం ఆంధ్ర రాష్ట్రంలో తీవ్రమైన పరిస్థితులు ఏర్పడి, మంచి నీరు త్రాగడానికి బావులలో కూడ నీరులేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎంతో కాలంగా కృషిచేసి, పెద్ద పెట్టుబడులు పెట్టి పెంచుతున్న మామిడితోటలు నారింజతోటలు ఇవన్నీ కూడ కొట్టేసుకోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి

సుమారు 70 లక్షల ఎకరాలు మెరక నేలలు మెట్ట పొలాలు మనకున్నవి. ఈ సంవత్సరం పరిస్థితిచూస్తే 31 లక్షల ఎకరాలలో మాత్రమే వినియోగం చేయడం జరిగింది. వరి పంటలు వేయడానికి అనువుగా ... ప్రాజెక్టుల క్రింద కూడా ... పొలాలకు నీరు రాలేదు. మా జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద కూడా నీరు రాలేదు. ఒక్క ఎకరంకూడా సేద్యం కాలేదు. నాగార్జునసాగర్ క్రింద కూడా ఆలస్యంగా నీరు వచ్చిందని నేను చెబుతున్నాను. చిన్న కుంటలు, ... చెరువుల క్రిందకూడా ఏ మాత్రం రైతుకు ఉపయోగపడే విధంగా నీరు రాకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద 64 లక్షల ఎకరాలు సేద్యం కావలసిఉంటే 31 లక్షల ఎకరాలు మాత్రమే సేద్యం జరిగింది. ఇటువంటి దారుణ పరిస్థితులను ఎదుర్కోవడంలో ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం చాలా చురుకుగా పనిచేసినందుకు వారిని ముందు మనవిచేస్తున్నాను. లోగడ ప్రభుత్వానికి ఒక అలవాటు ఉండేది ... రెండు మూడు నెలలు తరువాత కాపలావాళ్ళు రేపటి వేస్తానే అలవాటు ఉండేది. ప్రభుత్వం ఈ సారి తన యంత్రాంగాన్ని పూర్తిగా సరియైన సమయంలో వినియోగించి సహాయ కార్యక్రమాలకు పూనుకోవడం జరిగింది. ... చేసారు. ... వారికి ప్రతిపక్షం వారికి ఈ సమస్యపై అందోళనచేసే అవకాశం ఇవ్వలేదు. అందువల్ల దీనిని సాకుగా తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని అనుకున్న వారికి నిరాశ కలిగించినందుకు సంతోషిస్తున్నాను. ఇంతవరకు ప్రభుత్వం ఈ సహాయ కార్యక్రమాల క్రింద చేసిన ఖర్చు చాలా గణనీయమైనది. పదికోట్లు సుమారు ఖర్చు చేసారు. రిలీఫ్ వర్క్సుపైన, డిస్ట్రెస్ తక్కావిపైన. ఇటువంటి కార్యక్రమాల పైన 1969 ఫిబ్రవరి ఆఖరువరకు 15 కోట్లు వరకు ఖర్చు చేయవలసి వుంటుంది. అని అంచనా వేయవలసి ఉన్నది. ... తరువాత ... తాత్కాలికంగా సహాయ కార్యక్రమాలు చేసే బదులు ప్రభుత్వానికి ఈ సారి ఒక నిర్దుష్టమైన ఆలోచన కలిగినందుకు అభినందిస్తున్నాను. శాశ్వతంగా కరువురాకుండా చేయడానికి వర్షాలపై ఆధారపడుతూ ప్రతిసారి కరువుకు గురిఅయ్యే పరిస్థితి నివారించడానికి ఆలోచించే అవకాశం ప్రభుత్వం గుర్తించింది. ఈ సందర్భంలో ప్రభుత్వానికి ఒక సూచన చేస్తున్నాను. ఆంధ్రరాష్ట్రంలో మెరక ప్రాంతాలు, పల్లపు ప్రాంతాలను కెనాల్ ఇరిగేషన్ లేకుండా మిగిలిన అన్ని రకాల భూములను సర్వే చేయించి ప్రతి ఐదు ఎకరాలకు ఒక ఖచ్చితమైన బావి రైతుకు ఉండే సౌకర్యాన్ని కలిగించే కార్యక్రమం చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. దానివల్ల అండర్‌గ్రౌండ్ వాటర్ ఉపయోగించుకోడం వల్ల మెరక భూములకు సౌకర్యం ఏర్పడుతుంది. ఈ రోజునే కాక పోయినా కాంటూర్ బండింగ్ కార్యక్రమం కూడా చేపట్టి ప్రజలకు సహాయపడవలసి ఉంది. ఈ విధంగా శాశ్వతంగా కరువు నివారణ జరిగే కార్యక్రమం చేపట్టవలసి ఉంది; ఇక నాలుగవ పంచవర్ష ప్రణాళికకు అడుగు పెడుతున్నాం. మన ప్రణాళిక ముసాయిదా 650 కోట్లకు రూపొందించుకోడం జరిగింది. ఈ ముసాయిదా ప్రణాళికలో 350 కోట్లవరకు మనం స్పిల్ ఓవర్ కమిట్‌మెంట్సు ఉన్నట్లు కనబడుతుంది. మూడవ పంచవర్ష ప్రణాళికలో మన ప్రగతి ఎట్లా ఉందంటే ప్రణాళిక ప్రారంభమైన మొదటి సంవత్సరం 50 కోట్లతో ప్రారంభమై చివరి సంవత్సరం వచ్చేసరికి 105 కోట్లు వరకు వచ్చాము. దురదృష్టవశాత్తు దేశంలో వచ్చిన ఆర్థిక చిక్కుల వల్ల రానురాను తదుపరి వచ్చే సంవత్సరాలలో ప్రణాళికా వ్యయం, పెట్టుబడి వ్యయం

తగ్గిస్తూపోవలసిన పరిస్థితి రావడంవల్ల అనేకకాలంగా అభివృద్ధి కుంటుపడుతూ వచ్చింది. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ధనాభావం చేత కార్యక్రమాలు నడపించలేక పోతున్నాం అని ఎక్స్‌ప్లనేషన్ ప్రజల సమస్యల పరిష్కారానికి దోహదంకాదని మనవిచేస్తున్నాను. ప్రణాళిక పెట్టుబడులను అధికంచేసి రోజురోజుకు పెరిగిపోయే నిరుద్యోగ సమస్యను పరిష్కరించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందుకు ప్రభుత్వం తమ వనరులను పెంచుకోడానికి ధైర్యంగా పూనుకొని వ్యవహారం చేసుకోవలసిన పరిస్థితి ఉంది. పన్నులు వేయకపోతే ప్రభుత్వానికి డబ్బు ఏక్కడనుండి వస్తుంది ? యదార్థానికి వేయవలసినదే. ఈ సభలో కాంగ్రెసు సభ్యులు, అందరు సభ్యులూ చెప్పారు. మద్యనిషేధం రద్దుచేసి ఐనా ప్రభుత్వం తమ ఆర్థిక వనరులను పెంచుకోవచ్చునని సూచనలు చేసారు. వ్యాపార పంటలపై అధికంగా పన్నువేసి తద్వారా డబ్బు సంపాదించవచ్చునని సూచించారు. మరొకప్రక్క విమర్శనాత్మకమైన దృష్టితో ప్రభుత్వ యంత్రాంగంపై చేసే ఖర్చు చూస్తేవర్క్స్ లోడ్‌కు తగినవిధంగా ఉద్యోగ పరిస్థితులులేకుండా అవసరానికి మించి అదనపు భారంగా ఉంటూ అడ్మినిస్ట్రేషన్ టాప్ హెవీ అయిపోయి దుబారా ఖర్చు అవుతోందనే విమర్శఉంది. చాలా సందర్భాలలో మేము కళ్ళారా చూస్తున్నదే. వీటిని సక్రమంగా పరిశీలించి ఇప్పుడు ఉండే ఎక్స్‌పెండిచర్‌లో 15, 20 పర్సెంట్ ఖర్చు తగ్గించుకొని అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి మళ్లించవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం ప్రభుత్వం చాలా మంచిపని చేసినది. హైదరాబాదు ప్రభుత్వంలో చేసిన టెనన్సీ ఆక్టుక్రింద రక్షిత కవులుదారులు పట్టాదారులు, భూమందులు చేసేపద్ధతి ఉంది. అనేక కారణాలవల్ల ఆ సౌకర్యం రక్షిత కవులుదారులకు కలుగచేయకుండా ఈ రోజువరకు వాయిదా వేయబడుతూ వచ్చింది. ఆ అదృష్టం ఈ నాడు బ్రహ్మానందరెడ్డి గారి ప్రభుత్వంలో రెవెన్యూమంత్రి వి. బి. రాజుగారి చేతులతో అమలుచేసే అవకాశం కలిగినందుకు ఆలస్యమైనా అభినందించక తప్పదు. టెనన్సీ ఆక్టులో 47 సెక్షన్‌ను రద్దుచేయవలసిందిగా అనేక విజ్ఞప్తులు వచ్చాయి. ప్రభుత్వం ఆ విధంగా రద్దుచేయడానికి చర్యలు తీసుకోదలచినందుకు సంతోషం. బంజరు భూముల పంపిణీ విషయంలో ప్రభుత్వం ఒకటిన్నర సంవత్సరాలుగా తీవ్రమైన కృషిచేస్తున్నది. బంజరు భూముల పంపిణీకి సంబంధించినంతవరకు ప్రాజెక్టు కమాండ్ ఏరియాలో భూముల విషయమై ఇంతవరకు ఒక నిర్ణయం ఇదమిద్ధంగా చేయలేదు. ప్రాజెక్టు క్రింద భూములను కూడా పేదలకు మిగతా బంజరు భూములు మాదిరిగానే పంచిఇవ్వడం క్షేమం. అక్కడ అభివృద్ధిచేయడానికి ప్రభుత్వం స్వంతంగా ఖర్చుచేసిన పరిస్థితులున్నాయి కాబట్టి మార్కెటు వాల్యూకు ఇవ్వాలనే నిర్ణయానికి వస్తే ఆ నిర్ణయం అమలుచేయడంలో అనేక చిక్కులున్నాయి. దానినిక్రింద ఆఫీసర్లమీద వదలివేయాలంటే వారిపై నమ్మకంలేదు. పెద్దవారే ప్రతి ఫైలుతెప్పించి ప్రతి సర్వే నెంబరుకు నిర్ణయించాలంటే అదంతా వారికి అర్థమయ్యే పరిస్థితికూడా ఉండదు. మనకు ఏదో రేషనల్ బేసెస్‌పై తరంవారీ శిస్తురేట్లు ఉన్నాయి. ఎకరానికి యింత శిస్తు చెల్లించాలని ఉంటే ఆ శిస్తుకు 22 రెట్లు, 25 రెట్లు, 10 రెట్లు భూకామందులకు చెల్లించవలసిన పరిహారంగా తెలంగాణా అగ్రికల్చరల్ టెనెన్సీ ఆక్టులో నిర్ణయించారు. అట్లానే ఆ విధమైన ఆలోచన చేసి ప్రాజెక్టు కమాండింగ్ ఏరియాలో ఉండే భూములకు వెంటనే పట్టాలుఇచ్చే కార్యక్రమం చేపట్టాలి. భూములకు

సంబంధించిన రెవిన్యూ రికార్డులు చాలా అస్తవ్యస్తంగా ఉండినవి. అందువల్ల ఈ అవసరాన్ని బట్టే పటేల్ పట్వారీ ఉద్యోగాలు రద్దు చేసినప్పటికి ఈ రోజున కూడా గ్రామ రికార్డులు అవాస్తవంగా ఉన్నాయి. రోజురోజు మారుతోవున్న పరిస్థితుల ప్రకారం రికార్డులలో సవరణ చేయించడానికి రెవిన్యూశాఖ శ్రద్ధ వహించాలి. ఇక్కడ పరిస్థితులు ఏ రోజు మారినప్పటికి అందువలన ఏమీ మార్పు రికార్డు ఉండదు. అందువలన ప్రభుత్వం యిచ్చే సౌకర్యం వాస్తవంగా రైతులకు చెందని పరిస్థితి ఉంది. అందువల్ల ఈ సమస్య తొందరగా పరిష్కరించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. పంచాయత్ రాజ్ వ్యవస్థలో చాలవరకు ఇబ్బందులు తొలగించుకోవలసిన కార్యక్రమాలు ఉన్నాయి. వాటి విషయంలో శ్రద్ధవహించాలి. సెకండరీ స్కూల్సుకు సంబంధించిన విషయాలు అన్నింటినీ కంట్రోలు పూర్తిగా ఎడ్యుకేషనల్ ఆఫీసులకు యిచ్చినట్లయితే పరిస్థితి బాగుపడుతుందనే నమ్మకంలేదు. ఉత్సాహంగా పనిచేసే టీచర్లు ఉన్నప్పటికి వారికి తగిన పరిస్థితులు మనవిచేస్తున్నాను. పంచాయత్ రాజ్ విషయంలో బలపరచవలసిన అవసరం ఉంది. గ్రామ పంచాయతులను బలపరచాలంటే వనరులను ఎక్కువగా పెంచుకోవాలి. అందు రెవెన్యూ పైన తగిన సెస్సు విధించుకొని వారి ఆదాయం పెంచుకొనే పరిస్థితి గ్రామ పంచాయతులకు కలుగజేయాలి. అదేగాక గ్రామపంచాయతి పరిపాలన ఒక విధముగా ఉంది. రెవెన్యూ పరిపాలన ఒక విధముగా ఉంది. సహకార కార్యక్రమాల అంగం యింకొకటి ఉంది. ఆ విధముగా ఎవరికి వారు ఓర్పుగా పని చేస్తున్నారు. అది గ్రామం ఒక యూనిటుగా తేవడానికి తోడ్పడదు. అందరు మనకు ఒక్కటిగా కోసం గ్రామ పరిపాలనను పునర్నిర్మాణం చేయవలసిన అవసరం ఉంది. అన్ని శక్తులను ఒకచోట పెట్టి ఒక గ్రామ పరిపాలన వ్యవస్థ ఏర్పరిస్తే మంచి ఫలితాలు ఏర్పడతాయి. ప్రభుత్వం దీనిగురించి తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. గవర్నరు ప్రసంగంలో ముఖ్యంగా తెలంగాణా ప్రసక్తి తేవడం చాలా సంతోషకరమైన విషయం. ఈ సందర్భంలో గౌరవ సభ్యులందరితో తమద్వారా మనవిచేయదలచుకున్నాను. ప్రత్యేకంగా తెలంగాణా అని గాని మరొకటనిగాని ఏ రకమయినా భావాలు తలలో వస్తే అది సరియైనది కాదని మనవిచేస్తున్నాను. ప్రత్యేక తెలంగాణా సమస్య లేనే లేదని సవినయంగా మనవిచేస్తున్నాను. ఏదియునా ఉండే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడే ముందు తెలంగాణా ప్రాంతానికి సంబంధించి ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి అప్పుడున్న పెద్దమనుష్యులు కూర్చుని విశాలాంధ్ర ఏర్పడడానికి తెలంగాణా ప్రాంతాల ప్రజలకు ఉండే భయాందోళనలను తొలగించడానికి యీ విధముగా కలిసి పనిచేసుకుని ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి పని చేద్దామని అగ్రిమెంటుకు వచ్చినారు. ఆ అగ్రిమెంటును అమలు పరచడంలో ప్రభుత్వంలోని పెద్దలకు ఎటువంటి సదభిప్రాయం ఉన్నా దురదృష్టవశాత్తు యీ రోజువరకు ఆ కార్యక్రమాలు అమలుజరిపే తీరుచూస్తే అధికారుల లోటు అనుకోండి. అది అమలుచేసే విధానంలో ఉన్న లోపంఅనుకోండి ఏమైతేనేం మొత్తంమీద తెలంగాణా అభివృద్ధి అనుకున్నట్టుగా జరుగలేదనేది అతి వాస్తవికమైన విషయం. ఈ విషయాన్ని తెలంగాణా రీజియనలు కమిటీవారియొక్క ఉపసంఘాలు కూడా అనేక పర్యాయాలు దృష్టికి తీసుకువచ్చినాయి. ప్రభుత్వం కూడా వీటన్నిటిని సానుభూతితో పరిశీలించి మూడవ ప్రణాళికాంతానికి 30,50,00,000 రూపాయలున్నాయని నాలుగవ ప్రణాళికలో 5 సంవత్సరాలపాటు వాటిని సర్దుతున్నాయని ప్రభుత్వం ఏదయితే నిర్ణయం తీసుకుందో అందుకు ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని అభినం

దిస్తున్నాను. ఈ సందర్భంలో రెండవ ప్రణాళికకు సంబంధించి ఒక చిన్న మాట ఉంది, అధ్యక్షా, అదికూడా చెప్పాలి. రెండవ ప్రణాళికా కాలంలో మొత్తానికి లెక్కలు చూస్తే రెవెన్యూ సర్‌ప్లస్‌కు సంబంధించి 25,90,00,000 రూపాయలు, క్యాపిటలు ఇన్వెస్టిమెంటు 2 80,00 00 రూపాయలు ఈవిధముగా 28,70,00,000 రూపాయలు సర్‌ప్లస్ ఉంది. అది ప్రభుత్వం రీజియనలు కమిటీలో చర్చలు జరిగిన తరువాత మొదటిలో 10,70,00,000 రూపాయలు యిస్తామన్నారు. అట్లానే తెలంగాణా సెక్యూరిటీలు 12 కోట్లు ఉన్నాయి. ఆ విధముగా 22,70,00,000 రూపాయలు ఖర్చు పెట్టనివి పెట్టుకోవాలి. ఆ లెక్కల ప్రాప్తి యింకా 18 కోట్ల రూపాయలు ప్రభుత్వం పరిశీలించి నిర్ణయం యివ్వవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలో జంటిల్మెన్స్ అగ్రిమెంటుకు సంబంధించి 1:2 బేసిస్ కేవలం శక్రటేరియటుకు సంబంధించి హెడ్స్ ఆఫ్ ది డిపార్టుమెంట్సుకు సంబంధించిన లెక్కలు పోను అదే 1:2 లో పని జరుగుతూ కూడా రాష్ట్రం మొత్తం మీద కూడా రాష్ట్ర అవసరాలకు తగిన ప్రాతిపదికతో అవసరాలను దృక్పథంలో పెట్టుకుని ఖర్చు పెట్టుకోవాలి. మొత్తం ప్రణాళికలో తెలంగాణా యొక్క వెనుకబడిన తనాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. తెలంగాణా అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలి. తెలంగాణా అవసరాలను దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. 1:2 ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో అదే క్రయిటేరియా పెట్టుకని లెక్కలు చూపాలని ఎవరూ అడగలేదు. ఎందుకు చూపిస్తున్నారో అర్థం కావడం లేదు. అందుకని తెలంగాణాకు వేరే లెక్కలు. ఆంధ్రకు వేరే లెక్కలు ఎన్నాళ్లో ఉండవలసిన అవసరం లేదని అనుకుంటున్నాను. అట్లా కాకుండా యీనాడు కేంద్ర ప్రభుత్వం నుండి మన రాష్ట్ర ప్రభుత్వం సహాయం తీసుకోవడంలో ఏ ప్రాతిపదిక అవలంబించారో ఏ ప్రాతిపదికపై ప్లానిగు కమిషను కూడా నిర్ణయానికి వచ్చిందో, జనాభా ప్రాతిపదిక 60%, టాక్సు స్ట్రక్చరు 10% స్పెషలు ప్రాబ్లెంను 10% ప్రత్యేక అవసరాలు ఉంటేనని ఒక క్రయిటేరియా నిర్ణయంతీసుకున్నారు. దానిపైన తెలంగాణాకుకావలసిన కార్యక్రమాలను అసలు పరిస్తే వేరే లెక్కలు చూపవలసిన అవసరం ఉందని అనుకోవడం లేదు. అందుకని గౌరవసభ్యులు . తెలంగాణా ప్రాంతంగాని ఆంధ్ర రాష్ట్రంలో మరి ఏ వెనుకబడిన ప్రాంతంగాని మొత్తంపైన వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని ముందు పెట్టుకుని వాటికి కావలసిన ప్రయారిటీస్‌ను తప్పకుండా డిటర్మిను చేసి ఒక 5 సంవత్సరాల కాలంలో లేదా 10 సంవత్సరాల కాలంలో ఆంధ్ర రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సరిసమాన స్థాయిలో తయారయ్యేటటువంటి అభిప్రాయం కలిగే విధముగా కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. అంతే కాకుండా తెలంగాణా వారు ఎక్స్‌ప్లాయిటు చేస్తున్నారనే అభిప్రాయం కాకుండా ఎక్స్‌ప్లాయిట్ చేయబడకుండా ఉండాలని సభ్యులందరియొక్క మనఃపూర్వకమైన వాంఛ ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలతో సమానంగా తెలంగాణా ప్రజలు అభివృద్ధి చెంది ఆంధ్ర రాష్ట్ర ప్రగతికి అభివృద్ధికి దోహదం చేయాలని తెలంగాణా ప్రజల కాంక్ష అని తమ ద్వారా వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. నేను సభవారి సమయం ఎక్కువగా తీసుకోకుండా 1, 2 విషయాలు చెప్పి ముగించడానికి ప్రయత్నం చేస్తాను. నదీ జలాల విషయంలో ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్రమును బ్రహ్మానందరెడ్డిగారిని అభినందిస్తున్నాను పర్వతాలు పడినప్పటికీ చలించని కార్యదక్షత కలిగిన ముఖ్యమంత్రి

గారు ఈ విషయంలో చాలా [illegible] ప్రయోజనాన్ని కాపాడదానికి [illegible] అభినందనలు తెలుపుతున్నాను. అధ్యక్షా గవర్నరు ప్రసంగంలో [illegible] ఒక ప్రస్తావన చేయడం జరిగింది. అది [illegible] అటువంటి ముఖ్యమైన సమస్య. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం [illegible] దృఢంగా విశ్వాసం ఉంచి అభివృద్ధిని కోరే ప్రతివారు కూడా [illegible] లో [illegible] మంచిగా సుస్థిరంగా ఉంది. రాజ్యాంగం ప్రసాదించిన [illegible] చేసి ఎవరియొక్క [illegible] అనుభవించుకునే విధముగా సమాజంలో [illegible] ఉండే అన్ని పార్టీలు కూడా అంగీకరించిన [illegible] మన దేశంలో, మన రాష్ట్రంలో కూడా రాజ్యాంగం [illegible] పార్లమెంటరీ ప్రజాస్వామ్య [illegible] పార్టీలు కూడా ఉన్నాయి. అట్టి ఏదో పార్టీలున్నాయనే [illegible] విషయం కాదు. ఉదాహరణకు ఉగ్రవాద కమ్యూనిస్టు పార్టీకి [illegible] పత్రికలు ఈ విషయాన్ని బాహాటంగా ప్రకటిస్తున్నాయి. [illegible] సున్నం వేయించుకున్న [illegible] పోరాటాన్ని [illegible] పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నాశనం చేయండి" అనే నినాదాలు ఎక్కడికి పోయినా అగుపడుతున్నాయి. [illegible] ఎసంబ్లి వస్తున్ననేమో - మార్క్సిస్టులవారు ఈ తెలంగాణాలో గోడలకు సున్నం వేసే ప్రయత్నం చేస్తున్నారు. బాహాటంగా ఈ రాజ్యాంగంపైన, ఈ ప్రజాస్వామ్య వ్యవస్థపైన, ఈ పార్లమెంటరీ వ్యవస్థపైన నమ్మకం లేదని ప్రకటించిన ఒక పార్టీ [illegible] ఏ ప్రజాతంత్ర దేశానికైనా [illegible] అని అడుగుతున్నాను. అటువంటి నమ్మకం లేనివారిని [illegible] ఉండాలి కాని అటువంటి పార్టీకి కావలసినన్ని ఇచ్చి ప్రభుత్వం పోరాటాలు [illegible] చేస్తున్నదేమో ననుకొంటున్నాను. నిన్నగాక మొన్న [illegible] లో [illegible] ఉన్నాయి. కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వంలోనే సాయుధంగా పోలీసు [illegible] దాడిచేస్తున్నారు. ఈ మధ్య యింకో కొత్తవాదం బయలుదేరింది. తెలంగాణా పోరాటపు [illegible] వారోత్సవం పేరుతో ఈ కార్యక్రమాలను ప్రారంభించారు. తెలంగాణా పోరాటం అంటే మాటోటివారికి ఉత్సాహంవస్తుంది. మేముకూడా ఆనాటి పోరాటంలో భాగస్వాములుగా వున్నాము. తెలంగాణాపోరాటం ఒకపార్టీ గుత్తగాతీసికొన్నదికాదు. [illegible] ప్రభుత్వానికివ్యతిరేకంగా ఆనాటినిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకముగా [illegible]. ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టులు అందరూ ఆనాడుపోట్లాడారు. పోలీసుయాక్షన్ తరువాత, భారతదేశంలోని అన్నిప్రాంతాలలోవున్న స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు హైదరాబాదుకుకూడ లభింపచేయబడ్డప్పుడు దానిని స్వాతంత్ర్యంగా [illegible] కమ్యూనిస్టుపార్టీ సాయుధపోరాటం కొనసాగించింది. దానిని కేవలం వారు తప్పు [illegible] ఏ పార్టీవారు [illegible]. దాని ఫలితం ఏమిటి? మూడు సంవత్సరాలతర్వాత ఈ పోరాటం [illegible]. వారుకూడా ప్రజాస్వామ్య పద్ధతుల్లో విశ్వాసం వుంచుతాము అని బాహాటంగా ఎన్నికలలో పాల్గొన్నారు. వారు చేసింది తప్పని వారే ఒప్పుకొన్నారు. నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా, భారతదేశంలోని అన్నిప్రాంతాలలోవున్న స్వేచ్ఛా

మాకురా వాలని చేసిన పోరాటంలో మేము భాగస్వాములముకాని ఆనాడు జరిపిన హత్యాకాండలకు, గృహదహనాలకు, దోపిడీలకు, స్త్రీల మానభంగాలకు మేము భాగస్వాములముకాము. ఇవన్నీ వీరోచితం అని వారుఅనుకొంటే మళ్ళీ తెలంగాణా పోరాటం పునరుజ్జీవనం చేస్తామని వారు అంటుంటే కొద్దిగా భయం కలుగుతున్నది. పునరుజ్జీవనం అంటే మళ్ళీ లూటీలు జరగాలా, మళ్ళీ అడవులలోకి పోవాలా కత్తులు, కర్రలు పుచ్చుకోవాలా, హత్యలు చేయాలా? ఇదేవారి కార్యక్రమంఅయితే ప్రభుత్వం ఈ పార్టీ విషయంలో ఏమిచేస్తున్నదని అడుగుతున్నాను. అటువంటి పార్టీకి చట్టబద్ధంగా వ్యవహరించేహక్కు ఎందుకు ఇస్తున్నదని అడుగుతున్నాను. అటువంటి పార్టీని నిషేధించకుండా ప్రభుత్వం ఉదాసీనతగావుంటే పరిస్థితులు విషమిస్తాయని మనవిచేస్తున్నాను. వారికి పార్టీ పక్షపాతంలేదు. నంబూద్రిపాద్ ప్రభుత్వం వున్నచోట కూడా నడుపుతున్నారు. జనశక్తి పత్రికలో మీరు గ్రామాల్లో విప్లవ స్థావరాలు నిర్మాణం చేయండి అని వ్రాస్తున్నారు. ఒక ప్రక్క అనావృష్టితో ఆందోళన పడుతుంటే దానిని ఆసరాగా తీసికొని లూటీలు చేయించారు. వీటన్నింటిని తమ వీరోచిత పోరాట ఫలితాలని సెప్టెంబరు 29న జనశక్తి బాహాటంగా ప్రకటించింది. ప్రభుత్వం ఈ కార్యక్రమాల స్వభావాన్ని తక్కువ అంచనా వేయకూడదని మనవి చేస్తున్నాను. నల్గొండజిల్లాకు సంబంధించినంతవరకు చెప్పవలసివస్తే మాకు ఈ బెడద యింకా పడలేదు. మొదటి ఎన్నికల్లో వారు పాల్గొని మొత్తం అన్ని సీట్లలో వారే గెలుపొందారు. రెండవ ఎన్నికల్లో, మూడవ ఎన్నికల్లో ముగ్గురు కాంగ్రెస్‌వారు వచ్చి మిగిలినవారంతా కమ్యూనిస్టులే వచ్చారు. 4వ ఎన్నికల్లో ఈ మూడు అటుపోయి తొమ్మిదిమంది ఇటువైపువారు వచ్చారు దీనిబట్టి ప్రజలలో వారిపై విశ్వాసం సన్నగిల్లుతున్నట్లు తెలుస్తున్నది. ప్రజలలో ప్రతిష్ఠ తెచ్చుకోవలసిన పార్టీలు దౌర్జన్యవిధానం మీద ఆధారపడి ఈ విధంగా లూటీలు, దౌర్జన్య చర్యలు కొనసాగిస్తే ప్రజలకు రక్షణ ఎవరు యివ్వాలని అడుగుతున్నాను. కమ్యూనిస్టులలో మార్క్సిస్ట్, రైట్ కమ్యూనిస్టులు అనే తేడాలు వచ్చిన తరువాత కాంగ్రెసువారు ఎట్లా బాధలకు గురిఅవుతున్నారో అట్లాగే రైటు కమ్యూనిస్టులుకూడ గురిఅవుతున్నారు. మాకంటేకూడా వరస్టు సఫరర్స్ అవుతున్నారు. వారికి విప్లవ కేంద్రాలుగా చెప్పుకొనే గ్రామాలలోనే వారి పలుకుబడి క్షీణిస్తుంటే తమ పలుకుబడి నిలబెట్టుకోటానికి ఏమిచేయాలో తోచక ఈ విధంగా చేస్తున్నారా? నంజుడుకు అలవాటుపడిన శునకము పాలు, పెరుగు తినదు. ప్రజల్లో విశ్వాసం పొందటానికి కావలసిన ఔన్నత్యాన్ని సంపాదించేబదులు వీరు ఇలాంటి కార్యక్రమాలు నడుపుతున్నారు కనుక వీరివిషయంలో ప్రభుత్వం గట్టి నిర్ణయం తీసికోవలసి వుంది. గత నెల 13, 14 తేదీల్లో కోటపాడు గ్రామంలో లక్ష్మారెడ్డి అనే సర్వసాధారణ మైసక్తిని దారుణంగా హత్య చేశారు. అతనికి సెంటు భూమి లేదు. ఇంట్లో సేరు గింజలు లేనివాడు. మరి ఎందుకు హత్య చేశారంటే గ్రామంలో కాంగ్రెసు పలుకుబడి పెరుగుతుందనే భయంతో. తుమ్మల పెనుపాడు గ్రామంలో దీపావళికి ఒక ఎద్దును, దసరాకు ఒక ఎద్దును దేవులపల్లి వెంకటేశ్వరరావుగారి గ్రామం సందుపట్ల గ్రామంలో వుండే కామ్రేడ్స్ కోసేశారు. పశువుల కొట్టాలు తగులబెట్టారు. నర్సింహగూడెంలో నూలె సత్యనారాయణగారి ఆయిల్ ఇంజన్‌ను, తోటను ధ్వంసం చేశారు. గడ్డివామును తగులబెట్టారు. కాని వచ్చిన చిక్కెక్కడుందంటే మాకు స్నేహితులైన కొందరు

మార్క్సిస్టులు ఇదంతా ఉగ్రవాదుల కార్యక్రమంగా వుండంటూ వుంటారు. మార్క్సిస్టులకు, ఉగ్రవాదులకు శాసనసభలో లీడర్స్‌లో తేడా వచ్చిందేమో కాని క్రింది కేడర్‌లో తేడా కన్పించటంలేదు. నల్గొండ జిల్లాలో జరిగిన విధ్వంసక చర్యలన్నీ మార్క్సిస్టులు, కమ్యూనిస్టులు చేసినవే. వీరి దారుణ చర్యలనుండి ఓటర ప్రజల ఆస్తులను, ప్రాణాలను కాపాడాలి. వారికి యింకా ఎక్కువ సెక్యూరిటి కలుగచేయాలి. ఇవాళ పోలీసులు ఎప్పుడు వస్తారంటే ఎవరైన చచ్చిన తరువాత పంచనామా చేయటానికి వస్తారు. ఎవరైనా దెబ్బలు తింటే దెబ్బలు తిన్న తెల్లవారి కేసు పెట్టడానికి వస్తారు. కేసు మటుకు ఎట్లా పెట్టమంటావయ్యా సాక్ష్యం చెప్పించమంటాడు. యథార్థంగా ఎవడైనా చెప్పాలంటే ఊళ్లో ఆ సాక్ష్యం చెప్పినవాడి పైరులు, పంటలు, వాడి ప్రాణాలు వుండనివ్వనటువంటి పరిస్థితిని కమ్యూనిస్టు పార్టీ కలుగచేస్తూ వున్నది. ఎవడో బైటివాణ్ణి తీసుకువచ్చి కాంగ్రెసువాళ్లు, దెబ్బలు తిన్నవాళ్లు ఎవరైనా అబద్ధపు సాక్ష్యాలు చెప్పించుకునేటువంటి వాళ్లు అబద్ధపు సాక్ష్యాలు చెప్పించినట్లయితే శిక్షలు ఏ మాదిరిగా పడతాయో తమరిని ఆలోచించుకోమని కోరుతున్నాను. అందుకనే సమాజంలో సర్వసాధారణంగా జరిగేటటువంటి క్రైమ్స్‌కున్నూ, పొలిటికల్‌గా, ఆర్గనైజ్‌గా గూండాయిజమ్ ద్వారా జరిగేటటువంటి క్రైమ్స్‌కున్నూ స్పష్టమైన తేడా వుంది కాబట్టి ఈ రకంగా రాజకీయంగా జరిగేటటువంటి నేరాలను విచారణ చేసేదానికి ప్రత్యేక ట్రిబ్యునల్ న్యాయ స్థానమే దీనికి సరియైనదని నేను మనవిచేస్తున్నాను. ప్రభుత్వం దీని, తప్పు అంచనా వేసి ఇది కేవలం లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెమ్ అనుకుంటే పొరపాటుచేస్తున్నదని నేను వినయంగా కోరుతు మనవిచేస్తున్నాను. ఇంతేకాక ప్రభుత్వం, తరువాత వచ్చి పంచనామా చేయడం అంటూవుంటే ఎండుకువచ్చిన గొడవ అని, ఊళ్లోకి ఎప్పుడైనా వస్తే అందరూ కలిసి వాళ్లు రాకుండా ఎదుర్కొంటే ఆ సందర్భంలో ఎక్కడైనా దెబ్బలాటలు జరిగి వాటిలో ఎవరికైనా దెబ్బలు తగిలితే యిరు కాంగ్రెసువాళ్లు కోర్టుల పాలవుతున్నారు. కాంగ్రెసువాళ్లు కూడా దెబ్బలు తిని బాధలు పడి పడ్డవాళ్లు ఎవళ్లయితే వున్నారో వాళ్లను కూడా సాధారణ న్యాయ సూత్రానుసారించి ఎవరికి దెబ్బలు తగిలిన వాడు దెబ్బలు తిన్నవాడి క్రింద లెక్క, దెబ్బలు కొట్టినవాడు దెబ్బలు కొట్టినవాడి క్రింద లెక్క——ఆ విధంగా అందరూ కూడా కోర్టుల పాలవుతున్నారు. అదే విధంగా ఈనాడు ఈ పరిస్థితులలో జరుగుతున్నది అధ్యక్షా. ప్రభుత్వం దీని దృష్టిలో పెట్టుకొని, వాస్తవికంగా ఈ నేరాలు జరుగకుండా నిరోధించవలసినటువంటి అవసరం ఎంతైనా వుంది. అందుకు ప్రభుత్వం వెంటనే సరైనటువంటి నిర్ణయాలు తీసుకొని గట్టిగా దోషులనందరినీ కూడాను, రాజకీయంగా ఇటువంటి చర్యలు చేసేవారి నందరినీ కూడాను కఠినంగా శిక్షించేదానికి సరైనటువంటి చర్యలు తీసుకోవానికి సీరియస్‌గా పూనుకోవాలి. జనశక్తిని బాన్ (Ban) చేయవలసినటువంటి అవసరం వుందని నేను మనవిచేస్తున్నాను. ప్రజాస్వామ్యంపై భక్తి విశ్వాసాలు కలిగి వుండవలసినటువంటి సమాజంలో కేవలం ప్రొద్దున్నే లేస్తే ఒక కార్యక్రమం మాదిరిగా దీనిని ఊదరపెట్టినట్లు పెడుతూంటే యిటువంటి విష ప్రచారమునకు తావిచ్చి ఈ నాడు మాసస్‌లో ఇటువంటి విపరీతమైనటువంటి అనవసరమైనటువంటి, క్రూరమైనటువంటి ఎడ్యుకేషన్‌ను వాళ్లు యివ్వడానికి

ప్రయత్నం చేస్తున్నప్పుడు ప్రభుత్వం చట్టబద్ధంగా దీనిని నిరోధించవలసినటువంటి అవసరం వుందని నేను ముఖ్యంగా మీకు మనవి చేస్తున్నాను. అందుకు కేవలం ప్రభుత్వమే కాదు ప్రజాస్వామ్యం పైన విశ్వాసం వుండి, రాజ్యాంగం మీద విశ్వాసం వున్నటువంటి అన్ని పార్టీల వారందరూ కూడా ఈ విషయంలో బహు జాగ్రత్తగా వుండవలసినటువంటి అవసరం ఎంతైనా వుంది. ఇది కేవలం కేరళలో నంబూద్రిపాద్‌గారి ప్రభుత్వానికే వ్యతిరేకంగానే ఉగ్రవాదులు ఈ కార్యక్రమాన్ని తలపెడుతున్నారంటే మిగతా కమ్యూనిస్టు పార్టీలవారు కూడా దీని విషయంలో చాలా జాగ్రత్త వహించవలసివుందని కూడా నేను మనవిచేస్తున్నాను. అట్లాగే ప్రజాస్వామ్య పక్షాలన్నీ కూడా ఈ అభివృద్ధి నిరోధక చర్యలను, సంఘ విద్రోహ చర్యలను, ఒక అగ్గనె జగా నున్నటువంటి పొలిటికల్ గుండాయిజమ్‌ను నిలిపివేయవలసినటువంటి అవసరం వుంది. లేకపోతే ప్రజలయొక్క మాన ప్రాణాలకు భద్రతలేదు ప్రజలయొక్క భావన, అభిప్రాయం ఒకసారి ఒక భయంతో కాని దేనితోనైనా కాని మారిందంటే శాంతి మసక్రమమైనటువంటి పంథాలో నడచుకోడానికి వీలుండదని, ముఖ్యంగా తాము జరుపుకొనే కార్యక్రమాలు కుంటుపడ్డ తరువాత ప్రజలయొక్క పురోగతి స్తంభించిపోతుందని నేను సవినయంగా మనవి చేస్తూ గవర్నరుగారి యొక్క ప్రస్తావన ఈ విషయానికి సంబంధించినంతవరకు చాలా సమంజసంగా వుంది. ఈ ప్రస్తావనలో మొత్తం తీసుకుని కార్యక్రమం ఖచ్చితంగా జరిగేటట్లు, ఈ నాడు ఈలాంటి పరిస్థితులలో పోలీసులు చాలా కట్టుదిట్టంగా పనిచేసేటట్లు చూడవలసినటువంటి అవసరం వుంది. వాళ్ళకు కావలసినటువంటి ట్రాన్స్‌పోర్టు సౌకర్యములు బాగా కలుగ చేయవలసినటువంటి అవసరం కూడా వుంది, అన్నిటికంటే ముఖ్యంగా ఈ నాడున్న ప్రజాస్వామ్య సమాజంలో ప్రజల యొక్క శాంతి భద్రతలను వారి హక్కులను పరిరక్షించడానికి మనం గాంధీ శతజయంత్యుత్సవముల సందర్భంలో రాజకీయ పక్షాలన్నీ కూడా ప్రజలలో ఈ అహింసా ప్రవృత్తికరమైనటువంటి ప్రభోధాన్నిచేసి ప్రజాస్వామ్యంపైన, మన రాజ్యాంగంపైనా భక్తి విశ్వాసాలు ప్రజలకు కలుగచేసేటట్లుగా సమాజాభివృద్ధికి తోడ్పడవలసినటువంటి అవసరం వుందని తమ ద్వారా పెద్దలందరికీ విజ్ఞప్తి చేస్తూ అన్ని రాజకీయ పార్టీల వారి సహకారం ఈ విషయంలో కోరుతూ తమవద్ద సెలవు తీసుకుంటున్నాను.

Mr. Speaker :—The discussion on Governor's Address will be resumed tomorrow after Question-hour·

శ్రీ బి నరసింహారెడ్డి (తుంగతుర్తి) :—వారు మిలిటరీ న్యాయస్థానంలోనే ప్రత్యేకమైనటువంటి న్యాయస్థానంలో విచారణ చేయాలని కోరుతున్నారు. ఇంతకంటే ఎక్కువగా దుండగాలు, పైశాచిక చర్యలు జరుగుతున్నాయని మేము ఇదివరకు అనేకసార్లు ప్రస్తావించాము. వాటికికూడా న్యాయమైన, నిష్పాక్షికమైన విచారణ జరపడానికి వాసుదేవరావు గారు సిద్ధంగా వున్నారా అని మీ ద్వారా ప్రశ్నిస్తున్నాను. మొదలు విచారణ చేస్తే నేరస్థులు ఎవరో తేలుతుంది.

మిస్టర్ స్పీకర్ :—నరసింహారెడ్డిగారూ, మీకు రేపు అవకాశం వస్తుంది. వచ్చినప్పుడు మీరు ఈ విషయాలన్నిటిని గురించి మాట్లాడి అప్పుడు సవాల్ చేయ

వచ్చును. సుబ్బయ్యగారు కూడా ఈ విషయంలో అడ్జర్న్‌మెంటు మోషన్‌కు నోటీసు యిచ్చారు. అది వచ్చినప్పుడు మీరు కూడా మాట్లాడవచ్చును.

శ్రీ మాదే వెంకటనారాయణ : అధ్యక్షా, నిన్న నేను కూడా ఒక కాల్ అటెన్షన్ నోటీసు యిచ్చాను. నేను కూడా దానిపైన మాట్లాడడానికి అవకాశం యివ్వాలని కోరుచున్నాను.

DISCUSSION ON THE HAVOC CAUSED BY CYCLONE IN SRIKAKULAM AND COASTAL AREAS.

మిస్టర్ స్పీకర్ : [illegible]. Now we shall take up Two Hours discussion on the havoc caused by Cyclone in Srikakulam and coastal areas.

శ్రీ గౌ. లచ్చన్న : అధ్యక్షా, ఈ అక్టోబరు నెల 26 వ తేదీ రాత్రి ఒంటి గంటకు ప్రారంభమైనటువంటి ఈ తుఫాను భీభత్సం 28 వ తేదీ వరకు [illegible] శ్రీకాకుళం జిల్లాలోని టెక్కలి, సోంపేట, ఇచ్ఛాపురం తాలూకాలను [illegible] నాశనం చేసినదని నేను ముఖ్యంగా మనవి చేస్తున్నాను. అక్టోబరు 26, 27, 28 తేదీలలో ఇంత ఘోరమైనటువంటి భీభత్స కార్యక్రమం జరిగినప్పటికీ అది ప్రజలకు ఏ మాత్రం తెలియకుండా పోవడం [illegible]. [illegible] ఈ తుఫాను వచ్చినట్లుగా [illegible] తూర్పుగా [illegible] ఈ టెక్కలి, శ్రీకాకుళం, సోంపేట, ఇచ్ఛాపురం తాలూకాలలో భీభత్సం [illegible] ఒరిస్సా రాష్ట్రంలో వున్న గంజాం, కోరాపుట్ జిల్లాలలో కూడా [illegible] అస్తి నాశనం చేసి [illegible] తెలిసినది. అయితే ఆ వెంటనే 27 వ తేదీ సాయంత్రం నుండి రేడియోలో ఒరిస్సా రాష్ట్రంలో జరిగినటువంటి ఈ తుఫాను భీభత్సమును గురించి మాత్రమే తెలుసుకునే అవకాశం ప్రజలకు కలిగింది. ఆంధ్రరాష్ట్రంలో ఈ తుఫాను భీభత్సం ఆంధ్రప్రజలకు ఆ ప్రాంతంలో ఎంత దెబ్బ కొట్టిందనే విషయం మాత్రం, ఏ మాత్రం కూడా తెలియడం లేనటువంటి దౌర్భాగ్య పరిస్థితిలో మనం ఉండడమనేది చాలా శోచనీయమైనటువంటి విషయం. దీనికి కారణమేమిటి. అసలు నవెంబరు 1 వ తేదీ వరకూ ఆ తుఫాను దెబ్బ తిన్నటువంటి గ్రామాలకు పోయి చూడడానికి కూడా [illegible] నేను. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కూడా 7 వ తేదీన గాని [illegible] మెంబరుగారిని [illegible] స్థితిలో [illegible] ఈ తుఫాను భీభత్సము యొక్క పరిస్థితిని అక్కడి ప్రాంతాలలోని గ్రామ ప్రజలు గమనించడానికి వీలులేనటువంటి ఒక ప్రత్యేకమైనటువంటి దుస్థితి, శోచనీయ పరిస్థితి ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పడింది. ఈ తుఫానువల్ల దెబ్బతిన్నటువంటి ప్రాంతాలకు ఒక విధమైన దుస్థితి కలిగిందని మాత్రం నేను మనవి చేస్తున్నాను. అది చాలా విచారకరమైనటువంటి విషయం. దానికి ప్రభుత్వం ప్రత్యేకమైనటువంటి సమాధానం చెప్పవలసి వుంటుందని మనవి చేస్తున్నాను. ఈ తుఫానువల్ల సంభవించిన నష్టం ప్రభుత్వం వేసినటువంటి అంచనాలనుబట్టి సుమారుగా 12 కోట్ల 7 లక్షల 50 వేల రూపాయలని, ప్రభుత్వంవారు ఈ అంచనాలను అందాజ్‌గా హడావుడిగా ఏదో ఒక రిపోర్టు వ్రాదామన్నట్లుగానే, ఆలస్యంగా గుర్తించినందువల్ల కలిగినటువంటి లోపాన్ని సరిదిద్దుకొనే టట్లుగా హడావుడిగా, అందాజ్‌గా వేసినటువంటి అంచనాలే కాని, అది సరియైనటువంటి

అంచనా కాదని మాత్రం మనవి చేస్తున్నాను. ఏ రూపకంగాను మీరు అన్ని వివరాలలోకి వెళ్ళితే, ఇది 60 కోట్లువరకు నష్టము ఉంటుందని మనవి చేస్తున్నాను. గవర్నమెంటువారు కొబ్బెర తోటలు అంచనా 13 వేల ఎకరాలకు చెప్పుతున్నారు. ఈ 13 వేల ఎకరాల కొబ్బరి తోటలో వచ్చిన నష్టముయొక్క అంచనా వారు వేసినది 3,35,684 చెట్లు పోయినాయని. మామూలుగా బాటా కంపెనీవారు రూ. 37.99 న. పై. లని రేట్లు వేస్తూంటారు. ఆ విధంగానే వీరుకూడా సరిగా లెక్కపెట్టినట్లు 3,35,684 చెట్లు అని లెక్క వ్రాసినారు. ఈ రిపోర్టు జిల్లా కలెక్టరు వారు జిల్లా పరిషత్ సమావేశములో మొన్న 20 వ తేదీన పంచినటువంటి రిపోర్టు ప్రకారం మనవి చేస్తున్నాను. ఎకరాకు కనీసం 60 చెట్లు ఉండాలి. ఈ 60 చెట్లుగా మీరు లెక్కవేస్తే 7,80,000 కొబ్బెర చెట్లు ఉండాలి. ఏ ఒక్క తోటకు వెయ్యి చూచినా, 10,12 కొబ్బెర చెట్లుతప్ప అన్నీ కొబ్బెర చెట్లు పాతవి, ముసలివి, కొయ్యలు మాదిరిగా నిలబడి ఉన్నాయేతప్ప కాపు ఉన్నటువంటి చెట్టు ఎక్కడా లేవు. అన్నీ పాడైపోయినాయి. కనీసం నూటికి 70, 80 వరకు చెట్లు నాశనం అయినాయి. అందువల్ల 7,80,000 చెట్లు ఉండగలిగినటువంటి 13 వేల ఎకరాలలో 3,35,000 చెట్లు మాత్రం ఏమయినాయి అంటే ఇంక 4,50,000 చెట్లు బ్రతికి ఉన్నట్లుగా వారు లెక్క చెప్పుతున్నారు. ఇప్పుడు మామూలుగా రోజు రోజుకు కొబ్బెర తోటలు పెరుగుతూనే ఉన్నాయి, మామూలుగా కంది, వగైరా మెట్ట పైరులు వేస్తున్నటువంటి గుంటూరులో కూడా కొబ్బెర తోటలు పెంచుకొనే ఆచారము రోజుకు రోజుకు పెరుగుతున్నది. ఎంత తక్కువగా మీరు చూచినా 15 వేలు ఎకరాలకు తక్కువ లేవని మనవి చేస్తున్నాను. ఈ కొబ్బెర తోటలు. వాటిలో ఉన్నటువంటి 9 లక్షల పైచిల్లర చెట్లకు, కనీసం 7 లక్షలకు తక్కువ లేకుండా కొబ్బెర చెట్లు పడిపోవడం జరిగిందని నేను మనవి చేస్తున్నాను. వాటి విలువచూస్తే, ఒక్కొక్క చెట్టు కిమ్మత్తు 300 రూపాయలు ఉంటుంది. ఆ విధంగా చెట్టు ఒక్కంటికి 300 రూపాయలు చొప్పున కిమ్మతు కట్టి కొనుక్కోవడం జరుగుతున్నది తప్ప మరొక విధంగా కాదు. ఆ విధంగా మీరు లెక్కవేస్తే ఒక కొబ్బెర చెట్ల నష్టమే, 7 వేల కొబ్బెర చెట్లకు 300 రూపాయలు చొప్పున, 21 కోట్లు నష్టము అయిఉంటుంది అని మనవి చేస్తున్నాను. తరువాత కలెక్టరుగారి రిపోర్టు జీడి తోటలయొక్క నష్టముయొక్క వివరములు ఏమీ లేవు. సీమపెండలం దుంపలయొక్క గుడ్లు ఎన్ని నష్టం అయినాయో వారు లెక్క చెప్పలేదు. ఆదే విధముగా సముద్రపు ప్రాంతములో అంతా సర్వే తోటలు ఉన్నాయి. అవి ఎన్ని పోయినాయో వాటి నష్టాన్ని గురించి లెక్క లేదు. అరటి, మామిడి తోటలు పోయినాయని మాత్రం చెప్పారు. మామిడి తోటలు సరిగా అంచనా వేయలేదు. తరువాత పనసకూడా ఉన్నది. తరువాత మునగకూడా ఉన్నది. అటు కలకత్తాకు ప్రయాణం చేసేవారు, ఇటు మద్రాసుకు ప్రయాణం చేసేవారు పలాసా రైలుస్టేషనులో మునగ కాయలు కట్టలు కొనుక్కొంటారు. అక్కడ దాదాపు 3, 4 వేల ఎకరాలు మునగ తోటలు ఉన్నాయి. ఈ మునగ కాడలు అమ్ముకొని జీవనం చేసేవారు అనేక మంది రైతులు ఉన్నారు; దానిమీద ఆధారపడిన లేబరు చాలా ఉన్నది. వీటి యొక్క లెక్కలుకూడా వారు తీయలేదు. ఇక జీడి లెక్కలు నేను మనవి చేయాలంటే షుమారుగా 10 వేలు, 20 వేలు జీడి పిక్కలకు సంబంధించి పలాసా కేంద్రంలో

పరిశ్రమలు జరుగుతున్నాయి. విదేశాలకు వారు ఎగుమతి చేస్తున్నారు. అటువంటిది, అక్కడ యావత్తు జీడి తోటలు సంపూర్ణంగా నాశనం అయినాయి. ఒక్క జీడి తోటల నష్టమే లెక్క వేసుకొన్నా, సుమారు 1, 2 కోట్ల రూపాయలకు తక్కువ లేకుండా ఉంటుంది. 1, 2 కోట్ల రూపాయల జీడి పిక్కలయొక్క వ్యాపారము ఈ రోజు నాశనమైపోయింది. ఈ నాశనమైనటువంటి కొబ్బరి తోటలలో తిరిగి మరలా పూర్తి కాపు యివ్వగలిగినటువంటి చెట్లు రావాలంటే 12 సంవత్సరములు పడుతుంది. అదే విధంగా, జీడి తోటలు మళ్ళీ పూర్తి కాపు ఇచ్చేటటువంటి పరిస్థితి రావాలంటే 5 సంవత్సరాలు పడుతుంది. ఈ 5 – 12 సంవత్సరముల వరకు వారికి అక్కడ పడుతున్న లేబరుకు కలిగేటటువంటి నష్టము లెక్కవేస్తే అది అపారమని మనవి చేస్తున్నాను. ఒక కొబ్బరిచెట్ల విషయంలోనే కొబ్బరికాయలు దింపుడుకు, కొబ్బరి కాయల వలుపుకు మేటా 5, 6 లక్షల రూపాయలు సగటు తక్కువ కార్మికులకు ముట్టుతుంది. ఆ విధంగా కార్మికులలో మగవాళ్లు బ్రతుకుతూంటే, ఆడవాళ్ళు అన్ని కులాలవాళ్ళు, భూములు లేని వ్యవసాయ కూలీలు కొబ్బరి మట్టలు, తక్కువయినా మాత్రం కొనుక్కొని పీచు చేసి ఆ త్రాడు చేసుకొని అవి అమ్ముకొని బ్రతుకుతున్నారు. ఆ విధంగా ప్రతి కుటుంబము ప్రతి వారము సంతలతో 5, 6 రూపాయల వరకు త్రాడు అమ్ముకొని తద్వారా తమ జీవనము సాగించుకొంటున్నారు. ఆ విధంగా అక్కడ ఉన్న అనేక వేల మంది వ్యవసాయ కూలీలు, మత్స్య పారిశ్రామికులు, ఇంకా ఇతరత్రా వెనుకబడి ఉన్నటువంటి అనేకమంది, ఈ ఒక్క కొబ్బరి పరిశ్రమ, జీడి పరిశ్రమ మీదనే ఆధారపడినటువంటి వారందరికి 5 నుండి 12 సంవత్సరముల వరకు ఉపాధి లేనటువంటి పరిస్థితి వచ్చింది. ఈ అంచనాలు కూడా ప్రభుత్వంవారు సరిగా తీయలేదు. ఇవేమీ చేయకుండా ఒక్క రైల్వేస్‌కు జరిగినటువంటి నష్టమే 1, 2 కోట్లు ఉంటుందని చెప్పుతున్నారు. అది కాకుండా టెలిఫోన్లు, టెలిగ్రాఫ్స్, రోడ్డు, బ్రిడ్జస్ ప్రభుత్వ బిల్డింగ్సు ఇవన్నీ ఉన్నాయి. వెయ్యికి చిల్లర మైనర్ ఇర్రిగేషన్ సోర్సెస్ నష్టం అయినాయి. 300 కు పైగా మేజర్ ఇర్రిగేషన్ సోర్సెస్ నష్టం అయినాయి. వీటన్నింటిని లెక్క సరిగా వేసుకొంటే, ఎంత తక్కువగా వేసుకొన్నా, వీటి నష్టము 60 కోట్లకు తక్కువగా లేదని మనవిచేస్తున్నాను. ఇవిపోతే, అక్కడ జరిగినటువంటి భీభత్సము. ఆ సముద్ర ప్రాంతములో ఉన్న మత్స్య పారిశ్రామికుల గ్రామాలన్నిటికి 7 రోజులనుంచి 10 రోజులవరకు మెయిన్స్‌తో సంబంధాలు పోయి నయి. వారికి ఏ విధమైన రాకపోకలకు అవకాశములు లేనందున 3, 4 రోజులవరకు అక్కడ అనేకమంది పస్తులు పండేటటువంటి సందర్భం ఏర్పడింది. ఇది, ఇక్కడ ఉన్నటువంటి సోంపేట, ఇచ్ఛాపురము ఈ రెండు తాలూకాలు పూర్తిగా తదితర ప్రాంతాలతో టెలిగ్రాఫ్, టెలిఫోన్ సంబంధాలు గాని, ఎలక్ట్రిసిటీ సప్లై గాని, బస్సులుగాని ఏమీ లేకుండా వారము రోజులు వరకు అవి ద్వీపాలుగా ఉండిపోవడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి లేబరు మాత్రము అక్కడ పడిపోయిన కొబ్బరి చెట్ల యొక్క కంద తీసుకొంటూ కాలక్షేపము చేసుకొనేటటువంటి పరిస్థితి ఏర్పడిందని మనవిచేస్తున్నాను. ఆ విధమైన ఘోరమైన భీభత్సము అక్కడ జరిగింది. ఈ సందర్భములో మన కేంద్ర ప్రభుత్వానికి చెందినటువంటి డిప్యూటీ మినిస్టరు, బి. ఎస్. మూర్తి గారు 30 వ తేదీ శ్రీకాకుళం రావడం సంభవించింది. వారు కలకత్తా

మీదుగా రైలులో రావలసినటువంటివారు, రైల్వే రహదారులు సరిగా లేనందువలన, సరాసరిగా విమానంలో విశాఖపట్టణానికి రావడం జరిగింది. వారికి ఒక అడ్రసు ప్రెజెంటుచేయడానికి ఒక జిల్లా పరిషత్ సమావేశం 30 వ తేదీన ఏర్పాటుచేశారు. నేను అంతకుముందు గుంటూరు, నెల్లూరు జిల్లాలలో తిరుగుతూ 23 వ తేదీ సాయంత్రానికి శ్రీకాకుళం చేరడం సంభవించింది. అక్కడ చేరేసరికి ఈ ఘోరమైన వార్తలు విన్నాను విన్న తరువాత కలెక్టరుకు ఫోన్‌చేస్తే. 28 వ తేదీ సాయంత్రం, కలెక్టరు నాకు ఇన్‌ఫర్మేషన్ లేదన్నాడు. మరి రహదార్లు సౌకర్యాలు ఏమీ లేవు. ఏదైనా సహాయం చేస్తారా నేను ఆ ప్రాంతానికి వెళ్లతాను అని అడిగితే, అందుకు కలెక్టరుగారు ఈ విధంగా Collector's P. A. గారు బి. ఎస్. మూర్తిగారిని receive చేసుకోడానికి ఈరాత్రి car తీసుకొని పలాసాకు వెళ్లతున్నారు గనుక వారిని contract చేయండి. అందులో మీకు lift ఇస్తారని అంటే నేను P.A.ను contact చేసినాను, ఇక్కడ మీరు గమనించవలసింది ఏమిటంటే, 27వ తేదీనుంచి రాకపోకలు లేవు, రైళ్లు నిలిచిపోయినాయి. అటువంటప్పుడు కలెక్టరుగారు 28 వ తేదీ రాత్రి ఈ విధంగా P. A. బి. ఎస్. మూర్తిగారిని receive చేసుకోడానికి వెళ్లతున్నారు, మీరు కూడా వెళ్లండి అని అంటె, దీనిలో ప్రత్యక్షంగా కన్పడుతున్నది. ఏమిటంటె, రైల్వే రాకపోకలు స్థంభించిపోయినా కూడా కలెక్టరుగారు అది అప్పటికికూడా గుర్తించ లేదు, 28 వ తేదీ రాత్రివరకు కూడా ఆ రాత్రి 10 గంటలకు వారికి ఒక ప్రత్యేకమైన message వచ్చింది, ఈ విధంగా రైళ్లు లేవు కాబట్టి నేను సరాసరి విశాఖపట్నము వెళ్లతున్నాను అని. అప్పుడు పలాసా వరకు వచ్చినటువంటి P. A. గారిని తిరిగి వెంటనే శ్రీకాకుళముకు రమ్మని వారు ఒక message పలాసాకు పంపించినారు. ఈ సందర్భంలో గవర్నమెంటు ఉద్యోగులైతేనేమి, మరి రేపు ప్రొద్దున మంత్రిగారు అయితేనేమి, చెప్పవచ్చు రాకపోకలు అన్నీ తెగిపోయినందువల్ల ఎవరికి తెలియలేదని.. కాని ఇంతకంటె ఘోరమైన భీభత్సం ఒరిస్సాలో జరిగింది. వారు వెంటనే 27 వ తేదీన రేడియోలో జరిగిన భీభత్సం గురించి దేశానికంతటికి ప్రచారం చేయడమే కాకుండా, అక్కడ ఇంత భీభత్సం జరిగిందని కేంద్ర ప్రభుత్వము గుర్తించేటట్లుగా, వారి సహాయం త్వరగా అందేటట్లుగా ఒరిస్సా ప్రభుత్వము చేయగలిగితే, మన ఆంధ్ర ప్రభుత్వము ఆ మాత్రం చేసుకోలేని పరిస్థితి ఉండడం ఎంతటి శోచనీయమైన పరిస్థితో తమరు గమనించాలని మనవిచేస్తున్నాను. మీదు మిక్కిలి, 30 వ తేదీన ఉదయము బి. ఎస్. మూర్తి గారికి ఇచ్చిన సన్మాన పత్రంలో ఈ పరిస్థితి గురించి ఒక మాట అయినా వ్రాయలేదు, ఆ ఉదయమే వ్రాసినటువంటి ఆ సన్మాన పత్రములో, ఆ ఉదయమే వ్రాసి roneo చేసినటువంటి సన్మాన పత్రములో 27, 28, 29 తేదీలలో జరిగినటువంటి ఘోరమైన భీభత్సం గురించి ఒక మాటకూడా, అది జరిగి మూడు రోజులయినా కూడా 30 వ తేదీ మంత్రిగారికి ఇస్తున్న జిల్లా పరిషత్తు సన్మాన పత్రములో ఒక మాట కూడా లేకుండా, ఇదేదీ జరగనట్లుగా ఏదో త్రిశంక స్వర్గములో ఉన్నట్లుగా వ్యవహారం చేసినట్లు కలెక్టరుగారు, తదితర అధికారులు గాని ఈ భీభత్సం గురించి ఒకమాట కూడా చెప్పకపోతె, ఆ జిల్లా పరిషత్తు meeting లో ఏమిటి ఈ అన్యాయము, అక్కడ ఒరిస్సాలో ఇంత క్రమంగా జరిగింది, రేడియోలో చెప్పడం, కేంద్ర ప్రభుత్వము పరిగెత్తుకొని రావడం, ఈ హడావిడి అంతా అక్కడ జరుగుతూ

ఉంచారు. ఇక్కడ మనము ఇక్కడి పరిస్థితి [illegible] అని [illegible] తీరనటువంటి లోటు అవుతుందని ప్రజలు [illegible] వ్రాసి పంపిస్తామని అన్నారు. తర్వాత వ్రాసి పంపిస్తామని దీనితో మాట్లాడారే గాని దానిని గురించి ఆతురతగాని ఆందోళనగాని వ్యక్తపరచలేదు. [illegible] ఈ తీర్మానమైనా పాస్ చేయండి అని ఒక తీర్మానం ప్రతిపాదిస్తే ఆ తీర్మానం పాస్ చేశారుగాని దానికి తగిన చర్యలు మాత్రం తీసుకోలేదని నేను బాధాకరంగా మనవిచేస్తున్నాను. ఇటువంటి ఘోరం జరిగింది. వెంటనే మనంవెడితే నాకు టూరు [illegible] నేను కలెక్టర్‌గారితో చెప్పాను. ఎక్కడి వెడుతున్నాము; టెక్కలిలో డిన్నర్‌పార్టీ ఉన్నదికదా, [illegible] వస్తారుకదా, అక్కడనుండి వెడదామని కలెక్టరుగారు నాతో [illegible] డిన్నర్ పార్టీ నుండి ప్రోగ్రామ్ కేన్సిల్ చేసుకొని కలెక్టరుగారు తిరిగివచ్చారు. అంతేకాదు, 31 వ తేదీ వస్తానని సోంపేటకు మెసేజ్ పంపించి సోంపేట తాలూకా కచేరీలో స్థానిక అధికారులు అంతా కాచుకొని ఉండగా తిరిగి [illegible] వారు లేకుండా- వారక్కడికి వెళ్లటం మానివేసి, 1వ తేదీ, 2వ తేదీ ఎక్కడో [illegible] ఇన్‌స్పెక్టర్ యొక్క అత్యాచారాలుగురించి విచారించు [illegible] వెళ్లగలిగారు. అంతేగాని, వారు యీ తుఫాన్ బాధితులయొక్క పరిస్థితుల విచారణకు వెళ్లలేకపోవటం జరిగింది. "నేను 3వ తేదీ రాత్రి ఇచ్ఛాపురం చేరాను; 4వ తేదీ తుఫాన్‌బాధితుల గ్రామాన్ని చూశాను" అని వారు స్వయంగా జిల్లాపరిషత్ సమావేశంలో [illegible] తుఫాన్ బాధితులగురించి వారిచ్చిన నోట్‌లోనే వ్రాసుకొన్నారు. అంటే యీ తుఫాన్ బీభత్సము జరిగిన 9 రోజులవరకుకూడ కలెక్టర్‌గారికి తుఫాన్ బాధిత ప్రాంతాలు స్వయంగా చూడటానికి సాధ్యపడలేదనేది వారియొక్క రిపోర్టువల్లనే ప్రత్యక్షంగా రుజువవుతున్నదని మనవిచేస్తున్నాను. ఈ విధంగా అశ్రద్ధ జరగటంవల్ల గవర్నమెంట్‌కు 30వ తేదీ టెలిగ్రామ్ ఇవ్వటం జరిగింది. 1వ తేదీన, 3వ తేదీన టెలిగ్రామ్ ఇచ్చాము. "నేను 30వ తేదీన ఒక వైర్‌లెస్ మెసేజ్ గవర్నమెంట్‌కు పంపించినానని" కలెక్టర్‌గారు తమ రిపోర్టులో చెప్పారు. కాని గవర్నమెంటు మాత్రం 6వ తేదీవరకు కదలలేదు. 7వ తేదీ బోర్డుమెంబర్‌గారు వచ్చారు. 6వ తేదీవరకు గవర్నమెంటు చలనం లేదు. ఇంత బీభత్సములో జరిగితే సుమారు 11 రోజులవరకు గవర్నమెంటులో చీమకుట్టినట్లుకూడ తీసుకోలేదని చెప్పటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇంతటి జాప్యం జరిగింది. ఇంత జాప్యం జరగటం నిజంగా బాధాకరమైనది. విషాదకరమైన, ఉపేక్ష, అశ్రద్ధ, బాధ్యతారహితమైన ధోరణి, విధానము అటు జిల్లా అధికారులలో, గవర్నమెంటులో కూడ జరిగిందని చెప్పటానికి నేను చాలా బాధపడుతున్నాను. ఈవిధంగా అన్యాయం, అక్రమం జరిగింది. ఈ జరిగిన అన్యాయంగురించి -ఇందులో పాలిటిక్స్ వచ్చాయని చెప్పటానికి నేను చాలా విచారపడుతున్నాను. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులవారు "కలెక్టరుగారు బ్రహ్మాండంగా కృషిచేశారు; అట్టి పరిస్థితిలో యీ స్వతంత్రపార్టీవారు ఎక్కడ ఉన్నారు." అని ఒక పత్రికాప్రకటన ఇచ్చారు. కలెక్టరుగారు ఒక స్టేటుమెంట్ ఇచ్చారు. వ్యవసాయ శాఖామంత్రిగారు—తిమ్మారెడ్డిగారు—హఠాత్తుగా యీ సంగతి తెలిసి పరుగెత్తుకొని వచ్చారు. 10, 11 తేదీలలో—వర్షంపడుతున్నా—వారు గ్రామాలన్నీ తిరిగారు.

తిరిగివచ్చి, విశాఖపట్నంలో విమానం ఎక్కి వచ్చినపుడు—ఆ 13వ తేదీనాడే విశాఖపట్నంనుండి స్వకీయ విలేఖరి అని కలెక్టర్‌గారు ఒక స్టేటుమెంటు ఇచ్చారు. "ప్రభుత్వ ఉద్యోగులు సరిగా పనిచేయలేదని యీవిధంగా శాసన సభ్యులు విమర్శిస్తే గవర్నమెంటు ఉద్యోగులు పనిచేయటమే మానివేస్తారు సుమా" అని వార్నింగ్ ఇస్తూ ఆయన ఒక పొలిటికల్ స్టేటుమెంటు ఇచ్చారు. ఇది తిమ్మారెడ్డిగారు సలహా ఇచ్చారా, లేదా అన్నది నాకు తెలియదు గాని—విశాఖపట్నంలో ఉన్న వినికిడి ఏమిటంటే—"నామీద రంగాగారు స్టేటుమెంటు ఇచ్చారు. ఏమిటండీ మీ సలహా" అంటే "మీరొక స్టేటుమెంటు ఇవ్వండి" అని తిమ్మారెడ్డిగారు చెప్పారని చెప్పి—విశాఖపట్నంలో యీ రోజు నేను విన్న వార్త. అది నిజమా, అబద్ధమా అన్నది నేను చెప్పలేను. అది నిజమైతే మాత్రం—తిమ్మారెడ్డిగారు కలెక్టరుకు—అటువంటి రాజకీయ నాయకుల కంటెంటు సలహా ఇస్తారని నేను అనుకోను. ఒకవేళ ఇచ్చి ఉంటే మాత్రం—అంతకంటె ఘోరమైన అన్యాయం మరొకటి లేదని నేను మనవి చేస్తున్నాను.

కలెక్టర్‌గారి స్టేటుమెంట్ తమకు నేను చదివి వినిపిస్తాను. తమరు పరిశీలించండి. తుపాన్ పీడితులకు సహాయం అందజేయటంలో తోడ్పడటానికి మారుగా వివాదానికి దోహదం చేసే పై వార్తలపట్ల జిల్లా పెద్దలు బాధపడుతున్నారు అని కలెక్టర్‌గారు చెబుతున్నారు. జిల్లా పెద్దలు ఎవరెవరు బాధపడుతున్నారో కలెక్టర్‌గారికే తెలుస్తుంది. అంతేకాకుండా—దీనివల్ల బాధితులకు సహాయం అందజేయడంలో అధికారుల శ్రద్ధ తగ్గవచ్చునని కలెక్టర్‌గారి స్టేటుమెంట్ ఉంది. బోర్డు మెంబర్ విఠల్‌రావుగారు శ్రీకాకుళం జిల్లాలో పర్యటన చేశారు. కాలినడకన చాలా గ్రామాలు తిరిగారు. వారు ఒక స్టేటుమెంట్ ఇచ్చారు. వారి స్టేటుమెంట్ కూడా విశాఖపట్నంనుండి వచ్చింది. ఆ స్టేటుమెంట్‌లో వారు స్పష్టంగా చెప్పారు. శ్రీ ఆర్. విఠల్‌రావుగారు వచ్చిన 24 గంటలలోనే సహాయం విషయంలో చాలా ఉదారంగా నిర్ణయాలు తీసుకొన్నారు; మంజూరు కాగలవనే నమ్మకంతో శ్రీ బి. ఆర్. కె. శాస్త్రిగారికి—సహాయం అందజేయవలెనని రాజగోపాలరావుగారికి చెప్పారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రాజగోపాలరావుగారు చెప్పిన మేరకు సహాయం అందజేయవలసినదిగా విఠల్‌రావుగారు కలెక్టర్‌గారికి సలహా ఇచ్చారని ఒక స్టేటుమెంట్. ఏమిటండీ, మీమీద యీ వార్త వచ్చింది, నిజంగా మీరు అన్నారా—అని తిమ్మారెడ్డిగారిని—మా తాలూకాలో పర్యటన చేస్తున్నప్పుడు సోంపేటలో కొంత మంది మిత్రులు అడిగారట. అడిగితే—ఏ పూలో వ్రాసుకొన్నదానికి నేను బాధ్యుడను కాను అన్నారట. "మీరు ఆ విధంగా సెలవిచ్చారట; సంతోషమే గాని, పత్రికలలో ఆ వార్త ఉన్నంతకాలం యీ దురభిప్రాయం మీమీద ఉండిపోతుంది కాబట్టి దయచేసి దీనిని పత్రికలలో ఖండించండి—అని నేను వారికి ఉత్తరం వ్రాశాను. వారికి ఆ ఉత్తరం స్వయంగా అందజేశాను. ఆ ఉత్తరానికి యీ రోజువరకు—అందినట్లు ఎక్నాలెడ్జుమెంట్ లేదు. కాంట్రడిక్షన్ లేదు. దానిబట్టి అది నిజమని నేను నమ్మాలా—లేదా, అన్నది తమరే ఆలోచించాలి. ఈ విధంగా ఘోరమైన బీభత్స పరిస్థితి వచ్చినపుడు జరుగుతున్న సహాయ కార్యక్రమాలు రాజకీయ ముఠాలకు, రాజకీయ ఎత్తుగడలకు ఉపయోగం అయ్యేటట్లుగా చేసుకోవాలనే ప్రయత్నం ప్రభుత్వ

ఉద్యోగస్థులే చేసే స్థితి వచ్చిందంటే ఇందులో మంత్రులయొక్క సహాయం, ప్రోత్సాహం ఉన్నదా లేదా అనేది నాకు చెప్పటానికి ఏమీ ఆధారం లేదు; కాని ఇంతకంటె ఘోరమైన పరిస్థితి ఇంకోటి లేదని మాత్రం మనవిచేస్తున్నాను. మా జిల్లా కలెక్టర్‌గా ఉన్న బి. ఆర్. కె. శాస్త్రిగారిని గురించి నేను ఇతరత్రా ఆ విషయాలు గురించి ప్రసంగం చేయదలచుకోలేదు. ఇక్కడ హైదరాబాద్‌లో చాలా కాలం పెద్ద స్థానాలు ఆక్రమించి ఉన్న పెద్ద ఉద్యోగి. ఆయన చరిత్ర అందరికీ తెలిసిన చరిత్ర అవునో, కాదో నాకు తెలియదుగాని, యీ రోజున తుఫాన్ బీభత్సం సందర్భమున—స్వయంగా వారికి 30 వ తేదీన చెప్పుకొంటే, 4 వ తేదీవరకు వారు కదలలేదంటే—ఇది బాధ్యతా రహితమైన చర్య అవుతుందో కాదో తమరే ఆలోచించండి. దీనిమీద మంత్రిగారు సమాధానం చెప్పవచ్చును. ఉద్యోగస్థులమీద ఏదైనా అపవాదు వచ్చినా, ఎలిగేషన్ వచ్చినా డిఫెండ్ చేయటానికి మంత్రులు తప్పకుండా పూను కొంటారు. అది సహజమైన మర్యాద—అది అందరికీ తెలిసినదే. అయితే నేను వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. నేను చేసిన ఎలిగేషన్స్‌పై మీరు బహిరంగ విచారణ పెట్టండి. నేను చేసిన ఎలిగేషన్స్ రుజువు చేయలేకపోయినప్పుడు యీ సభా ముఖంలోనే నేను క్షమాపణ చెప్పుకోవటమే కాదు; ఎటువంటి ప్రాయశ్చిత్తానికైనా నేను సిద్ధంగా ఉన్నానని మనవిచేస్తున్నాను. ఇంత బీభత్స పరిస్థితి ఏర్పడినప్పుడు జిల్లా అధికారి 9 రోజులవరకు కదలకపోవటము అంటే—అంతకంటే శోచనీయమైన విషయం ప్రపంచంలో మరొకటి ఉంటుందని నేను అనుకోను. ప్రభుత్వం కావాలనే విస్మరించి, దానికి మద్దతు ఇవ్వదలచుకొంటే రేపు చరిత్ర దానికి సమాధానం చెప్పాలి. ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. పశువుల చావులు గురించి జిల్లా అధికారులు అంచనాలు హడావుడిగా తయారు చేశారు. అధికారులు ఆలస్యంగా గుర్తించినందువల్ల జరిగిన లోపం ఇది. మొదటే గుర్తిస్తే యీ లోపం జరిగేది కాదు. అఫీషియల్ రిపోర్టు ఆలస్యంగా వచ్చినందు వల్లనే—నిజంగా అంత నష్టం జరిగిందా—అని ప్రభుత్వం ఆలోచించటానికి అవకాశం ఏర్పడిందని నేను ఊహిస్తున్నాను. కలెక్టరుగారు వారి report లో వ్రాసియున్నారు. నేను 30 వ తేదీనే wireless message పంపించాను అని. కాని ప్రభుత్వం ఆ wirless message ని serious గా notice చేయలేదు అన్నట్లుగా కనబడుతున్నది. Serious గా notice చేస్తే వెంటనే 31 వ తేదీనే చర్య ప్రారంభం కావలసియుండెను. 6 వ తేదీవరకు యిక్కడ కదలిక రాలేదు. కారణం సరైనటువంటి నమ్మగలిగిన అధికార report ప్రభుత్వానికి అందకపోవడమే లోపమేమోనని అనుకుంటాను. అధికార report అందిన వెంటనే ప్రభుత్వం కదిలింది. బోర్డు మెంబరుగారిని పంపించారు. బోర్డు మెంబరుగారు చాల బాధపడుతూ, ఆవేదన పడుతూ ఏమిటి యింత ఘోరం అని చేయగలిగినదంతా అధికారంలో వున్నదంతా చేశారు: చేయలేదనికాదు. కాని ఈరోజు జరిగినటువంటి relief work మాత్రం తగినంతగా జరగలేదని నేను చెప్పవలసియుంటుంది. నేను ముఖ్యమంత్రిగారితో కలుసుకుని చెప్పాను. ప్రభుత్వం గుర్తించడం ఆలస్యంచేసినది. అది ఘోరమైన నేరం. గుర్తించటం జరిగినతరువాత జిల్లా అధికారులు చురుకుగా తిరుగుతున్నారు. కాని యివ్వగలిగినంత సహాయం యివ్వటంలేదు. 50 లక్షలు

యిచ్చినది ప్రభుత్వం, ఇచ్చినందులకు కృతజ్ఞులం. మొన్ననే మత్స్యపారిశ్రామిక మంత్రిగారు, మేము హైదరాబాదుకు ప్రయాణమై వస్తూవుంటే వారు హడావిడిగావచ్చి వీలైనంతవరకు గ్రామాలు తిరిగివచ్చారు. వారికికూడా మా కృతజ్ఞతాభివందనములు అందజేస్తున్నాను. పని చేసినంతవరకు మేము గుర్తించడంలేదని, గౌరవించడం లేదని మేము కృతజ్ఞతలు తెలియజేయడంలేదనేదికాదు. గుర్తించడంలో జరిగిన జాప్యం క్షమించరానిదని నేను పదే పదే మీకు మనవిచేస్తున్నాను. చాల ఘోరమైన అపచారం జరిగింది. ఆ అపచారానికి తగిన చర్య తీసుకోవలసిన అవసరం ఉన్నది. Relief measures గురించి నేను ఒక మాట మనవిచేయాలి. ఇళ్ళు కూలిపోయినవారికి తక్కువలో తక్కువ 50 రూపాయలనుండి, బాగా కూలిపోయినవాటికి 200 రూపాయలవరకు యివ్వండి అని బోర్డు మెంబరుగారు వచ్చినవెంటనే ఈ బాధితులకు నిర్ణయం యివ్వడంతో, దానిప్రకారం 8వ తేదీనుంచి సహాయం అందజేయడానికి ప్రయత్నించారు. నేను 20 వ తేదీవరకు జిల్లాలో ఉండి వచ్చాను. అక్కడ తాలూకాలో ఉన్నటువంటి ప్రభుత్వ సిబ్బంది చాలదని యితర తాలూకాలనుంచికూడ కలెక్టరుగారు కొంత సిబ్బందిని తరలించినప్పటికీ అక్కడ జరిగిన ఘోరమైన భీభత్సమునుబట్టి బాధితులసంఖ్య లక్షలాదిగా ఉండటంవలన బాధితులందరికి సకాలంలో సహాయం అందజేయడానికి ఈ సిబ్బంది చాలదని మనవిచేస్తున్నాను. సిబ్బందిని యింతకు 4 రెట్లు అయినా పెంచాలి. తమరు ఒక విషయం గమనించాలి. Free rice supply చేశామని report లో వ్రాశారు. ఒకరోజే జరిగింది 15రోజులవరకు చేయాలని orders వేశామని కలెక్టరుగారుreport లో వ్రాశారు అక్టోబరు 27, 28 తేదీలలో ఈ భీభత్సం జరిగితే, 11 రోజుల తరువాత నవంబరు 6 వ తేదీన కొన్ని గ్రామాలలో ఉన్న మత్స్య పారిశ్రామికులకు, plains లో ఉన్న హరిజనులకు ఒకరోజుకు సరిపోయినట్లుగా కె. జి. బియ్యంమాత్రం బట్వాడా జరిగింది. అదికూడా అన్ని గ్రామాలలో జరగలేదు. ఇది ఈ నెల 20 వ తేదీవరకు ఉన్న వాస్తవ పరిస్థితి. ఇది ఎవరూ కాదనడానికి వీలులేనటువంటి నగ్నసత్యం అని మనవి చేస్తున్నాను. 6 వ తేదీనుండి సహాయం అందజేయడం ప్రారంభం అయింది, కాని ఆ సహాయం అందరికి అందడానికి నెలలతరబడి పడుతున్నది. ఈ రోజున 25 వ ఉన్నాము. ఈరోజుకు నెల రోజులు అయింది, ఇప్పటికి ఇస్తాము అనుకొన్నవారికి బియ్యం అందలేదు. కలెక్టరుగారు 4 వ తేదీన గ్రామాలకు వచ్చి 6 వ తేదీన బియ్యం పంపించారు. 6 వ తేదీన వారికి ఉన్న బియ్యం తక్కువ కావచ్చు, అవి హరిజనులకు మత్స్య పారిశ్రామికులకు అందివ్వమని అన్నారు. అదేరకమైన సాంఘిక పరిస్థితిలో, ఆర్థిక దుస్థితిలో ఉన్న యితర వెనుకబడిన తరగతులు, వ్యవసాయకూలీలు పస్తులు పడినవారు ఉన్నారు. వారి పొరుగున వున్నవారికి అందుతున్నాయి. వారికి అందడంలేదు. అందువల్ల బియ్యం సరఫరా అనేది భూములు లేనటువంటి నిరాశ్రయులైన వ్యవసాయకూలీలు అందరికి అందజేయడం న్యాయముగాని కొంతమందికి అందజేసి మేము పేదలందరికి బియ్యం పంచాము అని వ్రాసుకోవడంమాత్రం ఆత్మవంచన అవుతుందని మనవిచేస్తున్నాను. అందువల్ల బియ్యం సరఫరా వారికి అందజేయమని మనవి చేస్తున్నాను. ఇళ్ళకు యిచ్చారు. పశువులశాలలు అని పేరు వ్రాసినంతమాత్రంచేత వారికి యివ్వలేదు. ఒక యింట్లో యిద్దరు అన్నదమ్ములు వుంటే ఒకరు తల్లిదండ్రులతో ముందువున్న గుడిసెలో కాపురం చేస్తే, ఒకరు వెనక పశువులశాలలో వంటచేసుకొని కాపురం చేస్తున్నటువంటి విషయం: ఇది అన్ని గ్రామాలలో వున్న పరిస్థితే. అందరికి

తెలిసిన నగ్నసత్యం. దాని సమస్యలను అని మేము గ్రహించినప్పటికీ దానికి సహాయం అందజేయడం లేదు. దానికి సహాయం ఇచ్చినా సరిపోలేదు అన్నారు. ప్రత్యేకంగా తుపాను బాధితుల విషయంలో మామూలుగా అప్లికేషను చేస్తున్న సహాయ విధానం కంటె ఎక్కువ స్థాయిలో సహాయ విధానాన్ని అంగీకరిస్తూ, ఆర్థిక ఆదాయం అనే condition ను ఒప్పుకుంటూ - పశువుల కాలకు మాత్రం యిది వర్తించదు అని చెప్పుతూ ఆ చిన్న హింసపాటు ఎందుకు ఉంచినారో నాకు అర్థం కాలేదు. పశువుల కాలలో కాపురాలు చేస్తున్నవారు ఉన్నారు. అందుచేత వారికి కూడ ఈ సహాయాన్ని అందజేసేటట్టుగా ప్రభుత్వం ఆలోచించవలసి యుంటుందని మనవి చేస్తున్నారు. పశువులు, గొర్లు పోగొట్టుకున్నవారు ఉన్నారు. మత్స్యకార కార్మికులకు, తెప్పలనేవి పోగొట్టుకున్నా. చిన్న చిన్న పడవలు, చిన్న చిన్న వలలు, inland fisherman కు చిన్న పడవలు ఉంటాయి. Sea fishermen కు ఒకరకమైన పడవలు ఉంటాయి. చిన్న చిన్న పడవలకు సంబంధించినంతవరకు ఉచితంగా సహాయం చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందని మంత్రిగారు ప్రకటన చేసినారు. అందుకు నేను కృతజ్ఞత తెలియజేస్తున్నాను. కాని పెద్ద బోట్లు, పెద్ద వలలు ఉన్నవారికి సహాయం అందజేయడం అవసరం, కనుక వారికి 50% subsidy యిచ్చి, 50% interest free loan యిచ్చే ఏర్పాటు చేయడం అవసరమని మనవి చేస్తున్నాను. పశువులు పోగొట్టుకున్నవారు ఉన్నారు. మంత్రిగారు స్వయంగా చూశారు. వారి కుటుంబాలనుకూడ పరామర్శ చేశారు. సుమారు 14 కుటుంబాలు ఉన్నాయి. పాలవ్యాపారం చేసుకొనేవారు. తుమ్మపుడం అనే గ్రామంలో hybrid ముర్రగేదలను తీసుకొని ఎక్కువ పాలవ్యాపారం చేసుకొని బ్రతుకుతున్న ఆ కుటుంబాలవాలకు 80 గేదెలు ఒక్క మారుగా, కొట్టు లంకెలు వేసినందువల్ల రాత్రిపూట కొట్టుకపోవడం జరిగింది. అలో లక్ష్మణా అని మంత్రిగారి దగ్గరకువచ్చి ఏడ్చారు. మంత్రిగారుకూడ పరామర్శ చేశారు. వారికి rehabilitation కు తగినంత సహాయం చేయాలి. రూ. 1,400, 1,500, 2,000 ఖరీదుచేసే బర్రెలను తెచ్చుకొని వాటితో కాలం గడుపుతున్నారు. సర్వం అందులో పెట్టేశారు. ఇళ్ళు పోయినాయి బర్రెలు పోయినాయి. అందువల్ల వారికి కూడ సహాయం అందజేయవలసియుంటుంది. కాయగూరల తోటలు పండించుకొనేవారికి మామూలుగా సహాయం అందజేయాలని మంత్రిగారు సలహా యిచ్చారు. అదేవిధంగా తదితర షరతులు యిచ్చేటప్పుడు పశువులకాలవారికి మాత్రం ఈ సహాయం అందజేయడానికి వీలులేదనే ఈ షరతు మాత్రం చాల బాధాకరమైన షరతు. దీనికికూడ extension చేయాలని నేను మనవి చేస్తున్నాను. కలెక్టరుగారు యిచ్చిన report ను బట్టి నాకు తెలిసినది ఏమంటే — గవర్నమెంటువారు కోటి 50 లక్షల రూపాయలు అదనంగా permanent relief గురించి sanction చేస్తే సరిపోతుందని వారు వ్రాసినారు అది చాలదని నేను మనవి చేస్తున్నాను. Payment of cost relief to persons whose houses were collapsed 20 లక్షలు యిచ్చి ఉన్నారు, కలెక్టరుగారు యిచ్చిన లెక్కలు 18,137 యిళ్ళు పోయినట్లుగా వారు ఒప్పుకుంటున్నారు. 18,137 యిళ్ళు కూలిపోవడం గాని, దెబ్బతినడంగాని జరిగిందని కలెక్టరుగారి report లో లెక్కలు ఒప్పుకుంటున్నారు. ఈ దరిములా జరిగిన లెక్కలు యిందులోలేవు. తిమ్మారెడ్డిగారు

మా జిల్లాలో పర్యటన చేస్తున్నప్పుడు వచ్చిన వర్షాలలో దెబ్బతిన్న యిళ్ళ సంఖ్య యిందులో చేర్చబడలేదు. రెండవమారు వచ్చిన తుఫాను అది. అందువల్ల ఈ లెక్కలు ఏ మూలకు చాలవని నేను మనవి చేస్తున్నాను. 50 లక్షల వరకు యిళ్ళు పోయినవారికే యిప్పుడు గవర్నమెంటువారు యిచ్చిన సహాయం సరిపోతుందని మనవి చేస్తున్నాను. Free supply of rice ఏదో sectional గా చేయడానికి ఉద్దేశించి 3 లక్షల రూపాయలు యిస్తే సరిపోతుందని అంటున్నారు. ఆ 3 లక్షల రూపాయలు 10% labourers కైనా చాలవు. కాబట్టి కనీసం అది 10 లక్షలకు పెంచవలసియుంటుంది. అలాగే cash relief గురించి, మామూలు fishermen గురించి లక్ష 50 వేలు recommend చేసి ఉన్నారు. ఎంతటి ఘోరమైన భీభత్సం జరిగిందో మంత్రిగారు స్వయంగా వెళ్ళి చూశారు. లక్ష. 50 వేలు 4, 5 గ్రామాలకే సరిపోతుంది.

అందువల్ల, దీనిని కనీసం నాలుగు రెట్లు పెంచవలసి వుంటుంది. ఇవన్నీ హడావుడిగా తయారుచేసి పంపిన లెక్కలేగాని, సరియైన లెక్కలు, సంపూర్ణమైన లెక్కలు కావని మాత్రం నేను మనవిజేస్తున్నాను. ఇంక, పంచాయితీ సమితి, జిల్లా పరిషత్తు స్కూలు బిల్డింగులకు సంబంధించి వారు వ్రాసినది — లక్షాయాభై వేలు యిస్తే సరిపోతుంది అంటున్నారు. ఒక్క సోంపేట హైస్కూలుకే యాభై వేలు అవుతుందని నా మనవి. లైబ్రరీ హాలు పడిపోయినది. పుస్తకాలు నాశనమైనవి. రెండు షెడ్స్, మెషినరీ షెల్ఫ్ కూలిపోయినవి. బారువా హైస్కూల్సులో మూడు షెడ్స్ కూలిపోయినవి. ఇలా అనేకం వున్నాయి. వీటన్నింటికీ లక్షాయాభై వేలు యిస్తే సరిపోతుందని వ్రాయడం, యిది సరియైన అంచనా కాదని మనవిజేస్తున్నాను. ఇంక పంచాయితీ సమితి రోడ్లు, జిల్లా పరిషత్తు రోడ్లు ప్రభుత్వం గనుక వారికే విడిచిపెడితే వారు జన్మజన్మాలకూ వాటిని మరమ్మతు చేయడం సాధ్యంకాదు ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న ఉదాసీనత హృదయ విదారకమైనది. ఒక ప్రక్కన బెంగాల్‌లోగాని, బీహార్‌లోగాని, గుజరాత్‌లోగాని, ఒరిస్సాలోగాని జరిగిన భీభత్సానికి సహాయం చేయాలని చూపిన ఆదుర్దాకు, యిక్కడ చూపిన దానికి పోల్చి చూడండి. నిన్న మీరు పేపర్సులో చూసి వుంటారు — ఇంకా మా టీమ్ ఆఫ్ వర్కర్సు వెళ్ళలేదు; చూడలేదు; చూసిన తరువాత మేము ఆలోచిస్తాం అన్నారు. వారు ఎప్పుడో నెల రోజులు పోయిన తరువాత వస్తే, వారు వచ్చేవరకూ అక్కడ కూలిన గుడిశెలు కూలినట్లే వుండాలని వారు కోరుకుంటున్నారేమో నాకు తెలియదు అది సరియైన మార్గం కాదు. నేను మొన్న ముఖ్యమంత్రిగారిని కలిశాను. కేంద్ర ప్రభుత్వం నుండి కనీసం పదికోట్ల రూపాయిలైనా సహాయం వచ్చేందుకు మన ప్రభుత్వం తీవ్రమైన కృషి చేయవలసి వున్నదని చెబుతున్నాను. కేంద్ర ప్రభుత్వపు సహాయం లేనిదే యీ సహాయ కార్యక్రమం సరిగా జరగదు. ఇప్పటికే అక్కడ ఒక పూట తిండి వుంటే ఒక పూట తిండి లేని పరిస్థితి వున్నదంటే అందులో అతిశయోక్తి ఏమీ లేదు. పదేళ్ళవరకూ వారి జీవన పరిస్థితి మామూలు అయ్యేందుకు ఆస్కారం లేదు. కొబ్బరి తోటలలో జీవనం గడుపుకునే వారైతేనేమి, జీడి తోటలలో జీవనం గడుపుకునే వారైతేనేమి యింకా పదేళ్ళవరకూ వారి జీవన పరిస్థితులు మామూలు స్థితికి వచ్చే పరిస్థితి కనబడడం లేదు. వాస్తవమేమిటో మీకు తెలుసు. శ్రీకాకుళం జిల్లాలోని ప్రజలు మామూలు రోజుల్లోనే అక్కడ బ్రతుకుతెరువు లేక ఒరిస్సాకో,

అస్సాంకో, బెంగాల్‌కో, బీహార్‌కో, అండమాన్‌కో వెళ్ళి బ్రతుక్కుతినే పరిస్థితి వున్నది. బొంబాయికిగాని, నాగపూర్‌కుగాని వెళ్ళి చూసినట్లయితే శ్రీకాకుళం జిల్లా ప్రజలు కూలి నాలి చేసుకుని, అతుక్కుని తినే దౌర్భాగ్య స్థితిలో కనబడతారు. ఇది మామూలు పరిస్థితులలో, ఇక యిప్పుడు సంభవించినవారు కూడా కుటుంబాలతో పాటుగా తరలిపోవలసిన పరిస్థితి వుంటుందని మనవిజేస్తున్నాను. అందువలన వారి వృత్తులతో పునరావాసం కల్పించేందుకుగాను ఉదేశ్యపూర్వకంగా వారికి పనులు కల్పించే కార్యక్రమం చేపట్టాలి. స్వరాజ్యం వచ్చి 21 సంవత్సరాలు అయినప్పటికి, ఒక రోడ్డుగాని, ఒక మహాదారీ సౌకర్యంగాని ఏర్పాట్లు చేయడానికి యీ ప్రభుత్వం పూనుకోలేదు. అక్కడ వున్న యిరిగేషన్ సోర్సెస్ అన్నీ వెనుకబడి వున్నవి. అందువలన, ఏవి యిర్రిగేషన్ సోర్సెస్‌కు సంబంధించి ప్రాజెక్ట్సు పరిశీలించబడి విడిచిపెట్టబడి వున్నవో వాటిని అన్నింటినీ వెంటనే టేకప్ చేసి, వృత్తులు పోయిన వారికి పనులు కల్పించి, తద్వారా మహాదారి, యితర రిజర్వాయరు పనులు పూర్తి చేయుటకు పూనుకోవడం అవసరం. ఈనాడు అంతా రాష్ట్ర ప్రభుత్వం తన ఆర్థిక పరిస్థితినిబట్టి చేయలేదనేది నిజమే కాబట్టి, కేంద్ర ప్రభుత్వంపై గట్టిగా వత్తిడి తీసుకు వచ్చి వెంటనే దీనిని అమలు జరుపుటకు పూనుకోవాలని కోరుతూ మీ వద్ద సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య :— అధ్యక్షా, శ్రీకాకుళంలో జరిగిన నష్టాన్ని గురించి మిత్రులు లచ్చన్నగారు వివరించారు. ముఖ్యంగా వ్యవసాయ దారులు, వ్యవసాయ కూలీలు పొలుపితుక్కునే వారు మత్స్య పారిశ్రామికులు యిలాంటి వారు ఎదుర్కొన్న కష్ట నష్టాలను చాలా విపులంగా చెప్పారు కాని, మన గ్రామాల ఆర్థిక విధానాన్ని చూస్తే వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలతో పాటుగా, వారి మీద ఆధారపడి బ్రతికేటటువంటి అనేక మంది పేద జనాలు వున్నారు. ముఖ్యంగా వ్యవసాయదారుల తరువాత చేనేత పారిశ్రామికులు వస్తారు. అలాగే బట్టలు వుతికే వారు వున్నారు. కమ్మరులు, కుమ్మరులు, వున్నారు. ఇళ్ళు పడిపోవడంతో పాటుగా వారు తమ పని ముట్లను కూడా నష్టపోయి వుంటారు. నేను చాలా కాలంగా ఒక విషయాన్ని రెవిన్యూ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తూ వున్నాను. ఈ డిస్ట్రెస్ట్ లోన్స్, స్పెషల్ రిలీఫ్ మెజర్స్ వచ్చినప్పుడు, పశువులు కొనడానికి డబ్బు యివ్వడం, ఇళ్ళ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయడం, పడిపోయిన, నాశనమైన తోటల పెంపకానికి ఆర్థిక సహాయం చేయడంతోపాటుగా గ్రామాలలోని ఆర్థిక విధానాన్ని దృష్టిలోకి తీసుకుని మిగతా వర్గాలవారికి కూడా కొంత సహాయం అందేవిధంగా వ్యవహరించాలని నేను పదే పదే రెవిన్యూ మంత్రిగారికి అనేక సందర్భాలలో చెప్పడం జరిగింది. ముఖ్యంగా, మగ్గాలు విరిగిపోయిన వారు వున్నారు. ఈనాడు ఒక మగ్గం కావాలంటే రెండు వందల రూపాయిలు పెడితేనేగాని తిరిగి ఏర్పడదు. అలాగే పని ముట్లు పోగొట్టుకునే వడ్రంగులు, కమ్మరులు, కుమ్మరులు అనేకమంది వున్నారు. ఇళ్ల నిర్మాణానికి వంద, యాభై, వంద, రెండువందలతోపాటుగా మిగతా చేతి వృత్తుల వారికి వారు పోగొట్టుకున్న పనిముట్లను తిరిగి సమకూర్చుకొనడానికిగాను కావలసిన విరాళాలను యివ్వవలయునని, దానికి రిలీఫ్ మెజర్సులో తప్పనిసరిగా ప్రతిపాదన పెట్టవలయునని నేను సవినయంగా మనవిజేస్తున్నాను. అంతేగాకుండా కొబ్బరి

తోటల విషయంలో బహుశా నర్సరీ అంత ప్రభుత్వం వస్తవున్నదో లేదో, ఎన్నో లక్షల మొక్కలు, కావలసిన నర్సరీ ప్రభుత్వ యాజమాన్యంలో వుండదు. ఇతర జిల్లాలలో వుంటాయి. ఇక నుంచి సరాసరి కాష్ సబ్సిడీ మాత్రమే గాకుండా అక్కడక్కడ వుండే మంచి మొక్కలను కూడా శ్రీకాకుళం చేర్చి, అక్కడ వున్న రైతులకు సరఫరా చేసే ఆలోచన కూడా ప్రభుత్వం చేయవలసివున్నదని మనవి జేస్తున్నాను. పోతే, మిగతా విషయాలు కూడా చాలా వున్నాయి. చాలా వివరాలు లచ్చన్న గారు చెప్పారు అయితే దురదృష్టవశాత్తూ ఒక విషయం మాత్రం చెప్పలేదు. శ్రీకాకుళంలోను, బందరు ప్రాంతంలోను జరిగిన భీభత్సాన్ని గురించి చెప్పారే తప్ప కృష్ణా డెల్టాలో, ఇవతల గుంటూరు వెస్టర్న్ డెల్టాలో — ఆ డివిజన్‌లో — గుంటూరు జిల్లాలో మొన్న వచ్చిన తుఫాను, ఆ తరువాత వచ్చిన అధిక వర్షాల వలన జరిగిన నష్టాన్ని గురించి ఏ మాత్రం ప్రభుత్వంవారు గమనించినట్లు కనబడడంలేదు. అధ్యక్షా. తుఫాను రాకపూర్వమే రెండుమూడు రోజులు తీవ్రమైన చల్లనిగాలి, దానినే ఉత్తరపు గాలి అంటారు, వీచింది; ఇంకా వడ్లగింజలు పాలు గట్టిపడలేదు. అందువల్ల పదిహేనువేల ఎకరాలలో యావత్తుకూడా తెల్లకంకివేసిపోయింది. అంటే తాలుగా మారిపోయింది. ఇవాళ ఎకరానికి బస్తా కూడా వచ్చే మార్గం లేదు. ఇలాంటి పరిస్థితి ప్రధానంగా బాపట్ల తాలూకాలో కొమ్మమూరు కెనాల్ తాలూకు టెయిలెండ్‌లో వున్నటువంటి చీరాల ఫిర్కాలోగాని_ మొత్తం దాదాపు పదిహేనువేల ఎకరాలలో తెల్లకంకి వేసిపోయింది. ఒక్క బస్తా గింజవచ్చే పరిస్థితి లేదు. దానికి ప్రభుత్వం ఎలాంటి సహాయం చేయబోతుందనే విషయం ఏమాత్రం కూడా అర్థం కావడం లేదు. అంతేకాదు, ఆ తరువాత వచ్చిన అధిక వర్షాలవలన బాపట్ల తాలూకా పరిస్థితి ఏవిధంగా తయారయిందోకూడా చెబుతాను. దానికి ముందు ఒక విషయం చెప్పాలి. బాపట్ల తాలూకా పరిస్థితి ఏమిటంటే — యిటు గుంటూరు జిల్లానుంచి, అటు కర్నూలుప్రాంతం నుంచి, యిటు ఒంగోలు ప్రాంతం నుంచివచ్చే యావత్తు వరదనీరు బాపట్లతాలూకాలో ప్రవహిస్తుంది. ఇటు తెనాలినుంచివచ్చే యాదలి డ్రెయిన్‌గాని, భట్టిప్రోలు డ్రెయిన్ గాని, నల్లమల డ్రెయిన్‌గాని, తుంగభద్ర డ్రెయిన్‌గాని, రొంపేరు డ్రెయిన్‌గాని అక్కడ ఎక్కడ వర్షం పడినప్పటికి, ఆ నీరు అంతాకూడా మా మీదుగా ప్రవహించి సముద్రంలోకి పోవాలి; ఆ విధంగా 20 వేల ఎకరాలలో పంటకు సిద్ధంగా వున్న భూములన్నీ, యీనాటివరకు — అంటే మేము హైదరాబాద్‌కు బయలుదేరి వచ్చేవరకూ తుఫాను, వరద నీటితో మునిగిపోయి వున్నవి. అది చూడడానికి మారుమూల ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేదు. చీరాలనుంచి గుంటూరు వరకు రోడ్డుపై ప్రయాణంచేస్తూ వుంటే ఆ ప్రక్కన, యీ ప్రక్కన భూములన్నీ యావత్తూ మునిగి పోయి కనిపిస్తూ వుంటాయి. ఇవాళ రైతులు అలోలక్ష్మణా అని ఏడవడం తప్ప మరొక మార్గం కనబడడంలేదు. పంటలు పండినవి; అనావృష్టి అయినప్పటికి, అదృష్టవశాత్తూ ఒక డెల్టా వుంది కాబట్టి, కృష్ణ నీరు వుంది కాబట్టి, ఎరువులో సరువులో — బ్రీచ్ యిర్రిగేషన్‌తో మొత్తంమీద తంటాలుపడి కొంత భాగం సేద్యం చేయగలిగారు తీరా పంట చేతికి రాబోయేటప్పటికి, యివాళ పైర్లన్నీ నీళ్ళలో మునిగివున్నవి. ఆ నీళ్లు ఎప్పుడు బయటకుపోతాయో, ఎప్పుడు కోతలు కొయ్యడానికి వీలవుతుందో తెలియదు. అందులో రాబోయే గింజలు తినడానికి అక్కరకు వచ్చేవి కాదు. అంతా చితికిపోయివుంది, గడ్డి కుళ్ళిపోయిన పరిస్థితి, పశువులకు గడ్డికూడా

లేని పరిస్థితి వస్తుంది. ఎందుకంటే — నీళ్ళలో పడి పంటలన్నీ అంతా మునిగిపోయింది. మునిగిపోయినందువల్ల గత సంవత్సరం మా ప్రాంతంలో క్షామం వచ్చింది. అక్కడ కొద్దోగొప్పో గడ్డివుంటే యావత్తూ అమ్మడంవల్ల పశువులకు గడ్డిలేనిపరిస్థితి ఏర్పడింది. గడ్డి మునిగిపోవడంవల్ల పశువులకు మేతలేనిపరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ పరిస్థితిని ప్రభుత్వం గుర్తించాలి. పెద్దగా నష్టం ఏర్పడిన ప్రాంతాలే కాకుండా, కంటికి కనబడకుండా పోయిన యిలాంటి ప్రాంతాలను గురించికూడ ప్రభుత్వం ఆలోచించాలి. లచ్చన్నగారు అన్నట్లుగా జరిగిన నష్టాన్ని గురించి వెంటనే ప్రభుత్వానికి నివేదించే అలవాటు మన అధికారులకు సర్వసాధారణంగా లేకుండా పోయింది. అది తప్పని సరిగా మన ప్రభుత్వం అధికారులలో అలవర్చవలసిన బాధ్యత ప్రభుత్వంలో వున్న పెద్దలమీద వున్నదని మరల మనవిచేస్తున్నాను. జరిగిన నష్టాన్ని గూర్చి కలెక్టరు గారికి చెప్పుకుంటే ఆయన తహశీల్దారును వెళ్ళమని చెప్పడం తప్ప, కలెక్టరుకు విజ్ఞప్తి చేసినప్పుడు కలెక్టరే హుటాహుటీగా వెళ్ళి విషయసేకరణ చేసి, ప్రభుత్వానికి పంపి తగిన సహాయం కాబట్టవలసిన ధర్మం వున్నప్పటికీకూడా అట్లా చేయడం జరగడంలేదు. మా జిల్లా నుండి మాకు జరిగిన అపారమైన నష్టం గురించి ఇప్పటి వరకు ప్రభుత్వానికి నివేదిక అందివుండదు అనుకుంటున్నాను. అక్కడ దాదాపు 15 వేల ఎకరాలలో తెల్లకంకి పడిపోవడం, కృష్ణా డెల్టాలో టెయిల్ ఎండ్‌లో సంగం జాగర్లమూడి ప్రాంతాలలో ఎకరానికి 4 బస్తాలు వస్తాయో, 2 బస్తాలు వస్తాయో అనే దుస్థితి వున్నప్పుడు దీనిని గురించి ప్రభుత్వానికి ఇప్పటికి నివేదిక వున్నదని నేననుకోను. ప్రభుత్వం దయచేసి మా రైతాంగానికి కావలసిన సహాయాన్ని అంద జేయాలి. అవసరమయితే ఫాడర్ ఇతర ప్రాంతాలనుంచి సరఫరాచేసే పరిస్థితికూడా కలుగజేయాలి. విపరీత భీభత్సం కలిగిన శ్రీకాకుళం ప్రాంతములో చేనేత పారిశ్రామికులకు, చేతివృత్తులవారికి వారి వృత్తులు సాగించుకోడానికి కావలసిన వస్తువులు కొనుక్కోడానికి సబ్సిడీలు యిప్పించవలసిందిగా ప్రత్యేకంగా అర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : — అధ్యక్షా, ఆంధ్రదేశానికి ఏదో బాధ తప్పడం లేదు దురదృష్టం, డాట్రిట్ కండిషన్సు అనుకున్నాము. ఆ ప్రాంతాలు ఇంకా అట్లాగే బాధపడుతున్నాయి. అక్టోబరు నెలలోనూ – గత నవంబరు 5-6 తేదీలలో పెద్ద తుఫానువచ్చి రాష్ట్రాన్నంతా మటుమాయం చేసే స్థితి వచ్చింది. సముద్ర ప్రాంతములో వున్న జాలర్ల కుటుంబాలన్నీ అయోమయ స్థితిలో పడిపోయాయి. ఇటుతిరిగి బందరు, గుంటూరుజిల్లా — సముద్రప్రాంతముగా ఉన్న ప్రాంతమంతాకూడా మొట్టమొదట వచ్చిన సైక్లోనువల్ల చాల నష్టపడింది. దాని ఇంటెన్సిటీ లెక్కవేస్తే సైక్లోను శ్రీకాకుళం జిల్లాను ముంచివేసింది. 120 కిలోమీటరుల స్పీడులో గాలి వచ్చి ఎక్కడపడితే అక్కడ ముంచివేయడం జరిగింది. చాల విషాద పరిస్థితి వున్నది. కోటయ్యగారు చెప్పారు, గుంటూరు, కృష్ణాజిల్లాలలో ఆనకట్ట లున్నాయని సంతోషిస్తుంటే, పంటలు పండాయనుకుంటూవుంటే పెద్ద గాలి వచ్చి పడిపోవడం జరిగింది. ఆ పంటలు కొద్దిగా వస్తే దానిని ఉప్పుడు బియ్యంగాచేసి, సామాన్యజనానికి వాడుకో వడమా లేక ఏమి చేయడమా అనే దురదృష్ట పరిస్థితి వచ్చిపడింది. వర్షాలకు తడిసిపోయినందువల్ల గింజ తెల్లబారిపోయి పనికిరాకుండాపోయింది, గింజలు తడిసినది

ఉపయోగం లేకుండా పోయింది, పాలిపోయినది నేలపాలైంది. ఈ పరిస్థితి ఇట్లా ఉండగా ఇంతకంటే విషాదపరిస్థితి ఏమంటే మన ప్రభుత్వం అలసత్వం. ఈ అలసత్వాన్ని మనం సహిస్తున్నాముకాని దేవుడు వుంటే సహించడు. 5 వ తేదీన తీవ్రమైన తుఫానువస్తే పార్లమెంటులో ఎక్కడెక్కడ ఎంతెంత నష్టం ఆయిందీ సుమారుగా చర్చ చేయడానికి ప్రారంభిస్తే వారికి రిపోర్టు యిచ్చే విషయంలో ఆంధ్ర విషయం అంధకారంగా వుందికాని ఎక్కడా లేదు. ఆంధ్రవిషయం ఏమీలేదు — ఒక గీత తప్ప కబురులేదు. 17 కోట్ల రూపాయలు దాదాపుగా అంచనావేస్తే మనం ఇంతవరకు లెక్క పంపించలేదు డబ్బు అడగటానికికూడా భయం, ఇక్కడ మనం యిచ్చే సౌకర్యం లేమ, కేంద్రప్రభుత్వాన్నుంచి మాకు ఏమీ రాకపోతే ఏమి చేయమంటావు అంటారు. అసలే కేంద్రానికి మనమీద సవతితల్లి ప్రేమ వున్నది. ఈ ప్రభుత్వంకూడా కదలకుండావుంటే అర్థమేమిటి? ఈవేళకి ఎంత కావాలని అడిగారు. 40 కోట్ల రూపాయలకుపైగా ఒక్క శ్రీకాకుళం జిల్లాలో నష్టం జరిగితే కేంద్రాన్ని ఒక కోటో లక్షో అడిగితే ఎట్లా? మన ఎకానమీ ఎట్లా వుందో మనకు తెలుసు. మన ఫైనాన్సు విషయం తెలుసుకదా అంటారు కేంద్రప్రభుత్వాన్ని అడగడానికి జ్ఞాపకం లేదంటారు. అసలు ఈ పరిస్థితిగురించి ప్రభుత్వం జాగ్రతగా ఆలోచిస్తున్నదా, లేదా? ఇంత అలసత్వం ఏమిటి? ఒచ్చన్నగారు చెప్పినప్పుడు చాల బాధ కలిగింది. ఎంత నష్టమైనదో అంచనావేయడానికి వర్షం వచ్చింది, కమ్యూనికేషన్సు పోయాయి అంటే ప్రభుత్వం కొంత గెస్‌చేసి అంచనా వేయవచ్చుకదా. అయితే అవతలి స్టేట్సు ఎట్లా గెస్‌చేసి పంపించగలిగాయి? ప్రతి చెట్టుకూ వెళ్ళిచూడటం కష్టమేననినేనూ అంగీకరిస్తాను. కాని సెంట్రలుగవర్నమెంటు ఇండియా మొత్తంగా అసెస్మెంటు తీసుకుంటున్నప్పుడు, ఆ ఆపర్చ్యూనిటీ మిస్ అయిపోయి తరువాత మనం అడిగినా మీరు మొట్టమొదట అడగలేదు, ఇప్పుడు ఇచ్చి ప్రయోజనం యేమిటి అనే స్థితి వస్తుంది. రెవిన్యూ మంత్రిగారు వెళ్లారు. ఏమి మాట్లాడారో మాకు తెలియదు. ఇక్కడనుంచి ఏమి రిపోర్టు పంపించారు? పంపించిన రిపోర్టులో ఒక కోటి రూపాయలు చాలులే అన్నట్లుగా తెలుస్తోంది. మన రాష్ట్రప్రభుత్వం ఎప్పుడూ ఒక పొరపాటు చేస్తున్నది. ఇతర రాష్ట్రాలన్నీ డబ్బు సంపాదించుకుంటున్న టైములో డబ్బు కావాలి అని సెంటరును అడగటం జరుగుతోంది. వారు ఇచ్చి విచారణ చేసేటప్పటికి పరిస్థితులు తలక్రిందు లవుతాయి. సహజంగా డ్రౌట్ సైక్లోను వచ్చినప్పుడు ఆ ఇంటెన్సిటీని చూచి సహాయం చేయాలికదా. మనం కేంద్రప్రభుత్వంనుంచి తెచ్చి యిస్తామా మనమే యిస్తామా? లేక రెండుకూడ చేయకుండా వుండటమా? అసలు పాలసీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ అధ్వాన్నంగా వుంది. బాధ్యత కలిగినవారు పట్టించుకున్నట్లులేదు. కొలస్‌గా వున్నట్లున్నది దైవికంగా వచ్చినవి తుఫాను, డ్రౌట్, వరదలు వచ్చాయి. ఈ మూడింటినీ మీట్ చేయడానికి ఫైనాన్స్ లేవు అంటారు, కేంద్రాన్ని అడగడంలో ఆలస్యం అయిపోతున్నది. బెంగాలు గవర్నమెంటుకు వారు ఎంత యిచ్చారో చూడండి. ఇప్పటికి యితర రాష్ట్రాలకు ఎంత ఇచ్చారో చూశారా? సైక్లోను ఎఫెక్టు వల్ల నష్టానికి ఇంతవరకు మనకు సెంటరునుంచి సహాయం వచ్చిందా. రాలేదు. అసలు మనం లెక్కలు పంపించామా? నష్టమును ఎగ్జాజరేట్‌చేసి పంపించమని నేను కోరడంలేదు. 30 కోట్లకు నష్టపడ్డాము అంటూవుంటే మనం యింకా అసెస్ చేయలేదు. వెంటనే 5—10 కోట్లు పంపించమని వ్రాస్తే తరువాత డిటెయిల్స్ నెమ్మదిగా

యివ్వవచ్చు. ఇక్కడ మనం యివ్వడానికి డబ్బులేదు అంటారు. అక్కడ అడగడానికి కాగితం లేదు. ఎట్లా అవుతుంది పని? సైక్లోను గురించిన డిటెయిల్సు లచ్చన్నగారు, ఇతరులు చెప్పారు పర్మనెంటుగా ఫ్లడ్స్ రిలీఫ్‌కు కావలసిన ప్రయత్నాలు చేయాలి. సైక్లోను వచ్చినప్పుడు ప్రధానంగా నష్టపడేది జాలర్లు. వారికి కొంపలు వుండవు. వలలు. పోతాయి, చేపలు పోతాయి, మనుషులే నీటిలో కొట్టుకుపోతూ వుంటారు. వారందరికి సహాయం యివ్వవలసివుంది. ఇంతవరకు కేంద్రప్రభుత్వం ఏమైనా యిచ్చిందా? 5.6 కోట్ల రూపాయలు ఖర్చుచేయాలి. తరువాత ఎప్పుడో యిస్తాము అంటారు. అంతా సెటిల్ అయిపోయినతరువాత ఎవ్వరూ యివ్వనక్కరలేదు. నీటిలో వున్నప్పుడు యిచ్చినదే రిలీఫ్ అవుతుంది. వెంటనే చేయాలి. దురదృష్ట వశాత్తు జనానికి సానుభూతి చెప్పడానికికూడ ఏమి లేకుండా వుంది కాబట్టి ప్రభుత్వం యిలా వ్యవహారం జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) :— అధ్యక్షా, మన రాష్ట్రంలో ఒక వైపు 186 తాలూకాలలో దాదాపు 127 లక్షల ప్రజలకు సంబంధించి అనావృష్టి వ్యాపించి ఉన్నది. కొన్ని కోట్ల రూపాయల పంట నష్టం జరిగింది. రెండవ వైపు 10 తాలూకాలలో పెద్దఎత్తున అతివృష్టి పెను తుఫానువల్ల కోట్ల రూపాయలు నష్టం జరిగింది. ప్రభుత్వ అంచనాలను దృష్టిలో పెట్టుకొని క్లుప్తంగా వివరాలు ఇస్తాను మూడు వేల పశువులు చనిపోయాయని ప్రభుత్వ అంచనా. 18,137 ఇండ్లు కూలి పోయాయని శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన అంచనా అంటే ఇచ్ఛాపురం, సోంపేట, టెక్కలి తాలూకాలన్న మాట. 20 వేల ఎకరాలలో పంట నాశనమైనది. 13,588 ఎకరాలలో కొబ్బరి తోటలు నాశనమైనాయి. 30 వేల ఎకరాలలో జీడి మామిడి తోటలు నాశనమైపోయాయి. ఇవికాక 20 లక్షలు ఖర్చుచేసి 10 వేల ఎకరాలకు పారుదల అయ్యేట్లా కట్టిన పైడిగం ప్రాజెక్టు దెబ్బ తిన్నది. ఇవికాక 572 రిజర్వాయర్లు, 45 పెద్ద చెరువులు దెబ్బ తిన్నాయి. మత్స్య పారిశ్రామికులు, పారిశ్రామికులు, హరిజనుల ఇండ్ల విషయంలోను వారి జీవనాధారమైన లివింగ్ ఇనుస్ట్రుమెంట్స్ విషయంలోను ఎంత నష్టమైనది అంచనా కావడంలేదు ఇవికాక బిల్డింగ్స్ 200. అందులో దాదాపు 150 స్కూల్ బిల్డింగ్స్. దెబ్బతిన్నాయి. ఈ అంచనా లన్నింటిని బట్టి మొత్తం నష్టం 11 కోట్లు మాత్రమే ఉంటుందా అని అడుగుతున్నాను. ఎంత మోడెస్టుగా అంచనా వేసినా దాదాపు 25, 30 కోట్ల రూపాయల వరకు పోతుంది. ఇదికాక రెండవ తుఫాను వచ్చింది. కృష్ణా జిల్లాలోని బందరు, దివి, కైకలూరు తాలూకాలు, గుంటూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలలోను లక్ష ఎకరాలకు పైగా పంట దెబ్బ తిన్నది. 25 వేల ఎకరాలలో పూర్తిగా పంట నాశనమైపోయింది. మిత్రులు కోటయ్యగారు చెప్పినట్లుగా, గుంటూరు జిల్లాలో పది వేల ఎకరాలలో తెల్లకంకి వేయడం కాని నీళ్లలో మునిగిపోవడంగాని జరిగింది. అది కాకుండా 75 వేల ఎకరాలలో ఎకరం ఒక్కింటికి ఒకటి, రెండు బస్తాలకంటె ధాన్యం రాదని ప్రభుత్వ అంచనా. ఇంత పెద్ద ఎత్తున నష్టం జరిగినప్పుడు దాదాపు 40 కోట్ల రూపాయల వరకు ఉంటుందనే అనుకోవాలి. బందరు తాలూకాలో 4,552 గృహాలు కూలిపోవడం కాని సగం పడిపోవడం కాని జరిగింది. దివిలో 500, గుడివాడలో 600 ఇట్లా వేల సంఖ్యలో గృహాలు కూలిపోయాయి. ఇదంతా నేను

స్వయంగా ఊహించి చెప్పినవి కావు. ప్రభుత్వ ప్రతినిధులు అప్పుడప్పుడు పేపర్లలో ఇంత నష్టం వచ్చిందని చెబితే దానిని క్రోడీకరించి తయారు చేసిన పట్టిక. ఇటువంటి పరిస్థితులలో ప్రజలను ఆదుకొనే ప్రయత్నాలు ప్రభుత్వం చేయాలి కదా. ఆదుకోడం అనేది ఆర్థికంతో కూడిన సమస్య మనం చేయలేము. మన శక్తి పరిమితం. ఐతే ఈ నష్టం గురించి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయవలసిన మోతాదులో తెలియజేశామా అనేదే ప్రశ్న. ఇతర రాష్ట్రాలలో వచ్చిన నష్టాలు గురించి ఎప్పటికప్పుడు రేడియోలోను పత్రికలలోను తెలియజేస్తూంటే మనమేమి చేస్తున్నాం? కేంద్రంనుంచి రాబట్టుకునే శక్తి వారి మాదిరి మన ప్రభుత్వానికి లేదా అనిపిస్తున్నది. ఇన్ని కోట్లు నష్టం అయినదంటే సహాయం కావాలని అడిగితే కేంద్రం చిన్న చూపు చూస్తుందని అనుకున్నారా? ఏమిటి మీ వైఖరి? వాస్తవం చెప్పడం మీ ధర్మంకాదా? ప్రజలను ఆదుకోవడం మీ కర్తవ్యం కాదా? 50 లక్షలు రిలీఫ్ అని పేపర్లలో చదివాను. లేదెట్టుగా ఎంతో తెలియదు. 40 కోట్ల రూపాయల నష్టం అయితే 50 లక్షల రూపాయల సహాయమా? మత్స్య పారిశ్రామికులు యావత్తూ కోల్పోయారు. వేలకొలది హరిజనుల ఇండ్లు, వారి జీవన పరికరాలు ధ్వంసమైపోయాయి. వారు తిరిగి కోలుకోవాలి. మనుష్యులుగా బ్రతకాలి. జీవన పరికరాలయినా ప్రభుత్వం సహాయం చేయాలికదా. దానికే 50 లక్షలు అవుతుంది. కోట్ల రూపాయలు ఫారిన్ ఎక్స్చేంజ్ వచ్చే జీడి పప్పు తోటలు నాశనమైపోయాయి. వీటిని ఎందుకు ఆలోచన చేయడం లేదు. ఈ విషయాలన్నీ కేంద్రప్రభుత్వంతో ఎందుకు చెప్పలేదని అడుగుతున్నాను. వరదలు వచ్చాయంటే ఎన్నో వేల ఎకరాలలో ఇసుక మేట వేస్తుంది. సేద్యానికి లాయకీ ఐన భూములలో ఇసుక మేట వేస్తుంది, రీక్లెయిమ్ చేయాలంటే రైతులు వేల రూపాయలు ఖర్చు చేయాలి. చిన్న వరదలు వస్తేనే కోసుకొని పోతూంటాయి. పెను తుఫానువల్ల మేట వేసుకొనే ఇసుకను బుల్‌డోజర్ల ద్వారా క్లియర్ చేయడం ధర్మం కాదా? అన్ని విషయాలు కూడా మనం చూడాలి. ఇసుక మేట వేసిన ప్రాంతాలను క్లియర్ చేయాలి. ఎన్నో తెగిపోయిన చెరువులున్నాయి. వెంటనే మరమ్మత్తులు చేయడానికి పూనుకోవాలి. మత్స్య పారిశ్రామికులకు, హరిజనులకు ఇండ్లు నష్టమైపోతే 50 లేక 100 రూపాయలు నామినల్‌గా సహాయం చేసామంటే సరిపోదు. ఇదివరలో ఒకసారి మత్స్య పారిశ్రామికులకు వలలు కొని యిచ్చారు. అదే విధంగా వారి జీవన పరికరాలకు సహాయం చేయాలి. ఇటువంటి పెద్ద కార్యక్రమం మనపై ఉండగా దానిని రాజకీయ దృష్టితో చూస్తే చాలా పాపం చేసినవారం అవుతామని మనవిచేస్తున్నాను. ఏ జిల్లాకు సంబంధించి ఐనా, ఏ పార్టీ వారు అక్కడ ఎక్కువగా ఉన్నా, రాష్ట్రం అంతా పరిపాలించే పాలకులు ఏకైక దృష్టితో చూడాలి. అంతేకాని శ్రీకాకుళం జిల్లా అంటే స్వతంత్రపార్టీ వారనుకుని తక్కువ చూపు చూడటం న్యాయం కాదు. లచ్చన్నగారి స్టేటుమెంట్లు ఆంధ్రపత్రికలోని వివరాలు చూస్తే అక్కడ కలెక్టరు రాజకీయ పరిస్థితికి లొంగిపోతున్నారనే అనుమానం మాలాంటి వారికి కలుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం యిటువంటి విషయాలలో రాజకీయాలకు తావు యివ్వకుండా ప్రజలను దృష్టిలో పెట్టుకోవాలి. కేంద్రంనుంచి ఎక్కువ సహాయం వచ్చేట్లు చూడాలి. అన్నార్తులకు, జీవనం కోల్పోయినవారికి వ్యవసాయదారులకు సహాయం వెంటనే చేయాలి. మన ప్రభుత్వానికి మారు పేరు రెడ్ టేపిజం. ఇక్కడ వేలు లక్షలు యిచ్చామని చెబుతూంటాము. ఆచరణలో

క్రిందకు చేరేసరికి పంచపాండవుల కథ మాదిరి సున్న అవుతుంది. ఇక్కడ ఇస్తున్న మొత్తాలు అక్కడ చేస్తున్నాయో లేదో చూడడానికి శాసనసభనుంచి అన్ని పార్టీలతో ఒకే కమిటీని వేయాలి. అదే విధముగా మొత్తం అసెంబ్లీనుంచి ఒక కమిటీ కేంద్ర ప్రభుత్వానికి యీ కరువు నష్టాన్ని, వరదల నష్టాన్ని తెలియజేయడానికి చర్య తీసుకుని, ఏకైక పద్ధతులతో కేంద్రానికి మన విషయాలన్నీ చెప్పుకోవాలి. ఇది ప్రభుత్వ ధర్మం. కర్తవ్యం. ప్రజలను రక్షించడం మన ధర్మం అని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. గున్నయ్య :—అధ్యక్షా, ఈ సంవత్సరం మన రాష్ట్ర పరిస్థితులను గురించి పెద్దలు కొంతమంది మాట్లాడి ఉన్నారు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో ఈ సంవత్సరం అన్ని జిల్లాలకంటె ఎక్కువ కరువని ప్రభుత్వ లెక్కలలో కూడా ఉంది. అనంతపురం, శ్రీకాకుళం జిల్లాలలో ఎక్కువ కరువు. ఆ కరువు యించు మించు 60-70 కోట్ల రూపాయలు ఆ జిల్లాలలో అనుకుంటే అంతలోనే అక్టోబరు నెలలో 5-6 తేదీలలో తుఫానువల్ల రెండు మూడు తాలూకాలలో 60-70 లక్ష రూపాయలు పూర్తిగా నష్టం కలిగింది. ఆ జిల్లా పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందో ప్రభుత్వానికి కొంత లెక్కలు వచ్చాయి. ఆ లెక్కలు సరియైనటువంటివి కావని నేను ప్రభుత్వానికి వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. అధ్యక్షా, కొన్ని విషయాలలో కొబ్బరి చెట్లు, జీడిమామిడి చెట్లు, పనస మొదలయిన చెట్లు ఎన్నో పడిపోతే కొద్ది లెక్కలోనే ఉంది. ఇదంతా చూస్తే ఇన్ని కోట్ల రూపాయల నష్టం చాలా బాధాకరంగా ఉంది. ప్రభుత్వం తప్పనిసరిగా ఆ జిల్లా ప్రజలయందు ఆ జిల్లా పరిస్థితుల యందు ముఖ్యమైన ఉద్దేశ్యము పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. అటువంటి జిల్లాకు ఒక కోటి రెండు లక్షలు యిస్తే సొమ్ముల ముందర చొప్పగడ్డి వేసినట్లవుతుంది. పూజ్యులు ముఖ్యమంత్రిగారు కరువు పనుల నిమిత్తం 5-6 కోట్ల రూపాయలు యిచ్చినట్లు కొంత భోగట్టా నాకు తెలిసినది. మా జిల్లాకు కోటి రూపాయలో, 1,60,00,000 రూపాయలో యిచ్చినట్లు ఉంది. ఒక మాట. ప్రభుత్వం జిల్లాకు యింత డబ్బు యిచ్చినట్లు తెలుసును కాని అది ఖర్చు అవుతుందో లేదో అనేటటువంటి ఉద్దేశ్యము ఆ దృష్టి ప్రభుత్వానికి ఉండదు. పశువులకు గడ్డిలేదు, మనుష్యులకు తిండి లేదు అనే ఉద్దేశ్యంపైన లక్ష రూపాయలు యిస్తే చెరువుకి మొదలు 10 వేల రూపాయలు ఖర్చుపెడతారు. ప్రభుత్వం యిచ్చిన డబ్బు ఆ బంటాలకే, ఆ చెరువుకే యింకో 20 వేలు ఖర్చుపెట్టినట్లు లెక్కలు వ్రాసుకున్నారు, అధ్యక్షా. ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యం మంచిదే. ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నారు.

శ్రీ జి. లచ్చన్న :—ఏ ఊరో, ఏ చెరువో చెప్పండి.

శ్రీ పి. గున్నయ్య :—అదంతా రాష్ట్రనాయకులైన లచ్చన్నగారికి తెలుసును.

శ్రీ జి. లచ్చన్న :—సభలో చెప్పండి. నిజంగా నాకు తెలియదు. ఊరు పేరు, చెరువుపేరు చెబితే సభ్యులకు అర్థమవుతుంది.

శ్రీ పి. గున్నయ్య :—వారు జిల్లా పరిషత్తు మీటింగుకి రాలేదు. అక్కడ మనవిచేశాను. రెవెన్యూ లెవెలుకో హృదయాలు విప్పండి, ఆఫీసర్లు కదా అని యీ విధముగా చేస్తే ఇది చాలా ద్రోహం, కాశీకి వెళ్ళినా పాపం పోదు. వచ్చిన

డబ్బు సద్వినియోగం చేయండి. కంట్రాక్టరును పెట్టారు కాబట్టి 10% లాభం ఉండేటట్లు చేయండి. వారుకూడా డబ్బు పెట్టారు కాబట్టి, లాభం వద్దని చెప్పడం లేదు. నూటికి 75 రూపాయలు పంచుకోవడం తప్పు అని నేను జిల్లా పరిషత్తు మీటింగులో జిల్లా కలెక్టరు, సమితి మెంబర్సు దగ్గర చెప్పాను వారిమీద తగిన చర్య తీసుకున్నారో లేదో, ప్రభుత్వ దృష్టికి వచ్చిందో లేదో తెలియదు. ఇలా కోట్లకొలది డబ్బు యిక్కడనుంచి యివ్వడం, వారి యిష్టం వచ్చినట్లు చేయడం, అందులో కమిటీ వేశారు, కలెక్టరు, జిల్లా పరిషత్తు చైర్మను శాసన సభ్యులు అక్కరలేదు. లక్ష యాభయి వేల మంది ప్రజలు చెన్నుకున్నారు. నా ఊర్లో ఏమి జరిగిందో కలెక్టరును అడిగితే చెప్పడు ఎవరినడిగినా చెప్పరు. వారి యిష్టం వచ్చినట్లు పంచుకుంటారు. వాణీలు వేసుకునేవారు భజనలు చేసేవారికి ఒక్కొక్క గ్రామానికి 2-3 లక్షలు యిస్తున్నారు. నేను చిన్న దృష్టాంతం చెబుతాను. నేను ఉన్న ఊరిలో ఒక 20 వేల రూపాయలు ఖర్చు పెట్టడానికి జిల్లా అధికారులతో మూడు నాలుగు సంవత్సరాలయి చెప్పాను. ఇక్కడ ఉన్న స్థానిక పరిపాలన మంత్రిగారితో ప్రతి రోజు చెబుతూనే ఉన్నాను. ముగ్గురు మంత్రులు మారారు గాని పని జరగలేదు. 2 లక్షలు ఒక గ్రామానికి యిచ్చారు. లచ్చన్నగారు గట్టిగా దెబ్బలాడతారు గాబట్టి, బలం ఉంది గాబట్టి. అపోజిషను లీడరు కాబట్టి వారి గ్రామానికి 2 లక్షలు యిచ్చారు. ఒక గ్రామానికి వెళ్ళానికి 50 వేలు యిచ్చారు. ఇలా అక్కడ ఎవరికి నోరు ఉంటే ఎవరికి పలుకుబడి ఉంటే వారిదే రాజ్యం. ఇలాంటిది రామరాజ్యం అనుకునే బ్రహ్మానందరెడ్డిగారి రాజ్యంలో యిలాంటి అన్యాయాలు జరుగుతాయని అనుకోలేదు. ప్రజలకు వారు చేయగలిగిందంతా చేస్తున్నారు. కాని అది సమంగా ఖర్చు కావడం లేదు. దయచేసి లక్ష రూపాయలు ఖర్చు పెట్టినప్పుడైనా స్థానికంగా కమిటీ వేసి ఆ కమిటీ ద్వారా ఖర్చు అయ్యేటట్లు చూస్తారని ప్రార్థిస్తున్నాను. సెంట్రలు గవర్నమెంటులో పలుకుబడి ఉన్న రాష్ట్రాలలో మన రాష్ట్రం ఎక్కడా లేదు.

శ్రీ సి. వి. కె. రావు :—కొన్ని యితర లోకాలలో కూడా పలుకుబడి ఉంది.

శ్రీ పి. గున్నయ్య :—ఈ మధ్య నేను ఢిల్లీ పంజాబులకు వెళ్లి వచ్చాను. హైదరాబాదు వచ్చినటువంటి ఒక రైలు పెట్టెలో కూర్చుంటే జబ్బులు వస్తాయి. కలకత్తా మదరాసు పెట్టెలు సువాసన వస్తాయి ఆంధ్ర దేశం అంటే ఇండియా గవర్నమెంటుకు యెంత అభిమానం ఉందో ట్రెయినులో మూడు రోజులు ప్రయాణం చేస్తే తెలుస్తుంది.

శ్రీ సి. వి. కె. రావు :—నేను కాఫీ హోటలులో కూర్చున్నప్పుడు కూడా తెలిసింది.

శ్రీ పి. గున్నయ్య :—ఇప్పుడు లోకసభ జరుగుతున్నది కాబట్టి ప్రభుత్వానికి ఒక సూచన చేస్తున్నారు. లోకసభ సభ్యులను మీటు చేయించి శ్రీకాకుళంవారి ద్వారా శ్రీకాకుళం జిల్లాలో జరిగిన 200 కోట్ల రూపాయల నష్టాన్ని ఆంధ్ర దేశంలో వందల కోట్ల రూపాయల నష్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలని ప్రార్థిస్తున్నాను. ఇండ్లు పడిపోయిన హరిజనులకు, చేనేత పారిశ్రామికులకు మొదలైన వారందరికి

ప్రభుత్వం యితోధికంగా సహాయం చేయాలి. చిన్న దృష్టాంతం. చంద్రగిరి ఏరియాలో కమ్యూనిస్టులను రూపు మాపినారు. అక్కడ 10 వేలు కేటాయింపు చేస్తే అక్కడ యిచ్చినట్లు లెక్కలు వ్రాసుకుంటున్నారు. అక్కడ కలెక్టరు స్థానిక ఎం.ఎల్.ఏ. కన్‌సెంటు లేకుండా రాత్రిళ్లు లెక్కలు వ్రాసుకుని పంచుకుంటున్నారు. ఎం.ఎల్.ఏ. కన్‌సెంటు లేకుండా జరిగిపోతున్నది. కాబట్టి జిల్లాలో ఏ పని చేసినా ఆ ఏరియాకు సంబంధించిన ఎం.ఎల్.ఏ.ను కన్సల్టు చేసి పని చేయాలని ప్రార్థిస్తున్నాను. ప్రభుత్వం చేయవలసినదంతా చేస్తున్నది. అది చాలదు. కాబట్టి ఇండియా గవర్నమెంటుతో మాట్లాడి కోట్లకొలది రూపాయలు తెచ్చి నష్టాన్ని భర్తీచేయాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి) :– అధ్యక్షా, మనరాష్ట్ర దురదృష్టం ఏమిటో కాని కేంద్రప్రభుత్వం, జాతీయనాయకులతోపాటు ప్రకృతికూడా మనలను చిన్నచూపు చూస్తున్నది. అనావృష్టితో మనరాష్ట్రంలో దాదాపు 50%, 60% పంట పడిపోయిందని గవర్నరుగారి ప్రసంగంలో తెలిపారు. ఏదో నదులక్రింద కొద్దిగా పండిందనుకొంటే అదికూడా తిరిగి అతివృష్టికి గురిఅయి పూర్తిగా నష్టపడటం జరిగింది. గతం నెల చివరినుండి ఈ నెల మొదటివారంవరకు శ్రీకాకుళం, కృష్ణా, గోదావరి, నెల్లూరు జిల్లాలు తుఫానుకు, అతివృష్టికి గురికావటంవల్ల పైరు సిద్ధమయి కోయటానికి సిద్ధంగా వున్న I. R. I. వంగడాలన్నీ కొట్టుకుపోయాయి. కనీసం 50% పంట అయినా దక్కిందన్న తృప్తితో మనకు ఈ తుఫానువల్ల అదికూడా దక్కకుండా పోయింది. నేటికి కూడా పొలాల్లో నీరు వుండి పైరు కుళ్ళిపోయే పరిస్థితి వుంది. నా నియోజకవర్గంలో పరిస్థితి చాలా భీభత్సంగా వుంది. ఈ నెల మొదటివారంలో, తుఫాను వచ్చిన సమయంలో మేము ఉత్తర హిందూస్థానం ఎస్టిమేట్స్ కమిటితో పర్యటనలో వుండటంవల్ల ఇచ్చట పరిస్థితి స్వయంగా చూడలేకపోయాముకాని 20వ తేదీ తరువాత వచ్చి చూశాక ప్రభుత్వం ఎంతో ఆదుకొంటేనేకాని తిరిగి సరైన పరిస్థితికి రాలేమని అనిపించింది. పొలాలనిండా నీరు వుండి కోసే వీలులేకుండా వుంది. ఒక్క కృష్ణాజిల్లాలో బందరు, గుడివాడ, కైకలూరు, దివితాలూకాల్లో దాదాపు లక్ష ఎకరాలకు తక్కువకాకుండా నష్టపడిందని ప్రభుత్వ లెక్కలవల్ల తెలుస్తున్నది. ప్రభుత్వానికి యింకా ఈ తుపానువల్ల జరిగిననష్టం వివరాలు తెలియకపోవటం గర్హించవలసిన విషయం పార్లమెంట్‌లోకూడా ఈ నష్టానికి సంబంధించిన అంచనాలు లేకపోవటం జరిగిందంటే ఇది మన ప్రభుత్వానికి, మన ఆఫీసర్లకు సమర్థనీయమైన విషయం కాదని మనవిచేస్తున్నాను. ఇదే పశ్చిమబెంగాల్‌లో జరిగిన నష్ట వివరాలు తెల్పకుండానే వారు 10, 12 కోట్లు తీసుకు వెళ్ళినట్లు కేంద్ర మంత్రి చెప్పారు. మనరాష్ట్రానికి సంబంధించి సహాయం రాకపోవటానికి కారణం మన ఆఫీసర్లు సరైన లెక్కలు పంపకపోవటం అనేది మనం గమనించాలి కనుక ఇప్పటికైనా ప్రభుత్వం ఈ తుఫానువల్ల నష్టపడిన రైతాంగానికి, ప్రతిపల్లెలోకూడ గృహాలు కోల్పోయిన వారికి వెంటనే సహాయపడవలసి వుంది. వెంటనే ప్రతిగ్రామంలో చౌకడిపోలు తెరిపించి ఆహారధాన్యాలు సరఫరాచేయించాలి. ఇప్పుడున్న ఈ భీభత్స పరిస్థితుల్లో పన్ను బకాయిలను నిలుపుదల చేయాలి. తిరిగి వ్యవసాయానికి విత్తనాలను, ఎరువులను ఇతర ఖర్చులకు తగిన సహాయాలు చేయాలి. మునిగిపోయి నష్టపడిన I. R. 8

వరిధాన్యం పచ్చి బియ్యంగా వుపయోగించే అవకాశంలేదు. వాటిని కేరళకుకాని, మద్రాసుకుకాని ఎగుమతిచేయటానికి పర్మిషన్ ఇస్తే అక్కడి మిల్లర్స్ కొనటానికి అవకాశం వుంది, ఇక్కడి రైతులకు ఎంతో సహాయకారిగా వుంటుంది. కనుక ప్రభుత్వం ఇటువంటి సౌకర్యం కలుగచేయాలని కోరుతున్నాను. మునిగిపోయి నష్టపడిన ధాన్యానికి ఏదోరూపంలో బస్తాకు 3 రూపాయలైనా బోనస్ ఇస్తే రైతులకు కొద్ది సహాయపడినట్లు వుంటుంది కనుక ప్రభుత్వం వీటిగురించి చర్య తీసికోవాలని కోరుతున్నాను

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం-2) :—అధ్యక్షా, తుఫానువల్ల శ్రీకాకుళం జిల్లాయేకాకుండా విశాఖపట్టణం జిల్లాలోని భీమలి మొదలైన తాలూకాలకుకూడ నష్టం కలిగింది. విశాఖతాలూకాలో రమారమి 500 ఎకరాల అరటితోట నష్టపడింది. అన్నిటికంటె ముఖ్యంగా 5, 6 వందల ఎకరాల భూమి నీట మునిగి పంటలకు నష్టంకల్గిందని అధికారుల దృష్టికి తీసుకురావటం జరిగింది.

(Mr. Speaker in the Chair)

అంతేగాక మాప్రాంతానికి రెండుసార్లు తుపాను రావటంవల్ల జిల్లా అంతా భీభత్సంగావుంది. ప్రభుత్వాధికారుల అంచనా ఏమిటంటే తుఫానువచ్చినా వర్షం పడింది కనుక పంటలకు ఫరవాలేదని. మాప్రాంతంలో తుఫాను, పెనుగాలులు వీచటంతప్ప వర్షం పడలేదు. తుఫాను అయినతరువాత కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మాప్రాంతాలను చూశారు. బావులలో నీరులేదని చూసి వాస్తవవిషయాలను తెలుసు కొన్నారు. నెలిముక్కశివారు, జాలారుపల్లిపాలెం, గంగవరం, డిప్పాలెం ప్రాంతాలలో అనేకమంది జాలరులు నివశిస్తున్నారు. జాలారుపల్లిపాలెం దగ్గర సముద్ర కోత మూలంగా 7, 8 ఇండ్లు కూలిపోయాయి. ఇటువంటి నిరుపేదలు వుండే ప్రాంతాలలోని బీద ప్రజానీకానికి, జాలరులకు కావలసిన సహాయం చేయాలి. అందుచేతను, చూడండి అంటే చూసే పరిస్థితి లేకపోవడం, యిదే విధంగా యింకా కొద్ది రోజులు కొనసాగినట్లయితే నిజంగా ఈ గ్రామం మొత్తం సర్వనాశనమయే పరిస్థితి అక్కడ సముద్రం వుండే పరిస్థితికూడా ఏర్పడుతుంది. ఇది యిప్పటికైనా దృష్టిలో పెట్టుకొని దానిని చూడడం మంచిదని నేను ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. అంతేకాకుండా గాలివలన రమారమి 60, 70 యిళ్లు యిసుకతో కప్పి వేయబడడం జరిగింది. ఉదాహరణకు నిలుముక్తివారి పల్లెశివారు కోనావారిపాలెం అనే గ్రామంలో 60 యిండ్లున్నాయి. అక్కడ రమారమి 35 యిండ్లు వరకూ కూడా యిసుకమేట మేసేసి పోయినాయి. అందుచేత ఆ గ్రామస్తులకు మిగిలిన యిండ్లను కూడా వదలి పెట్టి వేరే చోటికి వెళ్లిపోవలసిన దుర్గతి పట్టింది. ఆ విషయం కూడా పట్టించుకొనే పరిస్థితి లేకుండా వుంది. ఇక జాలర్ల విషయంచూస్తే వాళ్ల ఈ సైక్లోను రాకముందు రెండు నెలల నుంచీ చేపల వేటకు వెళ్లడం చేపలు దొరకకుండా వుంటే అనేక యిక్కట్లు పడుతున్నటువంటి పరిస్థితులలో ఈ రెండు cyclones మూలంగా అసలు పూర్తిగా నష్టపోవడం జరిగింది. ప్రభుత్వం అందరికీ loans యిస్తూంది, గాని నష్ట పోయిన కుటుంబానికి ఒక్కొక్కదానికి loans అని పేరుకు రెండు వందల రూపా యలు మాత్రం యిస్తున్నారు. ఆ రెండు వందల (200) రూపాయిలు దేనికి సరి పోతాయో అది కూడా నిజంగా మనం ఆలోచించాలి. ప్రభుత్వంవారు మేము ఏదో

యిస్తున్నామని, సదుపాయాలు కలుగచేస్తున్నామని ఒక ప్రచారానికి ఉపయోగపడుతుందే తప్ప, ఆ రెండు వందల రూపాయలు తోటి కనీసం ఒకనెల రోజులైనా వారికి బ్రతకడానికి అవకాశం వుంటుందనేది ప్రభుత్వం ఏమైనా యోచన చేసినదా? లేక కరువు కాటకాలున్నచోట రైతుల పంటల అభివృద్ధిగాక ఈ యిచ్చే అప్పు ఉపయోగపడుతూవుందా అనే విషయాలను ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నదా అంటే ఏదీ లేకుండావుంది. ఈ కరువు కాటకాలను పరిష్కారం చేయడానికి, తీర్చడానికి, వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోడానికి, వున్న బావులను లోతు చేసుకోదానికి క్రొత్త బావులకు త్రవ్వించుకుందామనుకున్నా మీరిచ్చే ఈ రెండు వందల రూపాయలు అప్పు ఏ మేరకు ఉపయోగపడుతుందో ప్రభుత్వం ఆలోచించాలని నేను ప్రత్యేకంగా మనవి చేసుకుంటున్నాను. ఇక రెండవ విషయం, కాలిపోయిన ఇళ్లకు 50 రూపాయలు చొప్పున ఒక్కొక్క యింటికి సహాయం ఇస్తున్నారు. ఈ గాలివానల వల్ల మొత్తం కూలిపోయిన యిళ్లకు 50 రూపాయలు చొప్పున అదే సూత్రం ప్రకారం యిస్తున్నారు, ఈ విషయం గురించి యిది నిజంగా ప్రభుత్వం ఆలోచించవలసిన విషయం కాదా. ప్రభుత్వం దీనిని గురించి ఇదివరకే ఆలోచించవలసిన అవసరం వుందా లేదా అని మనవిచేస్తున్నాను అసలు 50 రూపాయలు మొత్తం కాలిపోయిన ఇండ్లకే చాలవని మొత్తం ఎసెంబ్లీలోని అన్ని పార్టీల సభ్యులు ఆందోళన చేస్తే ఈ వరదల మూలకంగా, గాలి వానల మూలకంగా యిళ్లు మొత్తం కూలిపోయినపుడు కూడా ఈ 50 రూపాయలే యిస్తే ఏ విధంగా సరిపోతుంది? ఏ విధంగా ప్రభుత్వం యిస్తుందో కొంచెం జాగ్రతగా ఆలోచించడం మంచిదని, ఆ యిచ్చేది యిండ్లు కట్టుకోడానికి కాదు. కనీసం 4, 5 రోజులు బ్రతకడానికి మాత్రమే. ఈ రకంగా అనేక కుటుంబాలు అక్కడ చాలా భీభత్స పరిస్థితులలో వున్నాయి, ప్రభుత్వం వారికిచ్చేది ఏ మాత్రం సరిపోవడంలేదు. అందువల్ల అనేక యిబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో యిప్పటికే చాలా జాప్యం జరిగింది. ఈ విధంగా ప్రజలు యిబ్బందులకు లోనవుతున్న క్లిష్ట పరిస్థితులలో ప్రధానంగా ప్రభుత్వం యిచ్చే సహాయం విరివిగా యిచ్చేటట్లు చూడాలని, అదే విధంగా మొత్తం కూలిపోయిన యిండ్లకు యిచ్చే 50 రూపాయలే కాకుండా అదనంగా మాత్రం కనీసం 200 రూపాయలైనా యివ్వకపోతే వాళ్లకు ఈ రోజున నివసించడానికి గూడు లేకుండా పోతుందని మరోమాటు ప్రభుత్వానికి మనవిచేసుకుంటూ, ఈ విషయాలే యితర సభ్యులు కూడా తెలియచేయడం జరిగిందని తెల్పుతున్నాను. కేంద్రంతో మనం చాల స్నేహంగా వుంటున్నాం. ఒక విధంగా స్నేహం మంచిదే. కాని స్నేహం పేరుతో మొత్తం ఆంధ్ర రాష్ట్రంలో అనేక రకాలైన కష్టాలను ఎదుర్కొనేటప్పుడు, స్నేహం కాకుండా కొంచెం కరుకుతనంతో మనరాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం మంచిదని మనవిచేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :—అధ్యక్షా, ఈ రోజు నెల్లూరుకో జిల్లాలో మొన్న అక్టోబరు నెలవరకుకూడా నాట్లు నాటలేదు. పెన్నా నదిలో నీరులేనందువలన నాట్లు నాటటం జరగలేదు. ఈ విషయం అక్కడ రెవెన్యూ డిపార్టుమెంటులోవున్న వారందరికీ తెలుసు. అది అయిన తరువాత నదిలోకి నీరు కొద్దిగావస్తే నాట్లువేశారు. ఇంతలోకే గాలివానవచ్చినందువల్ల వేసినపైర్లన్నిటికీ తెల్లతెగులుపట్టి అన్నీ పోయాయి.

Agriculture Department వారు ఎన్నో చేసినప్పటికే అవి తేరుకోలేమ. అవి యిట్లా వుండగా కలెక్టరుగారు వాటిపైన levy వేయడం జరుగుతూవుంది. వాటిపైన పంటపండకముందే levy వేయడం, కరణాలందరూ దానిని వసూలు చేయడం జరిగి పోతున్నది. ఇది మొదటి విషయం. రెండవ విషయం; అరటి చెట్లు చెఱకు తోటలు ఈ రెండూకూడా గాలివాన భీభత్సంవల్ల నాశనమై పోయాయి. ఇంకా మూడవ విషయం అక్కడ, నెల్లూరు జిల్లాలో వుంటున్నటువంటి పేద ప్రజానీకం వున్నటు వంటి గుడిసెలన్నీ మొత్తం అన్నీ పడిపోయినాయి. ఇటువంటి పరిస్థితులలో రెవెన్యూ మంత్రిగారు, కలెక్టరువద్దనుంచి లెవీ మొదలైనటువంటి లెక్కలు progress నాకు రావాలంటే వారు భయపడి కలెక్టరుగారు వారికి తొందరపడి లెవీలు మొదలైనవి తీసేసి లెక్కలు పంపించుతున్నారు. అందుకొరకే రెవెన్యూమంత్రిగారిని నెల్లూరు జిల్లాకు రమ్మని పర్యటించమని మేము ఎన్నో మార్లు కోరినప్పటికీ రాకుండా వారు Cancel చేస్తూనేవున్నారు. అచటి నిజా నిజాలు తెల్సుకోడానికి, వాస్తవిక పరిస్థితిని గ్రహించేదానికోసం తమరిని (రెవెన్యూ మంత్రిగారిని) ఒకసారి నెల్లూరు జిల్లాలో పర్యటించవలసినదని నేను కోరుతున్నాను. అదికూడా కాకుండా మనరెవెన్యూ మంత్రిగారి Central Government వద్దకు పోయినట్లు రోజూ పేపర్లలో చదువుతూనే వుంటున్నాము. కాని Centre నుంచి aid మాత్రం చాలా తక్కువగావస్తున్నది. మిగతారాష్ట్రాలు కేంద్రంనుంచి బలవంతంగా బాగాఎక్కువగా aid ను తీసుకుంటూంటే మనం ఎందుకుతేలేకుండా పోతున్నాం అనేటటువంటిది దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వారు ఆలోచించి ప్రత్యేకంగా నెల్లూరు జిల్లాలోని బాధితులైనటువంటి వారికి సమగ్ర మైన ఆర్థిక సహాయాన్నిచ్చే దానికిగాను ప్రార్థిస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, ఇప్పుడు రాష్ట్రంలో మనుష్యులకు మనుష్యులే చేసేటటువంటి అక్రమాలను తొలగించడానికి ఈనాడు ప్రజా ఉద్యమాలు కృషి చేసేటప్పుడు nature కూడా కలుగ చేసేటటువంటి అక్రమాలను తొలగించేటటు వంటి పరిస్థితి ఏర్పడింది. అయితే ఇప్పుడు ఈ ప్రభుత్వం యిటువంటి దుస్థితి ప్రజలకు famine వల్ల కాని cyclone వల్ల కాని అంతే nature కలుగ చేసినప్పుడు తనయొక్క ఉద్యోగ సిబ్బంది ద్వారా నిజంగా ఆ సమాచారాన్ని సమగ్రంగా సేకరించి దానిపైన ఏమి చర్యలు తీసుకుంటున్నదో అవి ప్రజా ప్రతినిధులకు తెలియచేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. లేదా మాలాంటి ప్రజల ప్రతినిధులను బాధ్యతలో నున్నటువంటి మంత్రి వరేణ్యులు కల్సుకొని ముఖ్యంగా చర్చించవలసి వుంది. ఇదీ చేయరు, అదీ చేయరు. ఇకపోతే ఈ వాటిని ప్రభుత్వం ప్రచార సాధనంగా ఉపయోగిస్తోందేమోనని నేను భావిస్తున్నాను. అందుచేత ప్రజలకు కష్టాలు ఎక్కువై పోయాయి. ముఖ్యంగా ఈ సభలో గౌరవనీయ సభ్యులు వివిధ ప్రాంతాలలో ఎంతెంత నష్టం వచ్చిందో వివరించారు. కొన్ని చోట్లకు మంత్రులు వెళ్ళారు, పర్యటించి వచ్చారు. Central Team కూడా వస్తుంది, ఈ విషయాన్ని గురించి వాళ్లు స్వయంగా పరిశీలిస్తారని చెప్పింది. అయితే ఆ Central Team వచ్చిందో లేదో నాకు తెలీదు కాని.—

శ్రీ వి. బి. రాజు :—Central Team వచ్చింది.

శ్రీ సి. వి. కె. రావు :— ఆ Central Team కూడా వచ్చిందంటున్నారు వారు. ఆ Central Team వాళ్లు కూడా సరైనటువంటి లెక్కలు కూడా యివ్వలేదు. Conflicting position లో వున్నది. అయితే ప్రభుత్వం యిప్పుడైనా ఈ చర్చను ఆధారం చేసుకొని వెంటనే దెబ్బతిన్నటువంటి పేద ప్రజానీకానికి రైతాంగానికి సహాయం చేస్తుందని నేను ఆశిస్తున్నాను. ముఖ్యంగా నేను వచ్చినటువంటి area లోని ప్రాంతాలు సముద్రతీర ప్రాంతాలు. అక్కడ 6 సార్లు Cyclone warrings వచ్చాయి. ఈ 6 సార్లు కూడా సముద్రం మీద వేటాడి జీవించేటటువంటి మత్స్య పారిశ్రామికులకు పనిపాటలు లేకుండా పోయాయి. ఈ సందర్భంలో నేను మంత్రి వర్గానికి వ్రాయవలసిన అవసరం లేదు. అక్కడ వున్న కలెక్టరుకు వ్రాసి వాళ్లకు బియ్యం supply చేయమని నేను అడిగినప్పుడు అది కూడా వారు చేయలేకపోయారు. ఈ కనీసమైనటువంటి సదుపాయాలకు కూడా మన Welfare State లో మన ప్రజలు నోచుకోలేదు, కనుక యిటువంటి స్థితి మన రాష్ట్రంలో వున్నది. ఎక్కడైనా ప్రజలకు కష్టాలు వచ్చినటువంటి పరిస్థితులలో భీభత్సంవల్ల యిటువంటి పరిస్థితులు ఏర్పడి కష్టాలు ఎక్కువగా వచ్చినప్పుడు కనీసం స్థానికంగా వున్నటువంటి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వోద్యోగులకు తెలియ చేసినప్పుడు వారు సత్వరమే చర్యలు తీసుకొనేటట్లు, వారు వెంటనే కదలడానికి, ఇచట గౌరవ సభ్యులు తెచ్చినటువంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకుంటారని నేను ఆశిస్తున్నాను. అధ్యక్షా మీరు నాకీ అవకాశం యిచ్చినందుకు నా అభివందనలను అందచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాములు (టెక్కలి) :— అధ్యక్షా ! శ్రీకాకుళం జిల్లాలో ఇచ్ఛాపురం సోంపేట, టెక్కలి తాలూకాలలో అక్టోబర్ 26 వ తేదీ రాత్రి ప్రారంభమై 28 వ తేదీ ఉదయం వరకు పెనుతుఫాను సంభవించింది. ఈ మూడు తాలూకాలలో అంతా సర్వనాశనమైపోయింది. ఇటువంటి తుఫాను శ్రీకాకుళం జిల్లాలో ఎప్పుడు కనీ వినీ ఎరుగం అని పెద్దలందరూ చెప్తున్నారు. ఇప్పటికీ ఏ మబ్బు వేసినా మరొక తుఫాను వస్తుందేమో మనకు అని అచట ప్రజలు ఇంకా భయపడుతూనే వున్నారు అని చెప్పవలసి వస్తుంది. ముఖ్యంగా మా టెక్కలి తాలూకా గురించి చెప్పుకుంటే అక్కడ గత 2 సంవత్సరాల నుంచీ కూడా పంటలు పోయి విపరీతమైన బాధలకు అచట ప్రజానీకం బాధలకు గురవుతూన్న పరిస్థితులలో గోరు చుట్టు మీద రోకలి పోటు వలె మళ్ళీ అక్కడ ఈనాడు ఈ పెనుతుఫాను సంభవించింది. ఒకసారే కాదు, మళ్ళీ నవంబరు 11, 12 తేదీలలో అంత పెద్ద తుఫాను రాక పోయినా, 100 కిలోమీటర్ల స్పీడులో ఒక తుఫాను సంభవించింది. ఇటువంటి తుఫానులు వస్తాయని రేడియోలో అంతకు ముందు హెచ్చరిక చేస్తున్నారు. అయినప్పటికి కూడా ఇటువంటి తుఫాను సంభవించిన 4 రోజులవరకు కూడా జిల్లా అధికారులలో ఏమీ సంచలనం లేదు. దీనిని గురించి లచ్చన్నగారు చెప్పారు. 30 వ తేదీన జరిగిన జిల్లాపరిషత్ సమావేశంలో మరి కలెక్టరుగారిని ఈ తుఫాను గురించి ఏమి చర్యలు తీసుకొంటున్నారని అడిగితే, మరి అతను ఎంత నష్టము జరిగిందో వివరాలు తెలియనిది ప్రభుత్వాన్ని ఏ విధంగా అడగడం అనేటటువంటి సమాధానం వారు చెప్పారు. నిజంగా ఇళ్లు కాలిపోతూ ఉంటె, అగ్ని ఆర్పడానికిచె

వచ్చి సహాయం చేయండి అని అగ్నిమాపక దళాలను కోరితే, మీ ఇల్లు ఎంత విలువ అయింది, దానికి ఎంత నష్టము వచ్చిందని అడిగితే ఏ విధంగా బాధాకరంగా ఉంటుందో. ఆ విధంగా ఉన్నది యిదికూడా. అక్కడ పెనుతుఫానువల్ల పెద్ద భీభత్సం జరుగుతుందని, అటువంటి తుఫాను వస్తుందని గత వారము రోజులుగా హెచ్చరిక చేస్తూ ఉంటె, కలెక్టరుగారు నిజంగా యిటువంటి తుఫాను జరిగినదానికి వెనువెంటనే చర్యలు తీసుకొని తగిన సహాయం చేయడానికి బదులు, సోంపేటనుంచి తాశీల్దారు wireless ద్వారా కూడా ఈ విధంగా సోంపేట తాలూకా అంతా భీభత్సం అయి రవాణా సౌకర్యాలు పూర్తిగా నాశనం అయిపోయినాయి. ఈ సందర్భంలో ఎటువంటి చర్యలు తీసుకోవలెనని కోరినా కూడా కదలకుండా ఉంటె, నిజంగా సహాయక చర్యలు ఆ తరువాత జరిగితే జరగవచ్చుగాని, అటువంటి చర్యలవల్ల నిజంగా ఆ విధంగా బాధలు పడుతూ ఉండేటటువంటి ప్రజలకు ఆ తరువాత జరిగే సహాయం ఏ విధంగా ఉంటుందో మీరు అర్థం చేసుకోవలసిందని నేను ముఖ్యంగా మనవిచేస్తున్నాను. ఈ విధంగా జరిగిన ప్రమాదం వలన మొత్తం మూడు తాలూకాలలో 25 వేల యిళ్లు పూర్తిగా కూలిపోయినాయి. 15 వేల ఎకరాల కొబ్బరి తోటలలో కొబ్బెర చెట్లుకూడా నాశనం అయిపోయినాయి. అదేవిధంగా జీడి తోటలు, పనస, మునగ, అరటి మొదలైనవి సర్వస్వముకూడా ఈ తుఫాను వలన నాశనం అయి, 60 కోట్ల రూ.ల నష్టం సంభవించింది అనేది కనపడుతున్నది. ముఖ్యంగా నా తాలూకాలో సంభవించింది. ఈనాడు ప్రభుత్వం వారు యిస్తూఉండేటటువంటి సహాయం చాలా స్వల్పం అయినది. ఆహార ధాన్యాలు ఉచితంగా supply చేయడానికి 3 లక్షల రూపాయలు యిచ్చినారు. నిజంగా 5 లక్షల పైన జనాభా ఉన్నారు. అక్కడ గత కొన్నిసంవత్సరములుగా పంటలు లేనందువలన, రైతులంతా కూడా కూలీలుగా ఉండే పరిస్థితి ఏర్పడింది. అటువంటప్పుడు ఈ 3 లక్షలు చాలదు. 10 లక్షల వరకు ఆహార ధాన్యాలు ఉచితంగా supply చేయడానికి పూనుకోవలసియుంటుంది. అంతేకాకుండా, ప్రభుత్వము ఎల్లప్పుడు ఉచితంగా supply చేయలేదు కాబట్టి నాల్గవ వంతు subsidy యిచ్చి పేద ప్రజానీకానికి ఆహార ధాన్యాలు supply చేయడానికి పూనుకొనవలెనని, మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి :—అధ్యక్షా, ఆంధ్రదేశంలో మరి శ్రీకాకుళం జిల్లాలో అయితేనేమి, గుంటూరు జిల్లాలో అయితేనేమి, కృష్ణా జిల్లాలో అయితెనేమి ఈ cyclone వల్ల జరిగిన నష్టాలను గురించి శాసనసభ్యులందరుకూడా చెప్పినారు. దానిని గురించి నేను చెప్పవలసిన అవసరంలేదు. అయితే ఈనాడు నేను చూడలేదుగాని ప్రతిపక్ష నాయకులు లచ్చన్నగారు చెప్పినదానిని బట్టి అయితేనేమి, Papers లో వచ్చిన వార్తలనుబట్టి అయితేనేమి నేను అర్థముచేసుకొన్నది ఏమిటంటె, ప్రభుత్వము చేతనయినంతవరకు, శక్తిమించి కాదు, చేతనైనంతవరకు వెంటనే చర్యలు తీసుకొని relief works చేయడానికి వెంటనే పూనుకొన్నది అనే విషయం నగ్న సత్యం అని భావిస్తున్నాను. అయితే దీంట్లో ఉదాసీన వైఖరి అనే మాట ఒకటి వచ్చింది. మరి మనము ప్రజాస్వామిక ప్రభుత్వములో ఉన్నాము. ఈ ప్రజాస్వామిక ప్రభుత్వములో ఒక రూపాయ బొక్కసములోనుంచి తీయాలంటే ఎంత redtapism ఉన్నదో, ఎంత కథాకాండ, కార్యక్రమము చేయవలసియుంటుందో గుర్తించవలసియున్నది. మినిస్టరు

గారైనా, Secretary గారైనా, ఎవరయినా సరే, ఒక పని implement చేయవలసి ఉంటె, ప్రజల దగ్గరకు వెళ్ళి ఇదిగో రు 200 రూపాయలు ఇస్తున్నాము, లేకపోతే, ఈ బియ్యం supply చేస్తున్నామని, ఈ రోడ్డు వేస్తున్నామనే పద్ధతిలో చేయవలసి వస్తే, ప్రభుత్వమునుంచి ఆదేశాలు రావలసిన అవసరంకూడా ఉన్నది. వెంటనే దానికి correspondence చేయవలసిన అవసరం ఉన్నది. ప్రభుత్వ బొక్కసములో ఎంతడబ్బు వున్నదో చూసుకోవలసిన బాధ్యతకూడా వున్నది. 26, 27 తారీఖులలో cyclone effect జరిగింది. అక్కడి పరిస్థితులు, papers లోని వార్తలు బట్టి చూచినట్లయితే, సోంపేట, టెక్కలి, ఇచ్ఛాపురం తాలూకాలలో రోడ్లు పోయినాయి. మా area లో రోడ్లు తెగిపోవడం వుంటుంది. కాని అక్కడ రోడ్లు ఊరికే breach కావడం కాకుండా, 4, 5 అడుగులు లోపలికి క్రుంగిపోవడం జరుగుతుందట. ఈ సందర్భంలో మనము ఈనాడు ప్రభుత్వ ఉద్యోగులమీద అపోహ వేస్తున్నాము. కాని కాంగ్రెసు సభ్యులుగాని, లేక స్వతంత్రపార్టీ సభ్యులు గాని, మన ప్రజాస్వామికమును నమ్ముకొనినటువంటి మన పార్టీవాళ్ళుగాని, ఎంతమంది పోయి అక్కడి మత్స్య పారిశ్రామికుల పరిస్థితినిగానిలేక యితర బీదవర్గాల పరిస్థితినిగాని ఎంతమంది అక్కడికిపోయి చూచినారని పరిశీలన చేసుకొన్నట్లయితే హృదయ పూర్వకంగా.......

శ్రీ జి. లచ్చన్న :— 28, 29 తారీఖులలో నేను తిరిగానండి. వారికి తెలియదు. "నేను చూడలేదుగాని" అని వారు ఎవరో చెప్పింది చెప్పుతున్నారు. వెంటనే అన్నదే జరగలేదనేది తగదు. 28, 29 తారీఖులు నేను తిరిగి కలెక్టరుగారి దగ్గర మొరపెట్టుకొన్నాను. ఆ సంగతి తెలియకుండా ఎందుకు మాట్లాడుతారు.

శ్రీ జి. వెంకటరెడ్డి :— Papers లోని వార్తలనుబట్టి చెప్పుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న :— మొట్టమొదట శ్రీకాకుళంజిల్లాలో తుఫాను దెబ్బతగిలిందని ప్రజలకు తెలిసేటట్లుగా ఇచ్చిన statement నాదే. అది 31వ తేదీన పడింది.

శ్రీ జి. వెంకటరెడ్డి :— అదికాదండి. నేను ఢిల్లీలో కూర్చొని statement ఇస్తాను, హైదరాబాదులో కూర్చొని statement ఇస్తాను.... statement విషయం, I am not disputing.

శ్రీ జి. లచ్చన్న :— ఏ పేపరులోచూచి చెప్పుతున్నారో ఆ paper పేరు, తేదీ చెప్పండి. ఊరికేనే ఉద్యోగస్థులు చెప్పితే వచ్చి కబుర్లుచెప్పడం ఎందుకు.

శ్రీ జి. వెంకటరెడ్డి :— మరి ఉద్యోగస్థులు చెప్పింది కాకుండా పేపర్స్‌లో వార్తలు కాకుండా మరి ఎవరినిగురించి మాట్లాడారో అర్థంకావడంలేదు. అందుకనే నేను చూడలేదు అన్నాను.

శ్రీ జి. లచ్చన్న :— మీరు ఏ paper లోని వార్తనుబట్టి చెప్పుతున్నారో ఆ paper పేరు, తేదీ చెప్పండి.

శ్రీ జి. వెంకటరెడ్డి :— మీ statement చూచాను. రంగాగారి statement చూశాను. Collector గారి statement చూశాను. మంత్రివర్యుల statement చూశాను.

మిస్టర్ స్పీకర్ :—శ్రీకాకుళంజిల్లాలో, తూర్పుగోదావరిజిల్లాలో, మిగతా ప్రాంతాలలో ఎంతనష్టం జరిగిందో దాన్నిగురించి వారు చెప్పారు. మీరు బహుశా గుంటూరుజిల్లాకు సంబంధించి అక్కడ ఏమిజరిగిందో చెప్పండి, ఎందుకు ఇదంతా అనవసరం.

Sri G. Venkata Reddy :—The attitude of the Government regarding relief works, that is the only aspect I am going to submit.

Mr. Speaker :– He is not taking any brief on behalf of the Governmant ! Government can defend themselves.

Sri G. Venkata Reddy :– So far as our Government are concerned, they have taken keen interest for the relief of the people who are effected by the cyclone and drought.

Mr. Speaker :—He wants to compliment the Governmnrt.

శ్రీ జి. లచ్చన్న :—అసలు వారు ప్రభుత్వాన్ని complement చేయడానికి మాకేమీ అభ్యంతరం లేదు. లేనిది ఉన్నదని చెప్పుతూ ఉంటె దానికి వచ్చింది ఇది.

మిస్టర్ స్పీకర్ :—వారు చెప్పేది గుంటూరుకు సంబంధించినంత వరకు.

శ్రీ జి. లచ్చన్న :—వారికి complement చేయడానికి హక్కు ఉన్నది. రేపు పొద్దున expansion లో వారు chance పుచ్చుకోడానికి మాకు ఏమీ అభ్యంతరం లేదు.

Mr. G. Venkata Reddy :—That is not the case, Sir, Democratic set up లో నేను ఇంకొకటి appreciate చేస్తున్నాను. ఈ నాడు మన బ్రిటిష్ రాజ్యంలో ఉన్నటువంటి ఉద్యోగస్తులు.

మిస్టర్ స్పీకర్ :—అనవసరంగా మీరు controvercy కి దిగవద్దండి.

శ్రీ జి. వెంకటరెడ్డి :— Controvercy కాదండి. I shall give my opinion వాళ్లు అంటారు—ప్రభుత్వము సక్రమముగా చేయలేదు, కలెక్టరు సరిగా చేయలేదు, Board of Revenue సరిగా చేయలేదు, మంత్రిగారు సరిగా చేయలేదు అంటున్నారు. That is the attitude they have taken. Let me at least add one or two words about complimenting the Government ...

మిస్టర్ స్పీకర్ :—ఆ ప్రాంతములో గవర్నమెంటువారు ఏమి చర్యలు తీసుకొన్నారో, ఏ విధంగా సహాయం చేశారో మీకేమో స్వయంగా తెలియదు. కాబట్టి మీ ప్రాంతానికి సంబంధించినంతవరకు, అక్కడ ఏమైనా గవర్నమెంటువారు వెంటనే చర్యతీసుకొని అక్కడ affected areas లో సరియైన సహాయంచేసి ఉంటె, వాన్ని గురించి మీరు వారిని complement చేయండి, బాగానే ఉంటుంది.

శ్రీ జి. వెంకటరెడ్డి :—అట్లుకాదండి. పేపర్‌లో వార్తలనుబట్టి, వారు చెప్పినదానిని బట్టి నేను చెప్పుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—Papers లో ఎన్నో వస్తాయండి. దాని విషయం ఎందుకు. Some people have got a knack of complementing and inviting trouble,

శ్రీ జి. వెంకటరెడ్డి :—దీంట్లో, I want to complement the Government ఇప్పుడు మనము ఏవిధంగా అయితే రాజకీయ పార్టీలలో పనిచేస్తూ, మనకు ఏ విధమైన పద్ధతులు ఉన్నాయని అనుకొంటున్నామో. let us understand the Government workers also వాళ్లుకూడా ప్రజలకు సేవ చేస్తున్నారని మనము అర్థం చేసుకోకపోతే కష్టం అవుతుంది. అందుకని అందుకని నేను చెప్పుతున్నాను తప్పితే వేరేఉద్దేశం కాదు. వాళ్ళుకూడా ప్రజాసేవకులే. అందువల్ల వాళ్ళ difficulties కూడా మనం అర్థం చేసుకోవాలి. తరువాత శ్రీకాకుళంజిల్లాలో మత్స్య పారిశ్రామికులగురించి మంత్రిగారు చెప్పినారు. ఈ విధమైన help వారికి జరుగుతున్నదని. houses కొరకు వారికి ఇస్తున్నారని. three lakhs ఇదివరకే distribute చేయడం జరుగుతుందని roads development కొరకు వాళ్ళకు ఎక్కువసహాయం చేయాలని. అక్కడవున్న మత్స్య పారిశ్రామికులకు మాత్రమే కాదు. State మొత్తంమీద నేను చెప్పుతున్నాను. ఈ తక్కావి loans కూడా మత్స్య పారిశ్రామికుల కందరికి ఇవ్వాలని మనవిచేస్తున్నాను. గుంటూరు జిల్లాలో బాపట్ల తాలుకాలో డెయిలెండ్‌లాండ్స్‌గల ప్రాంతాలలో మొదట అనావృష్టి మూలకంగా నాట్లువేయకుండా పోపటం, పంట పండకుండాపోపటం జరిగింది. మొన్న సైక్లోన్ ఎఫెక్టువల్ల, అతివృష్టివల్ల పొలాలు పూర్తిగా నీటిలో మునిగిపోయి మొక్క పెరగలేక తెల్లకంకి పడే స్థితిలోకి వచ్చింది. దానివల్ల కొంత నష్టం జరిగింది. దానినిగురించి నిన్న మంత్రిగారు చెబుతూ దానిని బాయిల్డ్ రైస్ క్రింద కన్‌వర్టుచేసి, ఇతరరాష్ట్రాలకు, బెంగాల్, కేరళలకు ఎక్స్‌పోర్టు చేస్తే బాగుంటుందనే అభిప్రాయం వున్నదని చెప్పారు. నేను డెయిలెండ్‌లాండ్స్ ప్రాంతంనుండి వచ్చాను. అక్కడ నట్లు సరిగా పడలేదు. అతివృష్టివల్ల గండ్లు పడ్డాయి. దానివల్ల పంటలు సరిగా పండకపోవటం జరిగింది. కాబట్టి అక్కడ ప్రభుత్వం శిస్తు రెమిషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—అధ్యక్షా, గౌరవసభ్యులు ఇందాక చెప్పిన దానిని బట్టి గుంటూరుజిల్లాలో ప్రభుత్వం చేసిఉండాలికదా.

శ్రీ జి. వెంకటరెడ్డి :—గుంటూరుజిల్లాలో ఇంతనష్టం జరిగిందని ప్రభుత్వానికి చెప్పుకొన్నాము. కలెక్టర్ సమాచారం సేకరించి ప్రభుత్వానికి చెబుతున్నారు. ఇది కాంట్రవర్షియల్ పాయింట్ కాదు.

మిస్టర్ స్పీకర్ :—మీ ప్రాంతానికి సంబంధించినంతవరకు ప్రభుత్వం చేయవలసిన, తీసుకోవలసిన చర్యలు అన్నీ తీసుకొని చేశారా?

శ్రీ జి. వెంకటరెడ్డి :—చేయలేదు.

మిస్టర్ స్పీకర్ :—చేయకపోతే కాంప్లిమెంట్సు ఏమిటి? అక్కడ చేయకపోతే మీరు కాంప్లిమెంట్స్ చేశారు.

శ్రీ జి. వెంకటరెడ్డి :—పంటచేలో నిండా నీరు వున్నది. ఆ చేలలో ఇంజన్స్ పెట్టి నీళ్ళు తోడాలంటే No Government can do it, if you ask them to let the water in the fields. Government should come to the rescue of the poorer and weaker sections wherever they are,

శ్రీ కె. కృష్ణమూర్తి (హరిశ్చంద్రపురం) :—అధ్యక్షా, మా శ్రీకాకుళం జిల్లాలో ఒక నెలలో మూడు తుఫాన్‌లు వచ్చాయి. మొదట, సెప్టెంబర్ 24న తుఫాన్ వచ్చింది. అపుడు అరటితోటలు పడిపోయిన సంగతి ప్రభుత్వానికి తెలుసు. రెండవసారి 25 మైళ్ళ తీరప్రాంతం- ఇచ్ఛాపురం, సోంపేట, టెక్కలి ప్రాంతాలు యీ తుఫాన్‌కు గురిఅయిన సంగతి మన అధికారులకు, అనధికారులకుకూడ తెలిసిన విషయమే. అయితే అక్కడ వున్నటువంటి జిల్లా కలెక్టర్‌గారు 9 రోజులవరకు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేకపోయారు. దీనికి బాధ్యులు ఎవరో. ప్రభుత్వానికి జిల్లా అధికారి ఏమి సంజాయిషీ ఇచ్చారో- అది ప్రభుత్వం చెప్పవలసిన బాధ్యత వున్నది. ఇంచుమించు వారంరోజులవరకు అక్కడవున్న తుఫాన్ బాధితులు సీమపెండలం, కొబ్బరిగుజ్జు తిన్నారు. ఇంత అన్యాయం జరిగినప్పటికీ, అక్కడ వున్న అధికారులుగాని, కలెక్టర్‌గాని చీమకుట్టినట్లయిన పట్టించుకోకపోవటం శ్రీకాకుళం జిల్లా ప్రజల దురదృష్టమని అనుకోవాలి. బోర్డు మెంబరు విఠల్‌రావుగారు 7వ తేదీన వచ్చారు. ఇంచుమించు అన్ని గ్రామాలు తిరిగారు. తగిన సహాయకార్యక్రమాలు చేపట్టాలని కలెక్టరుగారికి ఆదేశాలు ఇచ్చారు, అప్పటివరకు ఏ కార్యక్రమం కలెక్టర్ చేయలేదు. ఒక కె.జి. బియ్యం బ్రాహ్మణులకు స్వయంపాకానికి ఇచ్చినట్లు ఒక కె. జి. మాత్రం ఇచ్చి తర్వాత ఇవ్వలేదు. 25 వేల రూపాయలు బియ్యం కొరకు కేటాయించమని, 3 లక్షల రూపాయలు రోడ్స్ మరమతుకు ఇచ్చామని చెబుతున్నారుగాని, అవి పేపర్‌మీద ఉన్నాయేగాని, ఇంతవరకు ఏ కార్యక్రమం చేయలేదు. చాలా స్కూలు బిల్డింగ్స్ పడిపోయాయి. హాస్పటల్స్ పడిపోయాయి. కొబ్బరి, జీడి, మామిడి తోటలు సర్వనాశనం అయిపోయాయి. అవి మన తిమ్మారెడ్డిగారు 10వ తేదీవచ్చి స్వయంగా చూశారు. ఈ నష్టం విషయంలో మా జిల్లా కలెక్టరుగారు తప్పుడు భోగట్టా ఇచ్చారు; అనటానికి సందేహంలేదు. అక్కడ నష్టం 60 కోట్ల రూపాయలకు ఏమాత్రం తగ్గదని అభిప్రాయపడుతున్నాము. మన శాసన సభనుండి ప్రత్యేకంగా ఒక కమిటీనివేసి ఆ ప్రాంతాలు పరిశీలించి చూడండి. శ్రీకాకుళం జిల్లాలో జరిగిన నష్టం ఒక్క శ్రీకాకుళానికేనని కొంతమంది అనుకోవచ్చును. అదికాదు. అది మొత్తం రాష్ట్రానికి నష్టమని చెప్పవలసి ఉంది. మన రెవిన్యూ మంత్రిగారు అక్కడకు రావలసిన కనీస ధర్మం ఉన్నా ఎందుకురాలేదో నాకు తెలియదు. ప్రతి ఎకరానికి వెయ్యి రూపాయలు వడ్డీలేకుండా, లాంగ్‌టరమ్ లోన్స్ మంజూరు చేయాలి. హాస్పటల్స్‌ను వెంటనే రిపేర్ చేయించాలి. తుఫాన్‌కు గురైన ప్రాంతాలలో, లోన్స్ వసూళ్లు, లాండ్‌రెవిన్యూ వసూళ్లు సస్పెండ్‌చేయాలని మనవిచేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వానికి యీ విషయంలో ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం తరపునుండి ఏమీ భోగట్టా వెళ్లినట్లులేదు. మొన్న వచ్చిన వరదల సందర్భంలో గుజరాత్, బెంగాల్ రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఎంతో డబ్బు ఇచ్చింది. మన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వంనుండి ఎందుకు డబ్బురాలేదు? మన ప్రభుత్వం ఏమి చేస్తున్నదని అడుగుతున్నాను. ఇచ్ఛాపురం, సోంపేట ప్రాంతంలో 9 మంది చనిపోయారు. వారికి ఏమి సహాయకార్యక్రమాలు చేశారో తెలియదు. ఆ చనిపోయిన కుటుంబాలవారికి ఏమైనా ప్రభుత్వం సహాయం చేయాలని కోరుతున్నాను. తీర ప్రాంతంలో ఉండే ఫిషర్‌మెన్‌కు నైలాన్‌నెట్స్, బోట్స్ కొనుక్కోటానికి ఆర్థి

సహాయం చేయాలని కోరుతున్నాను. చేనేత పారిశ్రామికులు ఉన్నారు. లేబరర్స్‌కు ఇంచుమించు పది సంవత్సరాలవరకు పని ఉండదు. 12 సంవత్సరాలవరకు కొబ్బరి పంట రాదు. వారు జీవనోపాధికి ఇతర ప్రాంతాలకు వలసపోవలసి ఉంటుంది. కాబట్టి వారిని తాత్కాలికంగా ఆదుకోటానికి అక్కడ ఏవైనా పరిశ్రములు నెలకొల్పాలని కోరుతున్నాను. నష్టమైన ఇండ్లవారికి ఇంటికి 50 రూపాయలు, 60 రూపాయల చొప్పున పార్శియాలిటీగా ఇస్తున్నారు. ఒక వెదురు కొనాలంటే రూపాయి అవుతుంది. 50 వెదుళ్లు కొనాలంటే 50 రూపాయలు అవుతుంది. కాబట్టి ఇది సక్రమంగా పరిశీలించి వారికి తగినటువంటి సహాయ కార్యక్రమాలు చేయాలని కోరుతున్నాను. ఆ ప్రాంత ప్రజలు మూడు సంవత్సరాలనుండి కరువుకు గురౌతున్న విషయం ప్రభుత్వానికి తెలుసు. అక్కడ 50 లక్షలు ఖర్చుపెట్టడం అంటే, మనిషికి 3 రూపాయల కంటె ఎక్కువ రాదు. 50 లక్షలు ఇచ్చాము, మా బాధ్యత తీరి పోయిందంటే ప్రయోజనం లేదు. ప్రభుత్వం వేరే ఎక్కడనుండైనా అప్పు అయినా తెచ్చి, వారిని ఆదుకోకపోతే ప్రజలు చాలా ఇబ్బందులకు గురికావలసి వస్తుంది. అక్కడ కోకోనట్ సీడ్స్, జీడిగింజల సీడ్స్ ఫ్రీగా సప్లయిచేసి అక్కడ ఉన్న రైతులకు అందజేయాలి. అక్కడ పశువుల మేతకు గడికూడలేదు. పశువులు తినడానికి—ఎక్కడెక్కడ గడ్డి ఉన్నదో, అక్కడనుండి సేకరించి, ఆ ప్రాంతాలకు వెంటనే తరలింపజేయాలని కోరుతున్నాను. కమ్మరి, కుమ్మరి, చేనేత వృత్తులవారికి పనిలేక ఆకలితో ఉంటున్నారు. ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్‌వారిని కనుక్కొని వారి కొరకు తగినటువంటి పరిశ్రమలు చూపించి అందుకు ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నాను. మా సీనియర్ కలెక్టర్‌గారు అంటున్నారు. ఈ పరిస్థితిలో వారి స్టేటుమెంట్ ప్రకారం చూస్తే ఏ కార్యక్రమం చేయరనే భయం ఉంది. వారిని ఫారెన్ ఎక్కడికో పంపించండి. ఎందుకంటే ఆ స్టేటుమెంట్ బట్టి చాలామంది ప్రజలు అపోహ పడుతున్నారు. కాబట్టి వెంటనే అక్కడ సహాయకార్యక్రమ చర్యలు తీసుకోవాలని కోరుతూ యీ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి నమస్కారములు తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, మన రాష్ట్రంలో ఈ సంవత్సరం ప్రభుత్వ యంత్రంమీద ఎక్కువ భారం ఉంచవలసివచ్చినది. 20 జిల్లాలలో వర్షాభావంవల్ల కరువు కాటక పరిస్థితులు ఏర్పడడంవల్ల కొంత కార్యక్రమం తీసుకొని ఆ కార్య క్రమాన్ని సక్రమంగా జరపవలసిందిగా ప్రభుత్వ యంత్రాన్ని పనిలో పెట్టడం జరిగింది. ఇదివరకు ఎప్పుడూ యిటువంటి అనుభవం లేదు. ఈ సంవత్సరమే ఈ అనుభవం వచ్చినది. భారత ప్రభుత్వాన్ని మనం కోరగా వారు ఒక team ను పంపించారు. వారు రెండుసార్లు వచ్చారు. మొట్టమొదట 11 జిల్లాలలో drought వచ్చినప్పుడు అక్కడ పర్యటన చేసి $6\frac{1}{2}$ కోట్ల రూపాయలు మనకు సహాయంగా యిచ్చారు. 20 జిల్లాలలో జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలలలో వర్షం కొరతవల్ల ఏర్పడిన పరిస్థితులను పరిశీలించి 6 కోట్ల 5 లక్షల రూపాయలు యిచ్చారు. మొత్తం యిది వరకు భారత ప్రభుత్వం 12 కోట్ల 50 లక్షల రూపాయలు drought సందర్భంలో మనకు సహాయం చేసినది. భూగర్భంలో నూని పీగ తీయాలి. బయటినుంచి rigs తెప్పించి కంటూర్ బండింగ్ తీసి, soil preserve చేయాలనే కార్యక్రమాలకు

చెరువులు, కుంటలు బాగుచేయాలనే కార్యక్రమాలకు ప్రభుత్వయంత్రాన్ని దాని దృష్టిని మరల్చినప్పుడు ఈ తుఫాను, వరదలు అకస్మాత్తుగా వచ్చినాయి ఒక పరిస్థితిని ఎదుర్కొంటున్నప్పుడు దానికి విరుద్ధంగా వున్న పరిస్థితి వచ్చి ప్రభుత్వ యంత్రాన్ని కొంత కలవరపరచిన మాట వాస్తవమే. ముఖ్యంగా చర్చలో వచ్చిన విషయాలు మూడు. గౌరవ సభ్యులు లచ్చన్నగారు తెలిపిచ్చిన విషయాలు మూడు. తక్కిన గౌరవసభ్యులు కూడ యించుమించుగా దానిమీదే ఎక్కువ బలం వేశారు. మొట్ట మొదటిది శ్రీకాకుళంలో వచ్చిన తుఫాను; దానియొక్క severity ని, దానియొక్క intensity ని జిల్లాలో ఉన్న ప్రభుత్వయంత్రం గుర్తించలేదు అని, నేను ఆ చర్చలోకి పోదలచుకోలేదు. It is a matter of judgement. ఒక్కొక్కసారి ఒక వ్యక్తి ఒక విషయాన్ని ఒక రకంగా. ....

శ్రీ జి. లచ్చన్న :—Opinion అయితే ఫరవాలేదు గాని ఫిజికల్ ఫాక్ట్ అవునా కాదా?

శ్రీ వి. బి. రాజు :—దానియొక్క అంచనా. దానివల్ల జరిగిన నష్టాన్ని గాని లేక దానివల్ల వచ్చిన ప్రమాదాన్నిగాని కలెక్టరు 27 వ తేదీన ఎంతవరకు గుర్తించ గలిగినారు అనే విషయం మీద ఎక్కువ వారు చెప్పారు. కురిసిన వర్షం కూడ విపరీతంగా కురిసినది. Roads తెగిపోయినాయి. Communications పాడయి పోయినాయి ఇచ్ఛాపురంలోనే 28 వ తేదీన 305 మిల్లీమీటర్లు వర్షం కురిసినది. సోంపేటలో ఆదేరోజున 205 మిల్లీమీటర్లు కురిసినది. టెక్కలిలో 29 వ తేదీన 165 మిల్లీమీటర్లు కురిసినది. ఇది severe rainfall దీనివల్ల communications అన్నీ పాడైపోయినాయి. నేను పరిశీలించినాను; ఈ విషయం తెలుసు కోడానికి నేనుగాని ముఖ్యమంత్రిగారుగాని యిక్కడ లేము. నేను అయితే రెండవ తారీకువరకులేను. మేము ఇక్కడకు రాగానే ఈ విషయం తెలియగానే చర్య తీసుకున్నాము. On the 30th October 1968 immediately... after the cyclone storm had abated, the Collector sent a crash wireless message to the Board and the Government: For immediate relief measures—Taluka Officers Tekkali, Sompeta, Ichapuram instructed—drought relief—sanction amount not exceeding Rs· 200 for each family 30 వ తారీకున ఆయన ఉన్న పరిస్థితులన్నీ తెలియపరచి ప్రతి కుటుంబానికి 200 రూపాయలు యిచ్చేటటువంటి instructions కూడా యివ్వడం జరిగింది లచ్చన్నగారు తెలవిచ్చారు. రెవెన్యూబోర్డు మెంబరు వెళ్ళినప్పుడు అన్ని ప్రాంతాలను పరిశీలించినారు, అక్కడ కొంత మంచిపని కూడ జరిగిందని. నేను బోర్డు మెంబరుగారిని కలుసుకున్నప్పుడు అడిగాను. వారుకూడ 3, 4 లక్షల రూ.లు అక్కడ ఆ పనులకోసం, సహాయార్థం యివ్వవలసిందని వెంటనే spot మీదనే చెప్పివచ్చారు. ఈ విషయాలలో ప్రభుత్వం యొక్క ఆజ్ఞలకు వేచిఉండవలసిన అవసరంలేదు. Relief must be emergent అనే విషయాన్ని ఎప్పుడూ, ప్రతి విషయంలోకూడ చెపుతూ వస్తున్నాము. కాని మన దగ్గర కేవలం అధికారుల మీద ఆధారపడడంవల్ల, అనధికారుల యొక్క సహాయం తీసుకోక పోవడంవల్ల ఎంత తొందరగా ప్రజలకు ఆ relief దొరకవలెనో అంత తొందరగా దొరకలేదు. ఈ విషయంలో

కూడ సంవత్సరం నుంచి ఆలోచిస్తున్నాము. అనధికారుల యొక్క యంత్రం ఒకటి అక్కడ ఉండవలె. ప్రజల యొక్క సహకారం కావాలి. ఒక అధికారి ఏమి చేయలేదు. సంవత్సరం నుంచి చర్చలు జరుపుతూ వచ్చాము. చివరకు ఈ అభిప్రాయానికి వచ్చాము. Why should not the Zilla Parishad take up this responsibility? దానిలో శాసన సభ్యులు ఉన్నారు. సమితి అధ్యక్షులు ఉన్నారు అధికారులు ఉన్నారు. అందరు ఉన్నారు కనుక ఆ జిల్లాపరిషత్ మీద ఈ బాధ్యత ఎందుకు పెట్టకూడదు. ఇల్లు తగలబడిపోయినా, వరద వచ్చినా ఏదైన emergent relief కోసం ప్రభుత్వం దగ్గర డబ్బు ఉన్నదా లేదా అని కూడ వేచి ఉండవలసిన అవసరం లేదు. ఆ విషయం చెపుతూ వస్తూనే ఉన్నాము. కలెక్టర్‌గారు బోర్డు మెంబరుగారు ఆ విధంగా చెపుతూ ఉన్నారు. ఆ విధంగా వెంటనే తనకు వచ్చిన సమాచారాన్ని బట్టి వ్యవహరించినారు. Board కు వచ్చిన సమాచారం తీసుకొని Board member వెళ్ళి అక్కడ తన విధి ధర్మాన్ని నిర్వహించినారు. ప్రభుత్వం దగ్గరకు ఈ విషయం వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు రాగానే వెంటనే అగ్రికల్చర్ మినిష్టర్ గారిని వెళ్ళి చూచిరండి అని చెప్పినారు. Report రాగానే 15 వ తారీఖు Cabinet meeting లో మొట్ట మొదట తీసుకున్న చర్య—Board member దగ్గర నుంచే recommendation రావడంతోటే డబ్బు ఉన్నదా లేదా అని ఆలోచించలేదు. 50 లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేయడం జరిగింది. తరువాత భారత ప్రభుత్వానికి వార్తలు అందజేయడంలో delay చేసినారు అని చెప్పినారు. నేను కనుక్కున్నాను. భారత ప్రభుత్వానికి యింతవరకు 4 రిపోర్టులు పోయినాయి ఈ సైక్లోన్ మీద. ఏమి ఆలస్యం చేయలేదు.

శ్రీ జి. లచ్చన్న :—తేదీలు తెలవిస్తారా?

శ్రీ వి. బి. రాజు :—నాలుగు రిపోర్టులు పోయినాయి. తరువాత నేను ఢిల్లీ వెళ్ళగానే personal గానే మొరార్జి దేశాయ్‌గారితో, జగజీవన్‌రామ్ గారితో మాట్లాడడమే కాకుండా ఎవరైతే team యొక్క అధిపతి ఉన్నాడో, శ్రీ సాదీ అలియా, వారిని నేను ఆంధ్రప్రదేశ్ guest house కు ఆహ్వానించి వారితో మాట్లాడి మీరు వెంటనే రావాలి. గుజరాత్ వెళ్ళి చూచి వచ్చినారు. మాకు అక్కడ వెంటనే సహాయం అవసరం ఉన్నది అంటే నేను first week of December లో వస్తున్నాను ఇంకా details కొన్ని కావలసియున్నాయి. నేను యిక్కడ చిక్కుపడి ఉన్నాను. అని అన్నారు. Finance Secretary తో కలిసి తొందరగా ఈ team ను పంపించవలసిందిగా కోరినాము. ఈ team రానిది, వారు recommendation చేయనిది finance ministry డబ్బు యివ్వరు. డబ్బు ముందు యివ్వడం అంటూ ఉండదు. డబ్బు ముందు మనం ఖర్చు పెట్టాలి. ఆ team వచ్చి పరిశీలన చేసిన తరువాత యిస్తారు. ఒరిస్సాకు యిచ్చినా అంతే గుజరాత్‌కు యిచ్చినా, ఎవరికి యిచ్చినా అంతే అనుకోండి. వీరు డిశంబరు మొట్ట మొదటి వారంలో రాబోతున్నారు. ఈ విషయంలో నాకు విశ్వాసం ఉన్నది. ఆ team రావడంగాని, పరిశీలించడంగాని జాప్యం ఏమి జరగదు. ఈలోపల ముఖ్యమంత్రిగారు ఒక ఉత్తరం వ్రాసినారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Report పంపించాము అన్నారు. ఎప్పుడు పంపించారో తారీఖులు చెప్పండి.

Sri V. B. Raju :—నాలుగు రిపోర్టులు పంపించాము. On 10th it went to the Home Ministry, 11th to the Planning Commission, 15th to Mr. Sathe, Head of the Team and on 16 th to the Ministry of Irrigation.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—11 వ తారీఖున పార్లమెంటులో, మాకు యింత వరకు report రాలేదు అని చెప్పారు. Under assessment అని చెప్పారు.

శ్రీ వి. బి రాజు :—దబ్బు అది అలా ఉంచండి మన ప్రభుత్వం దగ్గర కూడ వచ్చినది.

శ్రీ జి. లచ్చన్న :—మంత్రిగారు చెప్పిన తేదీ కూడ దానికి సరిపోతుందేమో నని నా అభిప్రాయం.

Sri V. B. Raju :—There are no motives to be attributed. ఉన్న fact యిది. ఈ assessment పంపించేటప్పుడు ఒక యిబ్బంది రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నది. Drought విషయంలో మేము estimate చేసినది 426 కోట్ల రూపాయలు, దానిమీద కొంత విమర్శ వచ్చినది. మనం exaggerate చేస్తున్నాము అనే విమర్శనలు కూడ వస్తున్నాయి. అన్ని రాష్ట్రాలు ఈ విషయంలో exaggerate చేస్తున్నారని దానికేమి భయపడ లేదు అనుకోండి. We wanted to be as careful as possible.

శ్రీ సి. వి. కె. రావు :—సిగ్గు పడుతున్నారు.

శ్రీ వి. బి. రాజు :—సిగ్గు పడడం కాదు. ఇక్కడ కూర్చుని వ్రాసేది కాదు. ఒక assessment రావాలి. Extent of damage విషయంలో క్రింద నుంచి Administrative machinery దానిని తయారు చేసి పంపించడంలో కొంత జాప్యం జరిగి ఉండవచ్చు. జరగలేదని నేను అనడం లేదు. ఇంతకంటే ఎక్కువ తొందరగా జరిగివుంటే మేమూ సంతోషించి వుండేవారం. Government is sorry for it. ఇందులో నిష్టూరాలుగాని, యింకొకటిగాని ఏమీ లేదు. ఇందులో ఆర్గ్యుమెంటుకూడా ఏమీ అవసరం లేదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఆఫీసర్ వచ్చేంతవరకూ ఊరుకుంటారా; వారిపై ఆధారపడి వూరుకుంటారా ?

శ్రీ వి. బి. రాజు :— యాభై లక్షలు యిచ్చామని చెబుతున్నానుగదా, ఆధారపడి వుండడం లేదు. ప్రభుత్వం యాభై లక్షలు యిచ్చింది. ఇంకా అవసరమైతే యివ్వడానికి తయారుగా వున్నది. రిలీఫ్ ఎమర్జెంట్ గా యివ్వవలసినదే. ఇప్పుడు ఏర్పడిన డ్రాట్ పరిస్థితుల నుంచి అక్టోబర్–నవంబర్ నెలకి అయిదుకోట్ల 90 లక్షల రూపాయిలు కేంద్ర ప్రభుత్వం వారు రికమెండ్ చేయకముందే మేము శాంక్షన్ చేశాము. అంతే కాదు; వచ్చే ఫిబ్రవరికి పదిహేను కోట్ల రూపాయల వరకు ఖర్చు పెట్టమని ప్రభుత్వ యంత్రాంగానికి చెప్పాము.

శ్రీ కె. బుచ్చిరామయ్య :—డ్రాట్ లోన్స్ కు సంబంధించి లోన్సు యివ్వ డానికి వెస్ట్ గోదావరిలో ఒక ఎస్టిమేట్ వేశారు. తరువాత వర్షాలు వచ్చాయి. వర్షాలు కురిశాయి కాబట్టి మేము యివ్వనక్కరలేదనే విధంగా యిప్పుడు అంటున్నారు.

శ్రీ వి. బి. రాజు :—గ్రాంట్ విషయం తరువాత చర్చిస్తాము. ఇప్పుడు దీని విషయంలో డిశంబరులో టీమ్ వస్తుంది. వారు ఏరియాకు వెడతారు. ఈలోపల రిపోర్టు తెప్పించుకుంటున్నాము. రెండవది—ఎప్పటికప్పుడు రి ఎసెస్‌మెంట్ కూడా అవుతున్నది. లచ్చన్నగారు చెప్పినట్లుగా, కలెక్టరుగారు పదకొండు కోట్లు అంచనా వేశారు. ప్రభుత్వం కూడా యీ విషయాలన్నీ పరిశీలించి ఎసెస్‌మెంట్ చేయమని చెప్పింది. అంతకంటే కొంచెం ఎక్కువ వుండవచ్చు, తక్కువ వుండవచ్చు. మొన్న ముఖ్యమంత్రిగారు ఫైనాన్స్ మినిస్టర్‌గారికి వ్రాశారు. 23 కోట్ల 55 లక్షల అంచనా ఒకటి.

శ్రీ జి. లచ్చన్న :—ఆ బ్రేక్ అప్ ఫిగర్స్ చెబుతారా ?

Sri V. B. Raju :—Value of cocoanut trees 13,000 acres

| | |
|---|---|
| | R. 16,20,00,000 |
| Value of cattle lost .. | 5,35,000 |
| Value of houses collapsed .. | 70,70,000 |
| Value of houses damaged | 57,79,700 |
| Value of cattle sheds damaged | 81,600 |
| Value of cashewnut trees uprooted | 28,50,000 |
